LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక 15, | పేజీలు -12 | గురువారం - 13 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## కాలుష్యంతో అల్లాడుతున్న ఢిల్లీ

ఢిల్లీలో కొనసాగుతున్న తీవ్ర వాయు కాలుష్యం

వరుసగా మూడో రోజు 400 దాటిన గాలి నాణ్యత సూచీ




నగరాన్ని కమ్మేసిన దట్టమైన పొగమంచు

5వ తరగతి వరకు విద్యార్థులకు హైబ్రిడ్ విధానంలో బోధన

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోరులో ఓటరు నాడి ఉత్కంఠ

## ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం

సాధారణ ఎన్నికల తరహాలోనే ఈసారి కూడా పోలింగ్ 50 శాతానికి మించలేదు

అభ్యర్థుల భవితవ్యం ఈ నెల 14న తేలనుంది




హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోరులో ఓటరు నాడి ఉత్కంఠ రేపుతోంది. ప్రధాన పక్షాల అభ్యర్థులు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచార పర్వాన్ని హోరెత్తించినప్పటికీ.. ఓటింగ్ శాతం పెరగలేదు. సాధారణ ఎన్నికల తరహాలోనే ఈసారి కూడా పోలింగ్ 50 శాతానికి మించలేదు. అభ్యర్థుల భవితవ్యం ఈ నెల 14న తేలనుంది. మంగళవారం జరిగిన పోలింగ్‌పై ఓటర్లు పెద్దగా ఆసక్తి కనబర్చలేదు. ప్రముఖులు, సినీతారలు, ఉన్నత హోదాలోని అధికారులు మాత్రమే ఉదయం తమ ఓటుహక్కు వినియోగించున్నారు. ఆ తర్వాత సాయంత్రం వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. సామాన్య ఓటర్లు పెద్దగా గడప దాటలేదు. చివరి గంటలో మాత్రం పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సందడి పెరిగింది. మొత్తమ్మీద ప్రతి రెండు గంటలకు పది శాతం చొప్పున పోలింగ్ నమోదవుతూ వచ్చింది.

మిగతా..2లో




## జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు: కల్వకుంట్ల కవిత

- ప్రజా సమస్యలు గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే జాగృతి లక్ష్యమన్న కవిత
- నల్గొండ జిల్లాలో కీలక నేతలు ఉన్నా అభివృద్ధిలో వెనుకబడిందన్న కవిత
- జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదన్న కవిత

## అసలు బాంబు పేలుళ్లకు, బీజేపీకి ఏం సంబంధం?

రఘునందన్ రావు ఫైర్

ఢిల్లీ పేలుళ్లపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీజేపీ ఎంపీ రఘునందన్ ఆగ్రహం

బీజేపీకి సంబంధం ఉందంటూ పోస్టులు పెట్టడం దేశద్రోహమేనని వ్యాఖ్య

చేతిలో ఫోన్ ఉందని ఇష్టమొచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని విమర్శ

హైదరాబాద్: ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల ఘటనను బీజేపీకి ఆపాదిస్తూ కొందరు సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం దేశద్రోహం కిందికే



వస్తుందని ఆయన హెచ్చరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డిలో నిర్వహించిన 'సర్దార్-ఏక్తా పాదయాత్ర'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో

మిగతా..2లో

## 200 ఐఈడీ బాంబులతో దేశవ్యాప్తంగా పేలుళ్లు... ఉగ్రవాదుల కుట్ర!

ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసులో సంచలన విషయాలు




26/11 తరహాలో భారీ దాడులకు ఉగ్రవాదుల కుట్ర

200 శక్తిమంతమైన ఐఈడీ బాంబులు సిద్ధం చేసేందుకు ప్లాన్

కుట్ర వెనుక పాక్ ఉగ్రసంస్థ జైషే మహ్మద్ హస్తం

ఇప్పటికే 2900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం

## ఏపీ పర్యటనకు రానున్న ప్రధాని మోదీ

ఈ నెల 19న శ్రీసత్యసాయి జిల్లాకు ప్రధాని రాక




సత్యసాయి శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్న మోదీ

ఈ నెల 22న సత్యసాయి వర్సిటీలో స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతి

ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము తిరుచానూరు సందర్శన

# 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేస్తాం

## గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు

- అన్నమయ్య జిల్లా రాయచోటిలో 'ప్రజావేదిక' కార్యక్రమం
- గృహ నిర్మాణానికి ముస్లింలకు రూ.50 వేల అదనపు సాయం ప్రకటన
- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.900 కోట్ల బిల్లులను చెల్లిస్తామని హామీ
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో మహిళలకు ప్రోత్సాహం
- ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా మరో 5.9 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు
- ఇంటింటికీ సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ అందిస్తామన్న ముఖ్యమంత్రి



అమరావతి: రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని నిరుపేద అనేవారే ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, అదొక గౌరవం, భద్రత, భవిష్యత్తుకు చిరునామా అని ఆయన అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన ఈ సభలో ఆయన కీలక ప్రకటనలు చేశారు.

మిగతా..2లో

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి...

# ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు

- అభ్యంతరాలు చెప్పేందుకు వర్సిటీకి 3 వారాల గడువు
- సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లు
- పిటిషనర్లలో ఆప్ నేత సంజయ్ సింగ్, ఆర్టీఐ కార్యకర్త నీరజ్




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ బ్యాచిలర్ డిగ్రీ వివరాలకు సంబంధించిన వివాదంలో ఢిల్లీ హైకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో దాఖలైన అభ్యర్థనలపై తమ స్పందన, అభ్యంతరాలను తెలియజేసేందుకు ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల సమయం ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి దేవేందర్ కుమార్

మిగతా..2లో

## అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025'

అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి: మంత్రి నారా లోకేశ్

ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్

భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యం



మరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, అయితే మన అసలైన లక్ష్యం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు.

మిగతా..2లో




## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు

- జనసేనలోకి డ్వాక్రా సంఘాల సభ్యులు
- పవన్ కల్యాణ్ సిద్ధాంతాలే చేరికకు కారణమన్న సభ్యులు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన చిలకం మధుసూదన్ రెడ్డి




## తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా..

జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ

- మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం
- జరగాల్సిన భేటీ ఈ నెల 15వ తేదీకి మార్పు
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న సమావేశం

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ...

### ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- భూటాన్ పర్యటన ముగించుకుని తిరిగొచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీలోని లోక్ నాయక్ జైప్రకాశ్ ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడిన వైనం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



ఢిల్లీ: భూటాన్ పర్యటన ముగించుకుని నేడు దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. రెండు రోజుల

మిగతా..2లో

# 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేస్తాం

మొదటి పేజి తరువాయి

గత పాలనపై తీవ్ర విమర్శలు

గత ఐదేళ్ల పాలనలో గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు పక్కా ఇళ్లు కట్టించలేదు. గుడిసెలు గాలొస్తే కొట్టుకుపోయేవి. కానీ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని ఆలోచించిన మహానుభావుడు ఎన్టీఆర్. కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది. మేం 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు కట్టిస్తే, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది. సొంతంగా ఇల్లు కట్టుకున్న 2.73 లక్షల మందికి ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎగ్గొట్టారు. ఆ బకాయిలను మా ప్రభుత్వం చెల్లిస్తుంది" అని హామీ ఇచ్చారు.

పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు తాము ఇస్తే, గత పాలకులు పట్టణాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి కూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టల్లో ఇచ్చి చదును పేరుతో కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇసుకను కూడా పందికొక్కుల్లా తిన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్త రావాలి

ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. నిన్న కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలోనూ వీటిని ఏర్పాటు చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు రూ.50 వేల కోట్లు రుణాలు తీసుకుని బాధ్యతగా చెల్లిస్తున్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి అన్ని విధాలా శిక్షణ ఇప్పించి వ్యాపారవేత్తలుగా మారుస్తాం" అని భరోసా ఇచ్చారు.

ముస్లింలకు అదనపు సాయం.. కీలక ప్రకటనలు

గృహ నిర్మాణ లబ్ధిదారులకు చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఇకపై బీసీలు, ఎస్సీలతో సమానంగా ముస్లిం మైనారిటీలకు కూడా గృహ నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా అందిస్తామని ప్రకటించారు. దీనివల్ల ఆర్థిక స్థోమత లేక ఇళ్ల నిర్మాణాలు నిలిపివేసిన దాదాపు 6 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల భారం పడుతుందని వివరించారు.

ఆధునిక సౌకర్యాలతో ఇళ్లు.. భవిష్యత్ ప్రణాళిక

భవిష్యత్తులో నిర్మించే ఇళ్లను ఆధునిక సౌకర్యాలతో అందిస్తామని చంద్రబాబు తెలిపారు. "ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీపై సోలార్ ప్యానెళ్లు అందిస్తాం. దీనివల్ల విద్యుత్ వినియోగదారులే ఉత్పత్తిదారులుగా మారతారు. ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. నా తల్లి పడ్డ కష్టాలు చూసే దీపం పథకం పెట్టాను. ఇప్పుడు 'దీపం 2.0' కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామని, పులివెందులతో సహా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఉగాది నాటికి మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని, ఇల్లు లేని అర్హులందరినీ గుర్తించి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తామని, పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి...
## ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు

ప్రధాన న్యాయమూర్తి దేవేందర్ కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఉత్తర్వులను గత ఆగస్టులో సింగిల్ జడ్జి కొట్టివేశారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆర్టీఐ కార్యకర్త నీరజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, న్యాయవాది మొహమ్మద్ ఇర్షద్ సహా పలువురు నాలుగు వేర్వేరు అప్పీళ్లను దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది. గత ఆగస్టు 25న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో, ప్రధాని ప్రజా జీవితంలో ఉన్నందున ఆయన వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఉంటుందని, సమాచారంతో సంచలనం సృష్టించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పునే పిటిషనర్లు ప్రస్తుతం డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశారు. వాస్తవానికి, ఆర్టీఐ కార్యకర్త నీరజ్ దరఖాస్తు మేరకు, 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించాలని సీఐసీ 2016 డిసెంబర్ 21న ఢిల్లీ యూనివర్సిటీని ఆదేశించింది. ప్రధాని మోదీ అదే సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తున్నారు. కేసు తదుపరి విచారణను 2026 జనవరి 16వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

## అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025'

మొదటి పేజి తరువాయి

ఈ బృహత్తర లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలంటే ఉన్నత విద్యారంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో సీఐఐ సదరన్ రీజియన్, విట్-ఏపీ సంయుక్తంగా నిర్వహించిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ %-% 2025'కు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 'భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునఃరూపకల్పన చేయడం' అనే థీమ్‌తో ఈ సదస్సును ఏర్పాటు చేశారని, అయితే తాను ఈ అంశంతో పూర్తిగా ఏకీభవించడం లేదని లోకేశ్ అన్నారు. "5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం మనకు అత్యంత సమీపంలో ఉంది. దానిని మనం సులభంగానే చేరుకుంటాం. కానీ, అసలు ప్రశ్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎలా ఎదగాలన్నదే. మానవ వనరులు, మేధోసంపద లేకుండా ఇంతటి ఆర్థికవృద్ధి అసాధ్యం. ఈ మహోన్నత లక్ష్య సాధనలో మన ఉన్నత విద్యారంగమే వ్యూహాత్మక మూలస్తంభంలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

### నైపుణ్యాల కొరత అతిపెద్ద సవాలు

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యాల కొరత అని లోకేశ్ అన్నారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారని, ఇది మన యువత మేధస్సు లోపం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం బోధించే అంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అసమతుల్యతే దీనికి ప్రధాన కారణం. మన విద్యాసంస్థల్లో 3-4 ఏళ్ల కోర్సులు పూర్తి చేసినా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కానీ, హైదరాబాద్ అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని పూడ్చడానికే ఉన్నత విద్యలో ప్రాథమిక మార్పులు రావాలి. డిగ్రీలతో పాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టి సారించాలి" అని లోకేశ్ పిలుపునిచ్చారు. భారత జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్లలోపు వారేనని, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని ఆయన గుర్తుచేశారు. అయితే, దక్షిణ కొరియాలో 96 శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం మందికి నైపుణ్య శిక్షణ ఉండగా, మన దేశంలో అది కేవలం 34.7 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారు దేశానికి నిజమైన ఆస్తిగా మారతారని అన్నారు.

### 'స్కిల్ సెన్సస్'తో అంతరానికి చెక్

ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) భర్తీ చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లోకేశ్ వెల్లడించారు. "16 నెలల క్రితం ఏర్పడిన మా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి నైపుణ్యాలను అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు సిద్ధం చేయడమే దీని లక్ష్యం. దీనికి అనుబంధంగా 'నైపుణ్యం పోర్టల్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తాం" అని తెలిపారు.

స్వర్ణాంధ్ర లక్ష్యంతో ముందుకు

ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, తాము 'విజన్-2047: స్వర్ణ ఆంధ్ర' డాక్యుమెంట్‌తో ముందుకు సాగుతున్నామని లోకేశ్ ప్రకటించారు. "2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా ధ్యేయం. ఇప్పటికే గత 17 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. త్వరలో జరగబోయే సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలోపేతమవుతుంది" అని అన్నారు.

విద్యా వ్యవస్థలో పంచ సూత్రాలు

ఉన్నత విద్యారంగాన్ని నాలెడ్జ్ అండ్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు ఐదు కీలక అంశాలపై దృష్టి సారించామని లోకేష్ వివరించారు.

1. కరిక్యులమ్ టు కెరీర్: పరిశ్రమలతో కలిసి సిలబస్ రూపొందించి, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడం. 2. రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్: ప్రతి విశ్వవిద్యాలయంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ హబ్‌లు, స్టార్టప్ కేంద్రాలు ఏర్పాటు చేయడం. 3. డిజిటల్ నైపుణ్యాలు: ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక కోర్సులను విస్తరించడం. 4. అంతర్జాతీయీకరణ: ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుని, విద్యను సాఫ్ట్ పవర్‌గా మార్చడం. 5. ప్రాంతీయ సమతుల్యత: పారిశ్రామికీకరణ కోసం క్లస్టర్ ఆధారిత విధానాన్ని అనుసరించడం. ఈ కార్యక్రమంలో సీఐఐ సదరన్ రీజియన్ చైర్మన్ అశ్విన్ మహాలింగం, విట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం, ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ కె.రత్నషీలామణి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోరులో ఓటరు నాడి ఉత్కంఠ

మొదటి పేజి తరువాయి

ఆదిలోనే సాంకేతిక సమస్య

పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. సుమారు 9 నుంచి 12 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలకు సాంకేతిక సమస్య ఏర్పడింది. తొమ్మిది చోట్ల పాత ఈవీఎంలను మార్చి కొత్తవి ఏర్పాటు చేశారు. దీంతో ఉదయమే ఓటు వేసేందుకు వెళ్లిన ఉద్యోగులు, పనులకు ఇతరులు ఇబ్బందుల పాలయ్యారు. రహమత్‌నగర్, బోరబండ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించాయి. దీంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. పలు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్ల కొరత కారణంగా దివ్యాంగ ఓటర్లు అవస్థలుపడ్డారు. మరోవైపు పోలింగ్ కేంద్రాలు దూరం ఉండటంతో ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు.

### యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు అడుగడుగునా చోటుచేసుకున్నాయి. మంగళవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, ఆ తర్వాత అరగంట నుంచే ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో యథేచ్ఛగా సంచరించారు. కొందరైతే పోలింగ్ బూత్‌ల ముందే తిష్ట వేశారు. ఓ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ముందు నిలబడి తమ పార్టీ అభ్యర్థి ఫొటో చూపిస్తూ ఓటు వేయాలంటూ కోరారు. కొంతమంది అమాత్యులు సైతం నియోజకవర్గంలో పర్యటించడం, వాట్సప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. మధ్యాహ్నం 2 నుంచి అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలంతా నియోజకవర్గంలో దిగిపోయారు. నిబంధనల ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధం లేని నేతలంతా ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచే నియోజకవర్గాన్ని వీడాల్సి ఉంది. కొందరు మంత్రులు మాత్రం సోమవారం రాత్రి కూడా నియోజకవర్గంలో తిరిగారు. మంగళవారం ఉదయం నుంచే ఆ పార్టీ.. ఈ పార్టీ అని లేకుండా రెండు ప్రధాన పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు యథేచ్ఛగా బూత్‌ల వద్ద సంచరించారు. ఓ పార్టీ కార్యకర్తలు తమ టేబుల్ వద్ద పార్టీ జెండాతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ఓ అభ్యర్థి బైక్ ర్యాలీ నిర్వహించారు. యూసుఫ్‌గూడ, షేక్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, రహమత్‌నగర్ ప్రాంతాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగింది. బోరబండలో కార్పొరేటర్ బాబాఫసీయుద్దీన్ అధికార పార్టీకి ఓటు వేయాల్సిందిగా పోలింగ్ కేంద్రాల వద్ద తిరుగుతుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తీవ్ర గొడవ జరిగింది. షేక్‌పేటలో ఎంఐఎం కార్యకర్తలు, నేతలు పోలింగ్ బూత్‌ల వద్ద తిష్టవేసి ఇదేమిటని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. పోలీసులు కూడా చేతులెత్తేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది చోద్యం చూసింది. అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ డబ్బులు పంచుతూ కాలర్ ఎగరవేశారు. ఇంత జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదు.

### వెబ్ కాస్టింగ్ పరిశీలన

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా ఉన్నతాధికారులు పరిశీలించారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో ఏడో అంతస్తులో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ, పీఆర్ఓ యాప్ ఇన్ ఈసీఐ నెట్ కంట్రోల్ కేంద్రాన్ని సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్‌తో కలిసి పరిశీలించారు. కంట్రోల్ రూం పనితీరును కర్ణన్ వివరించారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పీఆర్ఓ యాప్ ఇన్ ఈసీఐ నెట్ లో ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలైన ఓట్లను ప్రిసైడింగ్ అధికారులు నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు.

# అసలు బాంబు పేలుళ్లకు, బీజేపీకి ఏం సంబంధం?

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "చేతిలో ఫోన్ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే పేలుళ్లు జరుగుతాయని, దీని వెనుక బీజేపీ ఉందని నీచంగా మాట్లాడుతున్నారు. అసలు బాంబు పేలుళ్లకు, బీజేపీకి ఏం సంబంధం?" అని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్న వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, ప్రజలు ఎవరూ ఇలాంటి వారిని సమర్థించవద్దని ఆయన కోరారు. ఢిల్లీలో బాంబులు పేల్చాలని ఒక వర్గం వారు కుట్ర పన్నారని, ఇప్పుడు ఆ నెపాన్ని బీజేపీపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని రఘునందన్ రావు ఆరోపించారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. ఉగ్రవాద చర్యలను ఖండించాల్సింది పోయి, ఒక రాజకీయ పార్టీపై బురద చల్లడం దారుణమని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

# భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ...

మొదటి పేజి తరువాయి

రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం" అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు.

దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ

మరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకి అప్పగించిన విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతస్థాయి భద్రతాధికారులతో సమావేశమై దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. "దోషులను పట్టుకోవడంలో ఏ ఒక్క అంశాన్నీ విడిచిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఐఏ, ఐబీ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. ఇది గరిష్ఠ నష్టం కలిగించే లక్ష్యంతో జరిపిన ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వెయ్యికి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతంలోని మొబైల్ ఫోన్ డంప్ డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

## ఇదేనా బంగారు తెలంగాణ?.. రెండు ప్రభుత్వాల పాలనలో మార్పు లేదు: కవిత

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. రెండు ప్రభుత్వాల హయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. బుధవారం నల్గొండలో పర్యటించిన ఆమె, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. నల్గొండ జిల్లాకు గత 12 ఏళ్లుగా కృష్ణా జలాలు పూర్తి స్థాయిలో అందాయో లేదో ఆలోచించుకోవాలని కవిత అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవని, ఐసీయూలో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులను ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూదాన్ భూములను ఎందుకు వెనక్కి తీసుకోలేదని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ఏపీ చేతుల్లో ఉంటే, ఎడమ కాలువను కేంద్రం చేతుల్లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని, దానికోసం జాగృతి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు పండించిన పత్తిలో 20 శాతం తేమ ఉన్నప్పటికీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు, కవిత పర్యటనను పురస్కరించుకుని జాగృతి నాయకులు నల్గొండ పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అయితే, మున్సిపల్ అధికారులు వాటిని రాత్రికి రాత్రే తొలగించడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నాకు, మంత్రి కోమటిరెడ్డికి ఎలాంటి పంచాయతీ లేదు. అయినా నా ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు?" అని ఆమె మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి అరెస్ట్ చేసిన జాగృతి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాను ప్రజా సమస్యలపై పోరాడేందుకే నల్గొండ వచ్చానని, రాజకీయాలు చేసేటప్పుడు బలమైన అభ్యర్థులనే బరిలో దింపుతామని అన్నారు. "జాగృతి నాయకులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదు" అని కవిత వ్యాఖ్యానించారు.

# కాలుష్యంతో అల్లాడుతున్న ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలోనే కొనసాగుతోంది. వరుసగా మూడో రోజు బుధవారం కూడా గాలి నాణ్యత సూచీ 400 పైన 'తీవ్ర' కేటగిరీలోనే నమోదైంది. నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో చాలా ప్రాంతాల్లో దృశ్యమానత గణనీయంగా పడిపోయింది. దీంతో ప్రజలు స్వచ్ఛమైన గాలి కోసం అల్లాడిపోతున్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన డేటా ప్రకారం బుధవారం ఉదయం గీతా కాలనీ-లక్ష్మీ నగర్ రోడ్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచీ 413గా నమోదైంది. ఇండియా గేట్, కర్తవ్య పథ్ పరిసరాలను సైతం విషపూరిత పొగమంచు కప్పేయగా, అక్కడ ఏక్యూఐ 408గా ఉంది. నగరంలోని ఇతర ప్రాంతాలైన ఆనంద్ విహార్‌లో 438, అశోక్ విహార్‌లో 439, చాందినీ చౌక్‌లో 449, ద్వారకా సెక్టార్-8లో 422, ఐటీఓలో 433, జహంగీర్‌పురిలో 446, ఆర్‌కే పురంలో 432, రోహిణిలో 442గా గాలి నాణ్యత నమోదైంది. ఇంతటి కాలుష్యానికి ఎక్కువసేపు గురైతే తీవ్రమైన శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ -స్టేజ్ 3 చర్యలను అమలు చేయడంలో భాగంగా 5వ తరగతి వరకు విద్యార్థులకు బుధవారం నుంచి హైబ్రిడ్ విధానంలో తరగతులు నిర్వహించాలని నిర్ణయించింది. "జీఆర్ఏపీ ఫేజ్-3 కింద భద్రతా చర్యలు వేగంగా అమలు చేస్తున్నాం. బుధవారం నుంచి 5వ తరగతి వరకు క్లాసులు ఆన్‌లైన్‌లో జరుగుతాయి. పాఠశాలల్లో హైబ్రిడ్ విధానం అమల్లో ఉంటుంది" అని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ విద్యాశాఖ ఒక సర్క్యులర్ జారీ చేసింది. "విద్యాశాఖ, ఎన్‌డీఎంసీ, ఎంసీడీ, ఢిల్లీ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు తక్షణమే 5వ తరగతి వరకు విద్యార్థులకు హైబ్రిడ్ (ఫిజికల్, ఆన్‌లైన్) విధానంలో తరగతులు నిర్వహించాలి. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ విధానం కొనసాగుతుంది" అని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఈ కొత్త ఏర్పాట్ల గురించి తల్లిదండ్రులకు వెంటనే తెలియజేయాలని పాఠశాలల యాజమాన్యాలను విద్యాశాఖ డైరెక్టర్ వేదితా రెడ్డి ఆదేశించారు. ఇదిలా ఉండగా.. కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ మంగళవారం ఢిల్లీ-ఎన్సీఆర్‌లోని పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలుష్య నియంత్రణకు తీసుకున్న చర్యలపై వివరణాత్మక నివేదికలు సమర్పించాలని ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అధికారులను ఆయన ఆదేశించారు.

## జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి సంస్థతో పెట్టుకున్నవారు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే తెలంగాణ జాగృతి లక్ష్యమని అన్నారు. ఆసుపత్రుల్లో సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. జిల్లాలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి పెద్ద నాయకులు ఉన్నప్పటికీ, జిల్లా అభివృద్ధిలో వెనుకంజలో ఉందని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదని ఆమె అన్నారు. జిల్లాలో ప్రతిపక్షం లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు జాగృతిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆమె అన్నారు.

## 200 ఐఈడీ బాంబులతో దేశవ్యాప్తంగా పేలుళ్లు... ఉగ్రవాదుల కుట్ర!

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన దర్యాప్తులో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇది కేవలం ఒక్క చోటుకే పరిమితమైన దాడి కాదని, 26/11 ముంబయి తరహాలో దేశవ్యాప్తంగా వరుస పేలుళ్లతో విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు భారీ కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీ (ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్) బాంబులను సిద్ధం చేసే పనిలో ఉగ్రవాదులు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదుల టార్గెట్ లిస్టులో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, రద్దీగా ఉండే షాపింగ్ మాల్స్‌లోనూ విధ్వంసం సృష్టించాలని పథకం రచించారు. జనవరి నుంచే ఈ కుట్రకు ప్రణాళికలు జరుగుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దాడుల కోసం పనిచేస్తున్న 'వైద్యుల టెర్రర్ మాడ్యూల్' గుట్టును అధికారులు రట్టు చేస్తున్నారు. ఇటీవలే జమ్మూకశ్మీర్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్‌లలో కేంద్ర ఏజెన్సీలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం ఈ కుట్ర తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేపట్టింది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. పేలుడు జరిగిన ప్రాంతం నుంచి సేకరించిన 40 ఫోరెన్సిక్ నమూనాల్లో అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తు పురోగతిపై చర్చించేందుకు బుధవారం సాయంత్రం ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్, ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌తో ఉన్నతస్థాయి సమావేశం కానున్నారు. ఈ ఉగ్ర ముఠా సభ్యులు టర్కీలో జైషే హ్యాండ్లర్లతో సమావేశమై కుట్రకు తుదిరూపు ఇచ్చినట్లు కూడా దర్యాప్తులో తేలింది. వాస్తవానికి దీపావళి పండుగ సమయంలోనే జనసమ్మర్ధం ఉన్న ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, అది విఫలమైంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటివరకు 13 మంది మృతిచెందగా, అనేకమంది గాయపడ్డారు.

## ఏపీ పర్యటనకు రానున్న ప్రధాని మోదీ

అమరావతి: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోమారు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ నెల 19న ఆయన శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తికి రానున్నారు. పుట్టపర్తి సత్యసాయి శత జయంత్యుత్సవాలలో పాల్గొనేందుకు మోదీ ఏపీకి వస్తున్నారు. ఉదయం 9 గంటలకు పుట్టపర్తికి రానున్న ప్రధాని.. వేడుకల్లో పాల్గొని రెండు గంటల తర్వాత తిరిగి వెళ్తారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మరోవైపు, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ కూడా ఆంధ్రప్రదేశ్ కు రానున్నారు. సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ఈ నెల 22న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ రాష్ట్రానికి రానున్నారు. ఈ నెల 23న జరిగే స్నాతకోత్సవంలో ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు ఇతర రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు పాల్గొంటారు.

హిల్ వ్యూ స్టేడియంలో ఉత్సవాలు..

సత్యసాయి శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండగగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నెల 13 నుంచి 23 వరకు పది రోజుల పాటూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. జయంతి ఉత్సవాలను హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వేడుకల ఏర్పాట్లపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తాజాగా మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్, సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అజయ్‌జైన్ పాల్గొన్నారు. అనంతరం స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను సత్యసాయి ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీతో కలిసి మంత్రి అనగాని ప్రసాద్ పరిశీలించారు.

తిరుచానూరుకు రాష్ట్రపతి ముర్ము..

ఈ నెల 17 నుంచి 25 తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ అధికారులు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ పరిసరాలతో పాటు పద్మసరోవరం, హోల్డింగ్ పాయింట్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈవో సూచించారు. దాదాపు 600 మంది పోలీసులు, 700 మంది టీటీడీ సెక్యూరిటీ , 900 మంది శ్రీవారి సేవకులు, 2 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు సేవలు అందిస్తారని ఈవో తెలిపారు.

## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు

అమరావతి: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ధర్మవరం పట్టణంలో పలువురు ఆ పార్టీలో చేరారు. పట్టణంలోని 36వ వార్డు కొత్తపేట, శాంతినగర్‌కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు సహా సుమారు 100 కుటుంబాలు బుధవారం జనసేన తీర్థం పుచ్చుకున్నాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ వేదిక కాదని, ప్రజల ఆశలు, ఆశయాలకు ప్రతీక అని ఆయన అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తాను నిరంతరం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. "కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య ఎదురైనా నేను ముందుండి పరిష్కరిస్తాను. నేను నిరంతరం మీకు అందుబాటులో ఉంటాను" అని మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. బుధవారం జరగాల్సి ఉన్న ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



గద్వాల, లోకల్ గైడ్ :మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బి. ఎం. సంతోష్ బుధవారం పరిశీలించారు. మొక్కజొన్న గింజలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 చెల్లించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేశాక రైతులకు డబ్బులు వెంటనే చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పర్యటనలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, ఏఈఓ రాజమోహన్, తదితరులు పాల్గొన్నారు.

**మానవపాడు తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ**

భూభారతి, సాదాబైనామ దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మానవపాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు దస్త్రాలను పరిశీలించారు. మండలంలో 508 సాదాబైనామ, 60 భూభారతి దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంతో వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించా లన్నారు. కార్యాలయంలో మిగిలిన కార్యకలాపాలు సజావుగా చేస్తుండడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ జోషి శ్రీనివాస శర్మ, ఉప తహసిల్దార్ కరుణాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలు

- కాలం చెల్లిన ఆటోలు, టాటా మ్యాజిక్ లలో విద్యార్థుల తరలింపు
- పట్టింపు లేని ధోరణిలో రవాణా శాఖ అధికారులు
- ప్రమాదాలు జరిగినప్పుడే పట్టించుకుంటారా అంటూ రవాణా శాఖ అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యజమానులు కాలం చెల్లిన ఆటోలు, టాటా మ్యాజిక్ లలో విద్యార్థులను పాఠశాలలకు చేరవేసే క్రమంలో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, పట్టింపు లేని ధోరణిలో రవాణా శాఖ అధికారులు ఉండడంతో..ప్రైవేట్ పాఠశాలల యజమానులు కనీస నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే తూతూ మంత్రంగా..నామ మాత్రపు తనిఖీలతో చేతులు దులుపుకుంటారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫిట్నెస్ కలిగిన స్కూల్ బస్సులోనే విద్యార్థులను తరలించాలనే నిబంధన ఉన్నప్పటికీ అవేమీ వారు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని, రవాణా శాఖ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభించే ముందే స్కూల్ వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ ల లైసెన్సులు, బస్సుల్లోని భద్రతా ఏర్పాట్లు, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్లను రవాణా శాఖ అధికారులు పరిశీలించిన తర్వాతనే ఆయా ప్రైవేట్ పాఠశాలల వాహనాలకు పర్మిషన్ ఇవ్వాల్సి ఉండగా..అవేమి వర్ధన్నపేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు పట్టనట్లుగా రవాణా శాఖ అధికారులు వ్యవహరించడం వెనుక మతలబు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో తరచూ ఏదోచోట ప్రైవేట్ పాఠశాలల వాహనాలు బోల్తాపడి చాలామంది విద్యార్థులు గాయపడుతుండగా..కొన్ని సందర్భాల్లో కొంతమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. అసలు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు ఎందుకు చేయించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు రవాణా ఖర్చులు ఎక్కువ వసూలు చేస్తున్న..భద్రత ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. నిబంధనలను పాటించకుండా ప్రైవేట్ స్కూల్ వాహనాలను రోడ్లపై తిప్పితే చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దేనికి సంకేతమని రవాణా శాఖ అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సుకు అనుభవజ్ఞుడైన డ్రైవర్, బస్సు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండేలా మెయింటెన్ చేయని వాహనాలను సీజ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు రవాణాశాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలంటూ విజ్ఞప్తి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పిఆర్ డి) మనవి**




రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వికలాంగుల సంక్షేమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 2022 డిసెంబర్ 2న జారీ చేసిన జి.ఓ.34 ప్రకారం మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా వేరు చేయాలని నిర్ణయించినా, ఇప్పటికీ ఆ ఉత్తర్వులు అమలులోకి రాకపోవడం దురదృష్టకరమని వికలాంగు ల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి లఆర్ డి) రంగారెడ్డి జిల్లా కమిటీ పేర్కొంది. జిల్లా కమిటీ అధ్యక్షుడు అశాన్నగారి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి జీర్కోని రాజు, సభ్యుడు దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్, తదితరులు జిల్లా కలెక్టర్ కి అందజేసిన వినతి పత్రంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా కొనసాగించడంతో పాటు, జిల్లా స్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాలని కోరారు. మూడు సంవత్సరాలు గడిచినా జి.ఓ.34 పూర్తిగా అమలులోకి రాకపోవడం వికలాంగుల సంక్షేమానికి ఆటంకంగా మారింది. త్వరితగతిన ఆ ఉత్తర్వులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని మనవి చేస్తున్నాము అని తెలిపారు.

## రహదారిపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన

### –మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల చురుకైన చర్యతో మియాపూర్ పరిసర ప్రాంతంలో ఏర్పడిన ట్రాఫిక్ ఇబ్బందులు నివారించ బడ్డాయి. మియాపూర్ యూ, టర్న్ వద్ద సెవెన్ హిల్స్ రెస్టారెంట్ సమీపంలో కాలువ నీరు రోడ్డుపైకి రావడంతో గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనివల్ల కొంతసేపు ట్రాఫిక్ రద్దీ కూడా ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి, జేసీబీ సాయంతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను కాంక్రీటుతో నింపించారు. అదే సమయంలో కాలువ నీరు రహదారిపైకి రాకుండా చూడాలని చందానగర్ శానిటరీ ఇన్స్ పెక్టర్ సమాచారం అందజేశారు.ట్రాఫిక్ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవడం వల్ల పెద్దగా ట్రాఫిక్ జామ్ లేకుండా సమస్య పరిష్కారమైంది. ప్రజలు, వాహనదారులు పోలీసులు చూపిన అప్రమత్తతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఎస్ఐ, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతం ఆర్కిటెక్చర్ స్కూల్ ను సందర్శించిన పాఠశాలల విద్యార్థులు

### –పాల్గొన్న కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్ పల్లి)

### –సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ కళాశాలలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): విద్యాపర మైన ప్రోత్సాహక కార్యక్రమం లో భాగంగా, కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్ పల్లి)లతో పాటు సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు ఇటీవల హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను సందర్శించారు. ఓపెన్ హౌస్ లో భాగంగా, సందర్శించడాని కి వచ్చిన 11,12వ తరగతి విద్యార్థులకు ముఖాముఖి ప్రదర్శనల ద్వారా నిర్మాణ అభ్యాసంపై సృజనాత్మక, లోతైన అవగాహనను కల్పించారు. గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థులతో వారు మాట్లాడి, స్టూడియో సంస్కృతి, డిజైన్ ప్రక్రియలు, సృజనాత్మక సమస్య పరిష్కారంపై విలువైన సమాచారాన్ని పొందారు. ఈ సందర్శన ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు యువ అభ్యాసకులలో ఆర్కిటెక్చర్ ను సృజనాత్మక, విద్యాపర మైన అంశంగా ఎంపిక చేసుకోవడానికి ప్రేరణ నిచ్చింది. వారి ఉత్సాహ భరితమైన భాగస్వామ్యం డిజైన్ ఆధారిత విభాగాలపై పెరుగుతున్న ఆసక్తిని, అనుభవపూర్వక అభ్యాస విలువను ప్రతిబింబించింది. తదుపరి తరం డిజైనర్లు, ఆవిష్కర్తలను ప్రేరేపించడాని కి గీతం యొక్క నిబద్ధతను ఈ చొరవ చాటిచెబుతోందిద



## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం



గద్వాల, లోకల్ గైడ్ :విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. బుధవారం ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి డిజిటల్ స్క్రీన్ల ద్వారా బోధించే పాఠ్యాంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యు డైస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, పాఠశాల నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు పెట్టాలన్నారు.పాఠశాల తరగతి గదిలోనే అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తుండడంతో త్వరలోనే కేంద్రానికి పక్కాభవనం నిర్మించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో గ్రంథాలయ, సమాచార, క్రమశిక్షణ, ఆరోగ్య, ఫుడ్ కమిటీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నెలలోగా ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ మొక్క నాటారు. ఈ పర్యటనలో విద్యాశాఖ ఏపిఓ శ్రీనివాసులు, పాఠశాల జిహెచ్ఎం మద్దిలేటి, పంచాయతీ సెక్రెటరీ రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ రోడ్డులో పాదచారుల మార్గాలపై ఆక్రమణలు తొలగింపు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ ప్రాంతంలో పాదచారుల భద్రత కోసం ట్రాఫిక్ విభాగం కఠిన చర్యలు చేపట్టింది. మియాపూర్ చౌరస్తా రోడ్ నుండి మియాపూర్ మెట్రో స్టేషన్ వరకు ఉన్న రోడ్డులో పాదచారుల మార్గాలపై ఏర్పడిన అన్ని ఆక్రమణలను బుధవారం తొలగించారు.ఈ కార్యక్రమాన్ని మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో నిర్వహించారు. దుకాణదారులు, వ్యాపారులు, పాదచారుల మార్గాలను ఆక్రమించి వస్తువులు పెట్టడంతో, పాదచారులకు రాకపోకలు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఈ అధికారులు మాట్లాడుతూ..ప్రజల సౌకర్యం, రహదారులపై సజావుగా ట్రాఫిక్ కొనసాగడమే మా లక్ష్యం, ఎవరు పునరావృతంగా పాదచారుల మార్గాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. మియాపూర్ నుండి మెట్రో స్టేషన్ వరకు రహదారి ఇప్పుడు పరిశుభ్రంగా, పాదచారులు సౌకర్యంగా నడిచేలా మారిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి. నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

### మంత్రి కె.వి.ఆర్ కు ఏబీవీపీ వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్గొండలో రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి యూనివర్సిటీ సమస్యల పై , నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.ముఖ్యంగా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చెయ్యని కారణంగా ఫీజుల భారం విద్యార్థుల పై పడుతుందని.కావున వాటిని రెగ్యులర్ చేసి పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతూ,నూతన కోర్సులు (లా,ఫార్మసీ, బిఈడి,ఎంఈడి, జర్నలిజం) ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది.అదే విధంగా నిత్యం వేలాది మంది విద్యార్థులు యూనివర్సిటీకి రాకపోకలు జరిపే సందర్భంలో నేషనల్ హైవే ఉన్న కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారని స్కై వాక్ ఏర్పాటు చెయ్యాలని కోరడం జరిగింది. ప్లేస్మెంట్ లో భాగంగా యూనివర్సిటీ కి మల్టీ నేషనల్ కంపెనీస్ తీసుకొచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు హనుమాన్,కార్యదర్శి మోహన్,యూనివర్సిటీస్ కో-కన్వీనర్ మౌనేష్,ఉపాధ్యక్షులు విజయ్,సూర్య విద్యార్థి నాయకులు సంపత్,నరసింహ,సుధీర్,సతీష్,అజయ్,దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నష్టపోకుండా నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తి ఆరబెట్టుకుని వచ్చేలా సంబంధిత ఏఈఓ లు అవగాహన కల్పిస్తే, రైతులు నష్టపోకుండా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం అలంపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న వరసిద్ధి వినాయక జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. సీసీఐ నిబంధనల ప్రకారం 8 నుంచి 12% లోపు తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేస్తున్నందున రైతులు దాని ప్రకారం ఆరబెట్టుకుని తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం స్లాట్ బుకింగ్ విధానంలో ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తుండగా, 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని, అకాల వర్షాలతో పత్తి దెబ్బతినడంతో తేమ ఎక్కువగా ఉన్న కొనాలని పలువురు రైతులు కలెక్టర్ ను కోరారు. ఇటీవలే ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాహనాల్లో రైతులు అమ్మేందుకు తీసుకొచ్చిన పత్తిని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ జిన్నింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, సిసిఐ అధికారి రాహుల్ కలాన, తదితరులు ఉన్నారు.

## ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు

గద్వాల, లోకల్ గైడ్ :క్రైస్తవ మైనారిటీ యువతకు సోలార్ పానెల్ ఇన్స్టాలేషన్ టెక్నీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గద్వాల, ఐజ మున్సిపాలిటీలలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడుతుందని, ఆసక్తి గల దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను సంబంధిత ధృవపత్రాలతో ఈ నెల 15వ తేదీ లోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుదారులు క్రైస్తవ, రోమన్ క్యాథలిక్, ఆంగ్లో-ఇండియన్ మతానికి చెందిన బీసీ %-%సీ సర్టిఫికేట్ కలిగినవారై ఉండాలన్నారు. వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల లోపు, మున్సిపాలిటీ పరిధిలో రూ.2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఆధార్ కార్డు తప్పనిసరని, ఎంపిక చేసిన కోర్సు ప్రకారం కనీస విద్యార్హత కలిగి ఉండాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 7013032567 ను, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం లో ఆఫీస్ పని వేళల్లో సంప్రదించవలసిందిగా సూచించారు.c

## ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి .

**టీఆర్టీఎఫ్ 80 వసంతాల వేడుకల**

**పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) 80 వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సు పోస్టరును ఆవిష్కరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీటీఎఫ్ గా, రాష్ట్ర అవతరణ అనంతరం టీఆర్టీఎఫ్ గా మొత్తంగా ఉపాధ్యాయ , విద్యారంగ సేవలో 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీఆర్టీఎఫ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యాసదస్సు విజయంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి తగు సూచనలు కోరుతూ విద్యాకమీషన్ ను ఏర్పాటు చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామని, నియోజకవర్గ కేంద్రాలలో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సైతం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వృత్తి పట్ల పునరంకితమై పనిచేయాలని అన్నారు. టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్ధన్, తరాల పరమేశ్ యాదవ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మంత్రి పిఏ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ముప్పిడి మల్లయ్య, జిల్లా గౌరవ సలహాదారులు తంతెనపల్లి సైదులు, జిల్లా గౌరవాధ్యక్షులు నంద్యాల మోహన్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారి జలంధర్ రెడ్డి, కట్టంగూర్ మండల అధ్యక్షులు చిట్టబోయిన లింగయ్య, తిప్పర్తి మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, మాడ్గులపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొమరాజు జగన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

గురువారం -13-నవంబర్,- 2025

# వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1 సందర్భంగా వికలాంగులు వయోవృద్ధులు ట్రాంజెండర్స్ సాధికారత శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని,వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయంగా మెలగాలని వారు ఆరోగ్య జాగ్రత్తలతో ఆయురారోగ్యాలతో ఉన్నప్పుడే కుటుంబం సుభిక్షంగా ఉంటుందని ఆమె అన్నారు నవంబర్ 12 వ తేదీ నుండి 19 వరకు జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం బుధవారం నుండి వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ , నవంబర్ 13న వృద్ధ ఆశ్రమాలలో ఆటల పోటీలు , వినోద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. నవంబర్ 14 న వయోవృద్ధుల కోసం ఆరోగ్య పరీక్షలు, నవంబర్ 15 నాడు సీనియర్ సిటిజన్ హక్కుల పైన మారథాన్ వాక్కు నవంబర్ 17 న, జిల్లా , డివిజన్ స్థాయిలో సీనియర్ సిటిజన్ చట్టం 2007 పైన అవగాహన కార్యక్రమాలు నవంబర్ 18 నాడు ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది . నవంబర్ 19 తేదీ నవంబర్ నాడు జిల్లా స్థాయిలో వయోవృద్ధుల వారోత్సవాలని ఘనంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నందు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లాలోని వయోవృద్ధుల కోసం పనిచేసిన వారి సేవలను పురస్కరించుకొని విశిష్ట సేవలకు కాను సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ ఆర్డీవోలు రమణారెడ్డి శ్రీదేవి డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి గృహ నిర్మాణ సంస్థ రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి మహిళా శిశువు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి వయోవృద్ధుల ఆశ్రమ కోఆర్డినేటర్ భీమనపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ రూప కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ ).కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే దుబ్బ రూప అకాల మృతి బాధాకరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప కుటుంబాన్ని బుధవారం మంత్రి పరామర్శించారు. కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూదుబ్బ రూప కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవలో అహర్నిశలు కృషి చేశారని మంత్రి గుర్తుచేశారు.ఆమె మృతి పార్టీకి, ఆమె కుటుంబానికి తీరనిలోటని పేర్కొన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# వివో ఏ లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి.

## పని భారం తగ్గించాలి.

## జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మి నారాయణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ).తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ దుర్గయ్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ డి ఏ పిడి శేఖర్ రెడ్డి కి అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలతో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్, ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ పెర్మనెంట్ ఇవ్వాలని పోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు.వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. వివో ఎలా సమస్యలన్నీ పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ దుర్గయ్య పొడిచేటి సులోచన,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అనిమల్ల శేఖర్, కోశాధికారి ఆర్ రాజు నాయక్, నాయకులు రేణుక, ఎం మంగమ్మ, పడిశల సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు

# కమ్మ సంఘాల సమైక్య తెలంగాణ 60 సంఘాల తరఫున



(లోకల్ గైడ్ )బుధవారం నాడు సో మజిగూడ ప్రెస్క్లబ్లో సమైక్య అధ్యక్షులు బోర్డు రవిశంకర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కమ్యూనిటీకి అండగా నిలిచారని, మాకు సపోర్టు ఉండటం ఉండడం వల్ల భవిష్యత్తులో కమ్యూనిటీ మెంబర్లకు మేలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని సపోర్టుగా ఉంటామని మాట ఇచ్చిన కారణంగా కమ్యూనిటీ ఇంట్రెస్ట్ దృష్టిలో ప్రభుత్వ కార్యక్రమాలకు పెట్టుకొని కమ్మ సంఘాల ప్రతినిధులకు అందరం కలిసికట్టుగా ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మా సంఘాలన్నీ కలిసి నవీన్ యాదవ్ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయడం జరిగిందని చెప్పారు మాకు అండగా




నిలిచిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు ఈసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ఇతర కాంగ్రెస్ నాయకులు పోచారంతో గడప గడపకు తిరిగి ఓటేయమని అడగడం తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్మ సంఘం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వివిధ కమ్మ సంఘాల ప్రతినిధులు గంగవరపు రామకృష్ణ ప్రసాద్ కృష్ణ ప్రసాద్ సుబ్బారావు బొబ్బ రంగారావు వేమూరి వెంకటేశ్వరరావు ఎల్కవర్తి రామకృష్ణ ఇరుకులపాటి నరసింహారావు ఎలమంచిలి ఉదయ కిరణ్, పచ్చగా నరేంద్ర మద్దూరి తులసి వాసిరెడ్డి శ్వేత తదితరులు పాల్గొన్నారు

# ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం

ఖమ్మం: లోకల్ గైడ్:రోజు రోజుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలో వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించడానికి ఆసక్తి చూపుతున్నారని శ్రీ శ్రీనివాస చారి గారు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఖమ్మం తెలిపారు . వినియోగదారుల సౌలభ్యం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపుల విధానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రతి ఏటా మొత్తం చెల్లింపుల్లో 87 శాతం విద్యుత్ వినియోగదారులు తమ తమ నెల వారి విద్యుత్ బిల్లులను టీజీఎన్ పిడిసిఎల్ యాప్ , టి. వ్యాలెట్ , గూగుల్ పే ఫోన్ పే, వంటి తదితర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు . మొత్తం చెల్లింపుల్లో గత ఏడాది 2024 సంవత్సరంలో మొత్తం 165,806 మందిలో 1,43,748 మంది వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లింపు చేయగా ఈ ఏడాది 2025 సంవత్సరంలో ( నవంబర్ 11 వరకు ) మొత్తం 1,67,998 మందిలో 1,54,170 మంది వినియోగదారులు చెల్లించారని తెలిపారు . ప్రయోజనాలు, కార్యాలయ కౌంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎక్కడి నుంచైనా చెల్లింపు చేసే సౌకర్యం. కేవలం రెండు నిమిషాల్లో ఆలస్యం లేకుండా చెల్లించవచ్చు. తక్షణంగా లావాదేవీ నమోదు. ప్రతి నెల విద్యుత్ బిల్లుల సమాచారం వినియోగదారునికి చేరవేయడం .పారదర్శకమైన అకౌంటింగ్ వ్యవస్థ. సురక్షితమైన మరియు నమ్మదగిన చెల్లింపుల విధానం. విద్యుత్ వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లో టీజీఎన్పీడీసీఎల్ అని టైప్ చేసి డౌన్ లోడ్ చేసుకొని అందులో విద్యుత్ బిల్లు పై ఉన్న యుఎస్సి నంబర్ నమోదు చేసుకొని ప్రతి నెల విద్యుత్ బిల్లులను చెల్లించాలని కోరారు . అలా చెల్లించడం వలన ప్రతి నెల చెల్లించవలసిన మొత్తం అప్రమత్త సమాచారం ముందే పంపిస్తుందని స్పష్టం చేశారు . టీజీఎన్పీడీసీఎల్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా సులభతరం చేయడం, ఆధునీకరించడం దిశగా నిరంతరం కృషి చేస్తుందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఖమ్మం వివరించారు .

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభ

## మరో వంద సంవత్సరాలు గుర్తుండేలా నిర్వహించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజకీయ చరిత్రలో 100 సంవత్సరాలు ప్రజల కోసం పనిచేసిన పార్టీ మరొకటి లేదని అది కేవలం సిపిఐకే దక్కింది అని ఆ ఘనత కేవలం సిపిఐ కె చెందుతుంది అని ఆయన గుర్తు చేశారు ఉద్యమం నుంచి మొదలుకొని తెలంగాణ ప్రాంతాన్ని స్వతంత్ర భారత దేశంలో విలీనం చేసిన తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని ఇప్పుడున్న భారతదేశాన్ని నిర్మించుకోవడానికి 100 సంవత్సరాలుగా రాజీలేని పోరాటాలు నిర్వహించింది సిపిఐ అని ఆయన తెలియజేశారు 100 సంవత్సరాల పోరాట చరిత్రలో వేలాదిమంది ప్రాణార్పణాలు జైలు జీవితం వేలాదిమంది అజ్ఞాన జీవితంఅనుభవించారు అని ఆయన అన్నారు దేశంలోని ప్రజలందరూ అసమానతలు లేకుండా జీవించాలని దేశం లోని ప్రజలంతా ఒకటేనని సుఖశాంతులతో జీవించే సోషలిజం సమ సమాజమే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లక్ష్మన్నారు కానీ నేడు దేశంలో రాష్ట్రంలో ఆర్థిక కుల మతరాజకీయలతో ప్రజల మధ్య విభజన రేఖలు గీస్తున్నారని అవి రూపుమారేంతవరకు బిపిఐ ఉద్యమాలు నిర్మిస్తూనే ఉంటుంది అని గుర్తు చేశారు సీపీఐ కార్యకర్తలు అభిమానులు డిసెంబర్ 26న జరిగే బహిరంగ సభకు ప్రతి కార్యకర్త వారి ఇంట్లో జరిగే పండుగ లాగా తమ సొంత కుటుంబ కార్యక్రమాలు లాగా పార్టీ నాయకులందరూ శ్రమించాలని ప్రజల కొరకు పుట్టి ప్రజల కోసం పోరాడుతున్న సిపిఐ ఏనాడు ఓట్లు సీట్లు ముఖ్యం అని భావించలేదని వంద సంవత్సరాలను ఒక్కరోజు అధికారంలో లేకున్నా నిత్యం ప్రజల కోసమే పని చేస్తుంది 119 మంది శాసనసభ్యులు లో ఒకే ఒక ఎర్రజెండా ఎమ్మెల్యేగా వున్నా కోట్ల మంది ప్రజల బాధలను వినిపించ గలుగుతున్నాము కాబట్టి నేటి నుండి డిసెంబర్ 26 వరకు మా పార్టీ సభ్యుల ప్రతి అడుగు ఖమ్మం సభను విజయవంతం చేయడానికి వెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు లక్షలాది మందితో అఖిల భారత స్థాయిలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం పనిచేయాలనిపించారు ఈ భూమి మీద మనుషులు ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని సిపిఐ ఉంటుందని ఆయన తెలియజేశారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుండి ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో నిర్మించిన పెద్ద సంఖ్యలో పాల్గొని అనవాయతీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉందని ఈ కార్యక్రమానికి కూడా వేలాదిమంది ఖమ్మం నగరానికి తరలించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ చరిత్రను వారు వివరించారు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి గారు అధ్యక్షత వహించగా సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి బాలకిషన్ గద్వాల జిల్లా కార్యదర్శి బి అంజనేయులు వనపర్తి జిల్లా కార్యదర్శి కే విజయ రాములు నారాయణపేట జిల్లా కార్యదర్శి నరసింహ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ వార్ల వెంకటయ్య ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేపాక అనిల్ కుమార్ సిపిఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ శ్రీమన్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు వివిధ ప్రజాసంఘాల మండల కార్యదర్శిలు స్థానిక నాయకులు పి నరసింహ టి విజయుడు ఈర్ల చంద్రమౌళి మారుడి శివశంకర్ బండి లక్ష్మీపతి తుమ్మల శివుడు తప్పేట కిరణ్ కుమార్ పట్టణ కార్యదర్శి గోపి చారి కొత్త రోమ స్వామి బి వెంకటస్వామి పి కళావతమ్మ కృష్ణాజి రవీందర్ శంకర్ గౌడ్ బి శ్రీనివాసులు పిచ్చి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# అనంతగిరి కొండల చుట్టూ తిరిగే గిరి ప్రదక్షణం 25 కిలోమీటర్ల పాదయాత్ర

- వికారాబాద్ అనంతగిరి 5వ గిరి ప్రదక్షిణ భక్తి సేవ తత్వం కలిగి ఉండాలి
- అనంత పద్మ స్వామి ఆధ్యాత్మికతను పర్యావరణాన్ని పకృతి కాపాడుకోవాలి

హిందూ జనశక్తి అనంతగిరి జిల్లా అధ్యక్షులు సారా జగన్



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా:వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి కొండల్లో కొలువైన అనంత పద్మ స్వామి హిందూ పురాణాలు, సాంప్రదాయాలలో గిరి ప్రదక్షిణకు గొప్ప ప్రాధాన్యం ఉంటుంది. గిరి ప్రదక్షిణం చేయడం వల్ల యాగాలు, హెూమాలు చేసిన పుణ్యఫలం గిరి ప్రదక్షిణ వల్ల లభిస్తుందని పండితులు చెబుతుంటారు. 25 కిలోమీటర్ల పాదయాత్రతెలంగాణ ఊటీగా పిలువబడే అనంతగిరి హైదరాబాద్‌కు అత్యంత చేరువలో ఉంటుంది. ఈ కొండలలో అనంతపద్మనాభ స్వామి కొలువై ఉన్నారు. అశేషమైన భక్తుల కొంగుబంగారం శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి ఆలయం అనంతుని పేరుపైనే ఈ కొండలకు “అనంతగిరి” అనే పేరు వచ్చింది. అనంతపద్మనాభ స్వామి కొలువైన అనంతగిరి కొండల చుట్టూ తిరిగే ఈ గిరి ప్రదక్షిణం 25 కిలోమీటర్ల దూరం కొనసాగుతుంది.గిరి ప్రదక్షిణ ప్రారంభమైందిలాఅనంతగిరి గిరి ప్రదక్షిణ ప్రారంభం కావడానికి ప్రధాన ఉద్దేశం గిరి ప్రదక్షిణం చేయడం ద్వారా లభించే అనంతుడి అనంతమైన కృపా కటాక్షాలు ఒకటైతే, అనంతగిరి కొండలు అనంతుడివే అని ప్రతిపాదించడం మరో ముఖ్య ఉద్దేశం. అనంతగిరి ఆధ్యాత్మికతను, ప్రకృతిని, పర్యావరణాన్ని కబ్జాల నుండి కాపాడటమే ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముఖ్య లక్ష్యం.నలుగురితో ప్రారంభమై వేలాదిగా ఈ అనంతగిరి గిరి ప్రదక్షిణం హిందూ జనశక్తి ఆధ్వర్యంలో 2019లో ప్రారంభించబడింది. అనంతగిరి పర్యావరణాన్ని కాపాడటం ఎలా అనే ఆలోచనలతో ఈ కార్యక్రమం రూపుదాల్చింది. కొండల ఆధ్యాత్మికత, పర్యావరణం కాపాడాలంటే గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కొండలు దేవుడివే అని అవగాహన పెరుగుతుందని, హాని తలపెట్టకుండా కాపాడాలని హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, అప్పటి జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి ఆలోచించారు. ఈ ఆలోచనను మరో ఇద్దరు వ్యక్తులతో పంచుకొని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకుడు అంజిరెడ్డి, టి.డబ్ల్యూ.జే. జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలులతో కలిసి కార్యాచరణ రూపొందించారు.ముఖ్య అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ మహారాజ్‌కొండల చుట్టూ నిర్వహించే గిరి ప్రదక్షిణ కోసం 25 కిలోమీటర్ల మ్యాప్ సిద్ధం చేసి పాదయాత్ర కార్యాచరణ పూర్తిచేశారు. అనంతరం దీనికి ముఖ్య అతిథిగా స్థానిక మాణిక్ ప్రభు సంస్థాన్ పీఠాధిపతి మహారాజ్ను ఆహ్వానించారు.పాదయాత్రకు వచ్చే భక్తులకు ఆహ్వానం పలకడానికి ముందుగా గోధుమగూడా గ్రామస్థులతో చర్చించగా మంచి స్పందన లభించింది. దాంతో చుట్టుపక్కల పాదయాత్ర జరిగే గ్రామాల భక్తులను సంప్రదించి భోజనం, మంచినీరు తదితర సదుపాయాలను ఏర్పాటు చేశారు.ప్రతి సంవత్సరం ధాతల నుండి భారీ స్పందనప్రారంభించిన రెండవ సంవత్సరం నుంచే కార్యక్రమ ఏర్పాట్లు అన్నీ భక్తులు, ధాతల సహకారంతో స్వచ్ఛందంగా జరుగుతున్నాయి. భక్తి, సేవా తత్వం కలగలిసి గిరి ప్రదక్షిణ మరింత వైభవంగా మారుతోంది.ఈసారి భారిగా భక్తులు వచ్చే అవకాశం అనంతగిరి గిరి ప్రదక్షిణకు ఈసారి కూడా భారిగా భక్తులు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.కాగా అనంతగిరి ఆలయ అధికారులు ఈ పాదయాత్రను అధికారికంగా చేపట్టాలని నిర్వాహకులు, భక్తులు కోరుతున్నారని తెలిపారు

# పకడ్బందీగా చిన్ననీటి వనరుల గణన చేపట్టాలి, జిల్లాలో చెరువులు, కుంటల గణనకు వేగం,

## అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి,

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,:చిన్న నీటి వనరుల గణన పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి 7వ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీవో, డీఆర్డీఓ, వ్యవసాయ, నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల గణన ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాలని సూచించారు. రెండు వేల హెక్టార్లలోపు విస్తీర్ణం ఉన్న జలవనరుల గణన మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని తెలిపారు.ఆఫీసర్‌గా తహసీల్దార్, ఎంపీఎస్వో, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్‌వైజర్‌లుగా ఉంటారని, జీపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈవోలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని వివరించారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు మరియు ఇతర జలవనరుల వివరాలను సేకరించడంలో ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్, ఎంపీఎస్వో, నీటి పారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, ఇతర శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను గణనలో పాల్గొనే అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత, పీడీ డిఆర్డిఏ చిన్న ఓబులేష్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ విజయ్‌కుమార్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేప పిల్లలను వదిలిన మంత్రి,

## పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,

## మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :బుధవారం జిల్లాలోని కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ కుమారి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ నిఖిల, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమశిల వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణ నదిలో లక్ష చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ%'%.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని 100 శాతం సబ్సిడీతో అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన చేప పిల్లల పంపిణీ ప్రారంభమైందని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తెలిపారు. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడం, ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. వంద శాతం సబ్సిడీతో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.



జిల్లాలో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. మత్స్యకారులు అలవి వలలను ఉపయోగించరాదని మంత్రి హెచ్చరించారు. అలవి వలలతో చిన్న చేప పిల్లలు పడిపోవడం వలన మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలుగుతోందని, అటువంటి చర్యలకు కఠిన శిక్షలు విధిస్తామని ఆయన స్పష్టం చేశారు. చేప పిల్లల సైజు బాగుండేలా, నాణ్యమైన చేప పిల్లలనే మత్స్యశాఖ అధికారులు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల వద్ద దీపోత్సవం.

- భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.
- గోశాల కమిటీ ప్రధాన కార్యదర్శి బాలాజీ వెంకటేష్.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ లోని సీతారాంపేట కాలనీ గగ్రాని ఫంక్షన్ హాల్ సమీపంలో గల గోశాల వద్ద కమిటీ ఆధ్వర్యంలో, కార్తీక మాసాన్ని ప ు ర స్క రి ం చ ు కొ ని , నే డ ు ( గురువారం)దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందనీ కమిటీ ప్రధాన కార్యదర్శి బాలాజీ వెంకటేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేడు సాయంత్రం 5 గంటలకు పట్టణ ప్రముఖులు, హైందవ సోదరులు, బంధువులు రాజకీయనాయకులు, యువకులు, మహిళా సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ దీపోత్సవంలో పాల్గొనే భక్తులు, ఎలాంటి దీపాలు వత్తులు లాంటివి తీసుకురావద్దని, దీపోత్సవానికి కావాల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కావున పట్టణ ప్రజలు హైందవ బంధువులు మహిళా సంఘాలు ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సోమని పటేల్, విజయ్ కుమార్, లింగదల్లి రవికుమార్, కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి 7 లక్షల విలువగల ఆక్సిజన్ కాన్సెంట్రేట్లు బహూకరణ..

## మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి.



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి అత్యవసర సమయంలో ప్రాణాలు నిలుపుటకు వినియోగించే ఆక్సిజన్ ఉత్పత్తి పరకరాలు హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ ఇండియా 303 క్లబ్ ద్వారా ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు అందజేసిన ఏడు లక్షల విలువగల ఏడు ఆక్సిజన్ కాన్సన్ట్రేట్ లను బహుకరణ చేస్తూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణికి బుధవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యొక్క ఆక్సిజన్ ఉత్పత్తి పరికరాలు ఊపిరితిత్తుల వ్యాధులు, ఛాతి సంబంధిత వ్యాధులు, మరియు అత్యవసర సమయంలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐ .సి. యూ)వార్డ్ మరియు అక్యూట్ మెడికల్ కేర్, క్యాజువాలిటీ వార్డులలో రోగి సేవలకు వినియోగించుటకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిత్యం ఆక్సిజన్ వినియోగం అవసరం ఉందని, దాతలు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేయడం ఎంతో పుణ్యకార్యమని ఆమె అన్నారు. ఆసుపత్రికి అవసరమైన కొన్ని పరికరాలు ఇప్పించుటకు ఈ ప్రాంతంలోని దాతలు ముందుకు రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్, ఆస్పత్రి పరిపాలన విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేక్ అప్ హ్యూమానిటీ ఫౌండేషన్ ద్వారా నవంబర్ 14 రన్ ఫర్ నషాముక్త భారత్



హైదరాబాద్ నవంబర్ 12( లోకల్ గైడ్ ప్రతినిధి) బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14న నగరంలోని సంజీవయ్య పార్కులో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు వేకప్ హ్యూమానిటీ ఫౌండేషన్ ద్వారా రన్ ఫర్ నాశ ముక్తుభారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సంస్థ చైర్మన్ షరీఫ్ తెలిపారు. మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలు కావద్దని ఆయన కోరారు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి రన్ ఫర్ నష ముక్తి భారత్ పేరు మీదుగా విద్యార్థులకు, యువతకి, అందరికీ అవగాహన కోసం ఈ రన్ను నిర్వహిస్తున్నామని తెలిపారు .ఈ సందర్భంగా ఇస్తా కార్ మాట్లాడుతూ మత్తు వల్ల ప్రమాదాలు బాగా ఎక్కువ అవుతున్నాయని చాలా మంది చనిపోతున్నారని ప్రజలకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనారిటీస్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పాల్గొంటున్నారని తెలియజేశారు వీరితో పాటు మరికొందరు మంత్రులు ,నాయకులు ,స్థానిక లీడర్లు పాల్గొంటారని తెలిపారు .వీరి సంస్థ ద్వారా మొదటిగా ఢిల్లీలో ఒక కార్యక్రమం నిర్వహించారు ఇలాగే అదేవిధంగా హైదరాబాదులో కూడా రెండోసారి నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ముదిస జుహా, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ వాసే ,ప్రెసిడెంట్ సయ్యద్ నూర్, చైర్మన్ ఇష్తా కార్ షరీఫ్ ,లలిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుంది...

### ప్రతి ఒక్కరికి ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

### కార్మిక,మైనింగ్ శాఖల మంత్రి గడ్డం వివేక్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని,ప్రతి ఒక్కరికి ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని కార్మిక మైనింగ్ శాఖల మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ అన్నారు. భీమారం మండలంలోని గొల్లవాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో మంత్రి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు,వాగులు,గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి మనిషికి ప్రోటీన్ కావాలంటే చేపలు తినాలి అందులో న్యూట్రిషన్ ఉంటుందని,గొల్లవాగు ప్రాజెక్టును తన తండ్రి కాక వెంకటస్వామి కట్టించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థికే ఓట్లు వేశారని అన్నారు. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భీమారంలో సొసైటీ కోసం భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్ళి,ఫిష్ మార్కెట్ కావాలని,విద్యుత్ లైన్స్ కావాలని అడిగారు. అదేవిధంగా చెరువు పూడిక తీత తీయించి,చెరువులో చెట్లు తొలగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే నియోజకవర్గంలోని మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కళాశాల నూతన భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించారు. 2కోట్ల 55లక్షల సమగ్ర శిక్ష నిధులతో నూతన భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధిపై దృష్టిసారించి ఉన్నత విద్యను అందిస్తుందని మంత్రి తెలిపారు.



# కమ్మ సంఘాల సమైక్య తెలంగాణ 60 సంఘాల తరఫున



(లోకల్ గైడ్)బుధవారం నాడు సోమజిగూడ ప్రెస్క్లబ్ లో సమైక్య అధ్యక్షులు బోర్డు రవిశంకర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కమ్యూనిటీకి అండగా నిలిచారని, మాకు సపోర్టు ఉండటం ఉండడం వల్ల భవిష్యత్తులో కమ్యూనిటీ మెంబర్లకు మేలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ప్రభుత్వ కార్యక్రమాలకు సపోర్టుగా ఉంటామని మాట ఇచ్చిన కారణంగా కమ్యూనిటీ ఇంట్రెస్ట్ దృష్టిలో పెట్టుకొని కమ్మ సంఘాల ప్రతినిధులకు అందరం కలిసికట్టుగా ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మా సంఘాలన్నీ కలిసి నవీన్ యాదవ్ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయడం జరిగిందని చెప్పారు మాకు అండగా నిలిచిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పిసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ఇతర కాంగ్రెస్ నాయకులు పోచారంతో గడప గడపకు తిరిగి ఓటేయమని అడగడం తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్మ సంఘం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వివిధ కమ్మ సంఘాల ప్రతినిధులు గంగవరపు రామకృష్ణ ప్రసాద్ కృష్ణ ప్రసాద్ సుబ్బారావు బొబ్బ రంగారావు వేమూరి వెంకటేశ్వరరావు ఎల్కవర్తి రామకృష్ణ ఇరుకులపాటి నరసింహారావు ఎలమంచిలి ఉదయ కిరణ్, పచ్చగా నరేంద్ర మద్దూరి తులసి వాసిరెడ్డి శ్వేత తదితరులు పాల్గొన్నారు




# రైతుల పట్ల శాపంగా మారిన లైన్మెన్!

- డీడీలు కట్టినప్పటికీ ఓవర్సీ పేరుతో చెలగాటం.
- 11 నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు.
- ఇప్పటికే డీడీలు చెల్లించామంటూ రైతుల వెల్లడి.



SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
TANDOOR CSC
ACKNOWLEDGEMENT

Received With Thanks, Application From Smt/Sri SHAIK SALEEM SAB 9885693125 against New Service Connection

Reg. No. & Date : NR159254272281/01-FEB-2025 12:58:23 | PR Number : 15902058891

| | | | |
|---|---|---|---|
| Name and Mob.No | SHAIK SALEEM SAB 9885693125 | Category | AGRICULTURAL |
| S/o. or W/o. | SHAIK NADEEM SAB | Scheme | |
| Address | SY.NO.50/12 ,DOMESTIC SC.NO.L007-245,PASHAPUR (V),PEDDEMUL (M) | Section Name | PEDDEMUL |
| Load | 5 HP | Phase | 3 |
| Amt. To be paid | 4950 | Amount Paid | 4950 |

DD Details

| PR No. | Pay Mode | Amount | DD Number | DD Date | Bank Name | PR Date |
|---|---|---|---|---|---|---|
| 15925946389[illegible] | net | 4950 | 2521820823 | 01-FEB-2025 | OTHERS | 01-FEB-2025 |

"Your application for New Service Connection will be rejected within 30days from the date of registration and 90 days in case of Panel Boards if
i) You do not make the required payments
ii) You do not come forward to take supply
iii) Any arrears pending
iv) Any title dispute existing"

*Total Amount is subject to change based on GST.
Note:- Your transaction with TGSPDCL will not be entitled for Input Tax Credit if GSTIN No. is not furnished and any correction for GSTIN will not be allowed.
In case of any queries please mail to customerservice@tgsouthernpower.org

Authorised Seal:

లోకల్ గైడ్/ తాండూర్:రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ రైతుల పట్ల శాపంగా మారిన ఓ లైన్మెన్.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్దేముల్ మండల పరిధిలోని ఆడికచర్ల, ఆడికచర్ల తాండకు చెందిన షేక్ సలీం సాబ్, మున్ను మియా, హేమి బాయ్, కిషన్ నాయక్, హైమద్, యూసఫ్ మియా, రసిదబి, జోగు లక్ష్మప్ప, రామ్ శెట్టి, పర్శనాయక్, సలీమా బి, అనే 11 మంది రైతులు ఈ సంవత్సరం 2025 ఫిబ్రవరి నెలలో విద్యుత్ సరఫరా కోసం డీడీలు కట్టమని ఒక్కో రైతు రూ.7 వేల చొప్పున మొత్తం రూ .77 వేలను లైన్మెన్ సురేష్ కు చెల్లించారు. సుమారు 11 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి విద్యుత్ కలెక్షన్ ఇవ్వకపోగా, ఇంకా అదనంగా ఓవర్సీ అంటూ రూ.36 వేలు కట్టాలంటూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రూ.36 వేలు కట్టకపోతే మీకు స్తంభాలు రావు అంటూ రైతులతో చెలగాటమాడుతున్నాడని బాధితులు నదీం, యూసఫ్ మియా, లక్ష్మప్ప, రామ్ శెట్టి పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నానా తంటాలు పడి పదకొండు మంది రైతుల దగ్గర రూ.77 వేలు పోగు చేసి డీడీలు కట్టమని లైన్మెన్ సురేష్ చేతికి అందజేశాము. అయితే విద్యుత్ కనెక్షన్ ఎప్పుడు ఇస్తారు అని లైన్మెన్ సురేష్ ను అడిగితే ఇంకా రూ.36 వేలు కట్టాలంటూ, అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలంటే కాంట్రాక్టర్ కు కమిషన్లు ఇవ్వాలి. లేదంటే స్తంభాలు రావు అంటూ తేల్చి చెప్పారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి మండల విద్యుత్ అధికారి దృష్టికి తీసుకెళ్దామంటే ఎప్పుడు అందుబాటులో ఉండడు. కనీసం ఫోన్ ద్వారా నన్న సమస్యను తెలియజేద్దామంటే ఫోన్ కాల్స్ కూడా లిఫ్ట్ చేయడు అని అడిగిచెర్ల గ్రామానికి చెందిన 11 మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మాకు విద్యుత్ స్తంభాలతో పాటు వైరు సప్లై ఇవ్వాలంటూ అధికారులను డిమాండ్ చేశారు. లేదంటే విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

### నాణ్యతతో రాజీపడేది లేదు,తేడా వచ్చిన ఉపేక్షించేది లేదు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... వెల్లడి.



జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుదవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్పార్లమెంటు సభ్యులు పోరిక



బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు కుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలిసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం లో కోనసాగుతున్న అభివృద్ధి పనుల, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షెడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగాజంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వదశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

### అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం

చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. లిరాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం,ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

# గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు సదరం / యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ.... అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్

పెద్దపల్లి, నవంబర్ -12: (లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లాలో ప్రతినెల సదరం/యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ రామగుండం,గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు పారదర్శకముగా నిర్వహించడం జరుగుతుందని అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/ యూ.డి.ఐ.డి. క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని,పెద్దపల్లి జిల్లాలో నవంబర్-2025 నెలకు సంబందించి, తేది:12 నవంబర్24 నవంబర్ రోజులలో శారీరక వికలాంగులకు, 17 నవంబర్ మానసిక వికలాంగులకు, 28 నవంబర్ చెవిటి వారికి, 29నవంబర్ న కళ్ళు మరియు దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహించబడుతుందనిపెద్దపల్లి జిల్లాలో కొత్తగా వికలత్వం సంబందించి మీ సివా నందు సదరం/ యూ.డి.ఐ.డి. నమోదు చేసుకున్న, రెన్యూవల్ గురించి నమోదు చేసుకున్న వారు, మీకు 'ఏ' తేదిన రమ్మని సమాచారము,ఫోన్ వచ్చిన వారు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకు మీ వికలత్వమునకు సంబందించిన పూర్తి సమాచారంతో క్యాంపునకు హాజరు కావలని, క్యాంపునకు హాజరు అయిన తదుపరి సంబందిత ధృవీకరణ సర్టిఫికెట్ (యూ.డి.ఐ.డి.) కార్డు మీ ఇంటి అడ్రస్ వివరములకు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు ఎవరైన మధ్యవర్తులు,హాస్పిటల్ సిబ్బంది,ఇతర సిబ్బంది, మిమ్ములను డబ్బులు, ఇతర ఏ విధముగానైనా ప్రలోభాలకు గురి చేసి సర్టిఫికెట్ వచ్చేల చేస్తామని మిమ్ములను సంప్రదిస్తారో అట్టి వారి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి రూమ్: నెంబర్. 201 నందు వారి వివరాలు అందించగలరని అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గురుకుల పరిసరాలను పరిశుభ్రం చేయాలి........జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మంథని గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మంథని, నవంబర్-12:(లోకల్ గైడ్) గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లోని గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హాస్టల్ లో అందించే భోజనం నాణ్యత పెంచాలని , విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్ష లలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ముఖ్యమైన పాఠ్యాంశాలను రివిజన్ చేయించాలని కలెక్టర్ సూచించారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసం కేసులో మరో నిందితుడి అరెస్ట్...

### సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సైబర్ మూసాల పట్ల ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా తెలియని లింకులు,మెసేజ్లు,ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంకు వివరాలు తెలియజేయవద్దని కొమురం భీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. టెలిగ్రాం లింక్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి ఓ సైబర్ మోసగాడు జూన్ 4న ఓ వ్యక్తి బ్యాంక్ ఖాతా నుండి1లక్ష 66వేల 267రూపాయలు మోసం చేసినట్లు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్,డి-ఫోర్ సి బృందం,సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు చేపట్టి,బాధితుడి బ్యాంక్ ఖాతా నుండి మోసపోయిన మొత్తంలో సుమారు 60వేల రూపాయలు హోల్డ్ చేసి,మోసపోయిన డబ్బులు ఏ ఏ ఖాతాల్లో జమయ్యాయో గుర్తించినట్లు తెలిపారు. గత నెల 26న గుజరాత్ రాష్ట్రానికి చెందిన పంకజ్ లాలాజీ భాయ్ కనాని,శైలేష్ సల్లు బాయ్ మవోజీ భాయ్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. విచారణలో శైలేష్ ఇచ్చిన సమాచారంతో ఈ మోసంలో 3వ నిందితుడు మిథుల్ భాయ్ఏకాలుభాయ్ అనే విద్యార్థి గుజరాత్ రాష్ట్రం అనిగుర్తించారు. ఆసిఫాబాద్ పోలీసులు గుజరాత్ రాష్ట్రంలోని భావ్నగర్ జిల్లా,పాలితన తాలూకా,కాకారియా గ్రామానికి వెళ్లి మిథుల్ భాయ్ ను పట్టుకుని,స్థానిక కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా ఆసిఫాబాద్కు తీసుకువచ్చి12న నిందితుడిని అధికారికంగా అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. ప్రజలు సోషల్ మీడియా లేదా వాట్సాప్ లింకులు ద్వారా వచ్చే ఆఫర్లను నమ్మి క్లిక్ చేయకూడదని,ఎలాంటి లింకులు నమ్మదగినవో నిర్ధారించుకుని మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. సైబర్ మోసాలు ఎదురైన వెంటనే1930హెల్ప్లైన్ నంబర్, లో ఫిర్యాదు చేయాలని,అదేవిధంగా సమీప పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా తెలియని లింకులు,మెసేజ్లు,ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంకు వివరాలు పంచుకోవద్దనీ,సైబర్ మోసగాళ్లను గుర్తించి చట్టం ముందు నిలబెట్టడం మా బాధ్యతఅని తెలిపారు. నిందితులను సకాలంలో అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఏదిర గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన

### బిజెపి జిల్లెడ్ చౌదరి గూడ మండల అధ్యక్షులు ఏదిర రాజు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )చౌదరి గూడ మండలం ఏదిర గ్రామంలో పాలమూరు ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో బిజెపి మండల అధ్యక్షులు ఏదిర రాజు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగాలని విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మురళి, తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

-పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా కవి అందెశ్రీకి ఘన నివాళి



పెద్దపల్లి ప్రెస్ క్లబ్, నవంబర్ 12:(లోకల్ గైడ్)ప్రజా కవిగా కీర్తి అందుకున్న అందె శ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటు. బుధవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు అందె శ్రీ కి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో అందె శ్రీ కీలక పాత్ర పోషించదన్నారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జయ జయ హే తెలంగాణ గేయ రూపంలో రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. నివాళులు అర్పిస్తూ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి అరెల్లి మల్లేష్, కాల్వ రమేష్, లైశెట్టి రాజు, రాజమల్లు, సుధాకర్ గౌడ్, వంశీ కృష్ణ, నాగపూరి తిరుపతి, తోట సతీష్, అనకట్ల ప్రసా ద్, మాచర్ల వంశీ, అడ్డగుంట రాజేందర్,మారుపాక అంజి, మేకల సంతోష్, నాగిశెట్టి శ్రీనివాస్, కత్తర్ల తిరుపతి, ఉమేష్, సాబీర్ పాషా, ఆర్.తిరుపతి, జీ.సాయి వంశీ, షెకిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ముందుగానే ఆకాంక్షిస్తూ విజయోత్సవ సభను కమ్మ సమైక్య సంఘాల వారు ప్రెస్ క్లబ్ లో నిర్వహణ

హైదరాబాద్ నవంబర్ 12:(లోకల్ గైడ్ ప్రతినిధి) బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్క్లబ్లో కమ్మ



సంఘాల సమైక్య తెలంగాణ 60 సంఘాల తరపున అధ్యక్షులు బోర్డు రవిశంకర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది .ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కమ్యూనిటీకి అండగా నిలిచారని, మాకు సపోర్టు ఉండడం వల్ల భవిష్యత్తులో కమ్యూనిటీ మెంబర్లకు మేలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ,ప్రభుత్వ కార్యక్రమాలకు సపోర్టుగా ఉంటామని మాట ఇచ్చిన కారణంగా కమ్యూనిటీ సభ్యులందరము దృష్టిలో పెట్టుకొని కమ్మ సంఘాల ప్రతినిధులము అందరం కలిసికట్టుగా ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మా సంఘాలన్నీ కలిసి నవీన్ యాదవ్ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయడం జరిగిందని చెప్పారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కచ్చితంగా విజయం నవీన్ వైపే ఉందని తమ వంతు బాధ్యతగా ముందే విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని తెలియజేశారు .మాకు అండగా నిలిచిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు, పిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ,ఇతర కాంగ్రెస్ నాయకులు ప్రచారంతో గడప గడపకు తిరిగి ఓటేయమని అడగడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్మ సంఘం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వివిధ కమ్మ సంఘాల ప్రతినిధులు వాసిరెడ్డి శ్వేత, గంగవరపు రామకృష్ణ ప్రసాద్, కృష్ణ ప్రసాద్,సుబ్బారావు ,బొబ్బ రంగారావు, వేమూరి వెంకటేశ్వరరావు,ఎల్కవర్తి రామకృష్ణ, ఇరుకులపాటి నరసింహారావు,ఎలమంచిలి ఉదయ కిరణ్, పచ్చగా నరేంద్ర,మద్దూరి తులసి తదితరులు పాల్గొన్నారు




## స్వామివారి సన్నిధిలో విఠల్ నాయక్ దంపతులు.

- తాండూర్ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటూ.

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.



లోకల్ గైడ్/తాండూర్: శ్రీశైలంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామికి తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.కార్తిక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కోటి వత్తులతో దీపాలను వెలిగించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ.. కార్తీక మాసంలో మల్లన్న స్వామిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. కాగా తాండూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు సమృద్ధిగా పండి రైతు కళ్లలో ఆనందం చూడాలని కోటివత్తుల దీపాలు వెలిగించామని తెలిపారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై నిరంతరం ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కోకట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిష్టమ్మ, కేతావత్ రుక్కిబాయి ,రాజు, కుమారి మీనాక్షి బాయ్ తదితరులు ఉన్నారు.

## అక్రమార్కులకే మంత్రి అండదండలా...... జెండా మోసిన వాళ్లను పట్టించుకోని మంత్రి...

కబ్జాదారులను పక్కన పెట్టుకొని తిరుగుతున్న మంత్రి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గతంలో నియోజకవర్గంలో ఎలాంటి అక్రమాలకు తావివ్వమని పేర్కొన్న మంత్రి గడ్డం వివేక్ ఆయన ముఖ్య అనుచరుడు గొడిశెల బాపురెడ్డి చెరువును కబ్జా చేసి పత్తిమిల్లు నిర్మిస్తే ఆ పత్తి మిల్లులో బుధవారం మంత్రి పత్తి కొనుగోలు ప్రారంభించడం పలు అనుమానాలకు తావిస్తోందని పలు బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ఆరోపించారు. అక్రమాలను ఉపేక్షించబోమని పేర్కొని,పార్టీ గెలుపులో భాగమై పార్టీ జెండా మోసిన కార్యకర్తలను పక్కన పెట్టి మంత్రి అక్రమార్కులకే నియోజకవర్గంలో పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు.గతంలో శనిగ గుంట మత్తడి పేల్చివేత కేసులో మూలకారకులను వదిలేసి అమాయకులను జైలు పాలు చేసింద్రు అని,మళ్ళీ ఇప్పుడు మరో చెరువును కబ్జా చేసి పత్తి మిల్లును నిర్మిస్తే ఆ అక్రమార్కులకు మంత్రి కొమ్ముకాస్తున్నాడని అన్నారు.ఇప్పటికైనా మంత్రి తన తీరు మార్చుకొని చెరువులు కబ్జా చేసిన బాపురెడ్డిపై చర్యలు తీసుకొని పత్తి మిల్లును కూల్చివేసి చెరువు భూములను కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకొని తన నిజాయితీని నిరూపించుకోవాలని చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు.

## జర్నలిస్టుల స్వేచ్చను హరిస్తే సహించం

షాద్ నగర్ సీనియర్

జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్ కు సన్మానం..



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జర్నలిస్టుల స్వేచ్ఛను హరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీనియర్ జర్నలిస్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం శంకర్పల్లి వద్ద జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పదవిని ప్రకటించిన అనంతరం ఆయనకు సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం సమాజ సేవలో నిమగ్నమై ఉంటారని, ఈ క్రమంలో వారిపై దాడులు, దౌర్జన్యాలు సర్వ సాధారణంగా మారాయని అన్నారు. ఇకపై భవిష్యత్తులో వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. రమేష్ కుమార్ లాంటి సీనియర్ జర్నలిస్టులు వర్తమాన జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచి సమాజంపై ఎలా పోరాడాలో నేర్పించాలని ఈ సందర్భంగా సంఘాల నాయకులు స్పష్టం చేశారు..

## షాద్నగర్ నియోజకవర్గం బీసీ సేన సమావేశం

నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నిన్న జరిగిన పరిణామలతో బీసీ సేన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అధ్యర్యంలో ఈ రోజు బీసీ సేన సంఘం అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశం లో కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ బీసీ సేన సంఘం భవిష్యత్ కార్యాచరణ,నియమ నిబంధనలు తదితర అంశాలపై చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చౌదర్ గూడ మండలం బీసీ సేన మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ విమర్శలు చేసిన సందర్భంగా సంఘంసభ్యులు మందలిస్తే వారిపై చర్యలు తీసుకోవడం ఎంతవరకు కరెక్ట్?, ఒక మహిళా అధ్యక్షురాలు అయి ఉండి స్థాయి ని మించి మాట్లాడొద్దని తెలిపినందుకు



చర్యలా? వెంటనే బహిరంగంగా ఎమ్మెల్యే కు క్షమాపణ చెప్పాలి.బీసీ సేన సంఘం సభ్యులతో చర్చించకుండా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బర్కా కృష్ణ సంఘం సభ్యులపై చర్యలు తీసుకోవడం సరైంది కాదని అందర్నీ కలుపుకొని పోయి బీసీ లను చైతన్యవంతులను చేసి వారిని ఏకతాటిపై తేవాల్సింది పోయి చిన్న చిన్న అంశాలపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని అన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,జమాల్పూర్ చందూలాల్, రఘు, నరేందర్, బాస వరలక్ష్మి,నియోజకవర్గ యువజన అధ్యక్షుల పాలాది శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్, ఉద్యమ కారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల వెంకటేష్ మరియు జిల్లా రిపోర్టర్ జివ్వ సుధాకర్, నియోజకవర్గ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డమీద రమేష్,నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, వేలూరి వసంత, మమత,ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి,ఫరూక్నగర్ బుజ్జమ్మ, సింధూర, అనిత, సరస్వతి, మీడియా ఇన్చార్జ్ నరసింహులు, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు దంతాల సంరక్షణే శ్రీరామరక్ష

– దంత వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి



వరంగల్ (లోకల్ గైడ్ ): వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వర్ధన్నపేట ప్రభుత్వం ఏరియా ఆసుపత్రి దంత వైద్యుడు ( డెంటల్ సర్జన్ ) డాక్టర్ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలు దంతాల సంరక్షణకు దంత వైద్యుల సూచనల మేరకు అవగాహనతో ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. నోటి ఆరోగ్యం,శారీరక ఆరోగ్యానికి సూచిక అని తెలిపారు. చిన్నపిల్లల్లో పాల దంతాలు, శాశ్వత దంతాల వ్యత్యాసాల వల్ల ఎగుడు దిగుడు వస్తాయని ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యులను సంప్రదించాలని పిల్లలకు సూచించారు. చిన్న పిల్లలు పెద్దలు వాడే పెద్ద బ్రష్షులను గాని, పెద్దలు వాడే పేస్టులను కానీ, ఇటుక పొడి వంటి వాటిని ఉపయోగించరాదని చిన్నపిల్లలు చిన్న సైజు బ్రష్షులను మాత్రమే వాడాలని పిల్లలు జనరల్ లేదా ప్రత్యేకమైన పేస్టులు మాత్రమే వాడాలని సూచించారు. పిల్లలకు దంత సమస్యలు ఏర్పడితే ప్రాథమిక దశలోనే ట్రీట్మెంట్ చేయించుకోవాలని లేకపోతే దంతాలను మార్చుకోవాల్సివస్తే పర్మనెంట్ దంతాలు మళ్ళీ రావని వాటి స్థానంలో కృత్రిమ దంతాలు మాత్రమే అమర్చుకొని అవకాశం ఉంటుందని అన్నారు. చిన్నపిల్లలు దంతాల సంరక్షణ పాటించకుంటే వంకర టింకర ఎత్తు దంతాలు ఉండి ముఖ సౌందర్యం మారే అవకాశాలు ఉంటాయని అన్నారు. పిల్లలలో దవడ హెచ్చుతగ్గులకు చిన్నప్పుడే దంత వైద్యుల సహాయం తీసుకోకుంటే పెద్ద పెరిగిన తర్వాత సర్జరీలకు దారి తీసే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. చిన్నపిల్లలు ఐదు నిమిషాలలో అన్ని దంతాలను బ్రష్ చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లోని 240 మంది విద్యార్థినిలకు దంత పరీక్షలు నిర్వహించగా అందులోని 30 మంది విద్యార్థినిలకు తప్పనిసరిగా ట్రీట్మెంట్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కరుణ శ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

– జర్పుల సింధుకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కూసుమంచి: లోకల్ గైడ్ :కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన



చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు

## కర్ణంకుంట తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గిరిజనులతో కలిసి నృత్యం చేసిన ఎమ్మెల్యే శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ నియోజక వర్గం ఫరూక్ నగర్ మండలం పుచ్చర్లకుంట తాండ పరిధిలోని కరణం కుంట తండా గ్రామానికి చెందిన ఓ గిరిజన జంటకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఈ ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ ఇంటి గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కూతురు శిరీష తీవ్ర భావోద్వేగానికి



లోనయ్యారు. తమ అమ్మా నాన్నకు ఒక ఇల్లు ఉంటే చాలు అని కలగన్నామని, ఆ కలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూర్తి చేశారని, దీనికి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆమె కన్నీటి పర్యంతమై తన కృతజ్ఞత తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం ఉన్నది పేదవాళ్లకోసమేనని, వారికి సేవ చేయడం తమ ముందున్న బాధ్యత అని వివరించారు. అంతేకాకుండా బాలికతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో నృత్యం చేసి ఆయన అలరించారు. అనంతరం లబ్ధిదారులు కవిత, మోహన్ దంపతులతో కలిసి ఆయన సన్నబియ్యంతో భోజనం చేశారు. నిరుపేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం, ఇలాంటి మంచి కార్యక్రమంలో తాను భాగస్వామిని కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు..

## నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు

పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా-ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండానవంబర్ 21 న

తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు,ప్రపంచ ముత్యకారుల దినోత్సవం



హైదరాబాద్ నవంబర్ 12: ( లోకల్ గైడ్ ప్రతినిధి) బుధవారం నాడు సోమాజిగూడ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంఘం వారు అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు . ఈ మీడియా సమావేశంలో అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిర్వహిస్తున్నామని, ప్రపంచ మస్తకారుల దినోత్సవం సందర్భంగా ఈ వేడుకలను పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా- ముదిరాజ్ ఆత్మగౌరవం అజెండాగా ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రాలలో,రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయాలని మరియు ర్యాలీలు సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగాలని అందరికీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలకు బ్రోచర్ రిలీజ్ చేయడం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వానికి ఈ విధంగా తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్ బీసీలకు ఇవ్వాలి అందులో విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలి పెరిగే జనాభాలో ముదిరాజులకు మా జనాభాకు తగ్గట్టు మా వాటా ఇవ్వవలసిందిగా కోరుతున్నామని ,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలు 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించాలని ,జీవో 15 తేదీ 19-2-2009 ముదిరాజ్, ముదిరాజ్ తెలుగొల్ల బిసి-డి నుండి బీసీ-ఏ కి పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బిసి లో కలిపి జీవో విడుదల చేయాలని , సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ఎల్పీ లెవెన్ టెన్ 2022 ఈ సమస్యను రాష్ట్ర కమిషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేయాలని ముదిరాజుల కోసం రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు అని దానికి 50 కోట్లు మాత్రమే కేటాయించారని దీని బడ్జెట్ని 1000 కోట్లుగా పెంచాలని వాళ్ళు అభ్యర్థించారు . తెలంగాణ ముత్య



అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య మత్స్య కోపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలకమండలి నిర్మించాలని గ్రామ మరియు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, తెలంగాణ మత్స్య శాఖ శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని వారికి భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని కోరుతున్నాం.గౌడ కులస్తులకు మరియు నేతన్నలకు 50 సంవత్సరాలుకి ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను మస్యకారులకు కూడా 50 సంవత్సరాలకే ఉద్దీపం వృద్ధాప్య పింఛన్లని ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పిట్టల వెంకట నర్సు, రాష్ట్ర సెక్రటరీలు జనరల్ సెక్రటరీలు ప్రధాన కార్యదర్శులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

## ప్రసవాల నిర్వహణలో నల్లగొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి రాష్ట్రంలో ఉన్న ముందంజలో ఉంది.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇప్పటివరకు ధృవపత్రాలు రాని వారికి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని, సదరం ధ్రువ పత్రాల ఆధారంగా పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆస్పత్రిలో లేవని , ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్డ్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని,ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని,అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో ,ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక మహా సమ్మేళనం కార్తీక మహోత్సవం

## నంబర్ 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజులపాటు



హైదరాబాదులో(లోకల్ గైడ్) ఒక వేదికపై హోమాలు వ్రతాలు అభిషేకాలు ఉచిత ప్రవేశం కల్పించినట్లు నిర్వాహకులు పాండురంగారావు, సంధ్యారాణి చెప్పారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సమ్మేళనానికి భాగ్యనగరం వేదిక గానుండని ఐబిన్ వన్ ఆధ్వర్యంలో కార్తీక మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుందని చెప్పారు అమీర్పేటలోని ధ రమ్ కరమ్ రోడ్లో లోని ఎం సీ హెచ్ గ్రౌండ్ లో నవంబర్ 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజులపాటు వీటన్నిటిని జరుపన ఉందని భక్తులు ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదని పూర్తిగా ఉచితంగా వాటికి హాజరు కావచ్చునని వారు పేర్కొన్నారు కార్తీక మహోత్సవం గొప్ప కార్యక్రమం వారు తెలిపారు ఇన్ని రకాల పూజలు హోమాలు వ్రతాలు పారాయణాలు ఒకే వేదికపై నిర్వహించడం వల్ల సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులను ప్రజలను కోరారు వివరాల కోసం 8340974747 నెంబర్లు సంప్రదించాలని కోరారు




## జిల్లా స్థాయి కోకో క్రీడల్లో మిడ్జిల్ మండలం విద్యార్థుల ప్రతిభ

మిడ్జిల్ నవంబర్ 12 (లోకల్ గైడ్):జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి కోకో క్రీడల్లో మిడ్జిల్ మండలం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి నుంచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు కే. సింధుజ, బి. మీనాక్షి సీనియర్ విభాగంలో అక్షయ ఎంపికయ్యారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి సరస్వతి హై స్కూల్ ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులు కృష్ణకుమార్, పీడీ రాజశేఖర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జాతీయ సమైక్యత దేశభక్తుని పెంపొందించడం ప్రత్యేకించి జాతిని ఈకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది.

### ఎంపీ రాజ్యసభ సభ్యులు కే శ్రీ దేవ్ సిన్హా జ్వాల.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి కోకో క్రీడల్లో మిడ్జిల్ మండలం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి నుంచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు కే. సింధుజ, బి. మీనాక్షి సీనియర్ విభాగంలో అక్షయ ఎంపికయ్యారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి సరస్వతి హై స్కూల్ ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులు కృష్ణకుమార్, పీడీ రాజశేఖర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జాతీయ సమైక్యత దేశభక్తుని పెంపొందించడం ప్రత్యేకించి జాతిని ఈకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది.

### ఎంపీ రాజ్యసభ సభ్యులు కే శ్రీ దేవ్ సిన్హా జ్వాల.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది ఎంపీ, రాజ్యసభ సభ్యులు కేశ్రీ దేవ్ సిన్హా జ్వాల అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్. జి .కళాశాల



మైదానంలోఏర్పాటు చేసిన “సర్దార్ ఏ150 యూనిట్ మార్చ్” ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం, యువత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన అధికారులు, విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణం చేశారు.ఈ యూనిట్ మార్చ్ నాగార్జున డిగ్రీ కళాశాల నుండి బయలుదేరి గడియారం సెంటర్, ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు కోనసాగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్. ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి.ఎస్.పి శివరాం రెడ్డి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి అక్బర్ అలీ, మై భారత్ స్టేట్ సభ్యులు అనుస్మాన్, ప్రసాద్ దాస్ , యూత్ కో-ఆర్డినేటర్ రాజేష్,సాయి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## నిర్లక్ష్యం నీడన ప్రభుత్వ పాఠశాలలు సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

### నిర్లక్ష్య నికి నిదర్శనం వెలుగోముల పాఠశాల

### మండలాధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



మిడ్జిల్, నవంబర్ 12 (లోకల్ గైడ్):మిడ్జిల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం నిర్లక్ష్యం నీడన కొనసాగుతున్నాయి. స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల నుంచి రోజూ ప్రయాణిస్తూ రావడం వల్ల సమయానికి పాఠశాలలు ప్రారంభం కావడంలేదు. ఉదయపు ప్రార్థన కూడా నిర్వహించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని బుధవారం మిడ్జిల్ మండల పరిధిలోని వెలుగోముల పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు పాఠశాల గేటు ముందు ఉపాధ్యాయుల కోసం ఎదురుచూసే పరిస్థితులు ఎదురయ్యాయి ఉపాధ్యాయుల తీరు పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల సమయపాలనను పర్యవేక్షించాల్సిన మండల విద్యాధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలాధికారి తరచుగా పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేయాలి. కానీ ప్రస్తుతం ఎలాంటి పర్యవేక్షణ లేదు అని గ్రామస్థులు పేర్కొన్నారు.సమయం దొరికినప్పుడు ఏదో ఒక కారణం చెప్పి విధులు మానేస్తున్న ఉపాధ్యాయుల తీరుపై తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మా పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని పాఠశాలల్లో క్రమశిక్షణ నెలకొల్పాలి అని వారు డిమాండ్ చేస్తున్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కిడ్స్ వేర్ దగ్ధం.

### - రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుల ఆవేదన.

### - నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సబ్ కలెక్టర్కు వినతి.



లోకల్ గైడ్/తాండూరు: షార్ట్ సర్క్యూట్ తో ఓ కిడ్స్ వేర్ దద్దమైన ఘటన తాండూర్ పట్టణంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించి బాధితుడు కాజామియా తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని ఓల్డ్ మార్కెట్ సమీపంలో గల "బిస్మా కిడ్స్ వేర్"బట్టల దుకాణం నిర్వహిస్తున్నాను.ఎప్పటిలాగే ఉదయం 10 గంటలకు ఓపెన్ చేసి తిరిగి మళ్లీ రాత్రి 9 గంటలకు బంద్ చేసి వెళ్ళాను. సదన్ గా రాత్రి 11 గంటలకు మా యొక్క షాపు సమీపంలో ఉన్న వ్యక్తి షాప్ లో మంటలు చెలరేగాయి అని సమాచారం అందించారు. అట్టి సమాచారం మేరకు హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని చూడగా షాప్ లో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి.ఈ నేపథ్యంలో ఫైర్ సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వగా, వెంటనే ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే షాప్ లో ఉన్న బట్టలు మొత్తం పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఈ మేరకు బుధవారం తహసిల్దార్ తారా సింగ్ , సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వినతిపత్రం అందజేసినట్లు బాధితులు కాజమీయ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరాజ్ భగవాన్, ఉస్మాన్,తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు రైస్ మిల్లర్లు రాత్రి పగలు పనిచేసే ధాన్యం కొనుగోలు ను సవ్యంగా పూర్తి చేయాలి.

### రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). అధికారులు, రైస్ మిల్లర్లు రాత్రి ,పగలు పనిచేసి ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో






సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలు ,తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున ,అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వచ్చే నెల రోజులపాటు కొనుగోలు కేంద్రాలకు దాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధాన్యం సేకరణను పూర్తిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, మిల్లర్లు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తేమ, తరుగు, తాలు వంటి విషయాలతో రైతులను సతాయించవద్దని ఆయన కోరారు. ఎండలు బాగా వస్తున్నందున రైతులు పగటిపూట ధాన్యాన్ని అరబెట్టుకోవాలని ,సరైన తేమ వచ్చిన వెంటనే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లను,ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు టపాలిన్లను తెప్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు,మిల్లులలో నైట్ షిఫ్టు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని ,రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధాన్యం సేకరణలో రెండవ స్థానం పొందినని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలును సవ్యంగా చేయాల్సిందిగా కోరారు.పత్తి కొనుగోలపై మంత్రి సమీక్షిస్తూ సీసీఐ నిబంధనల సడలింపు కు సంబంధించి ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ,రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు ఉన్నామని, పత్తి కొనుగోలు విషయంలో ఇదివరకే మిల్లర్లతో మాట్లాడటం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈ వానాకాలం లో జిల్లాలో 6,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నదని, నల్గొండ నియోజకవర్గంలో ఎక్కువగా దొడ్డు ధాన్యం వస్తున్నదని, ఇప్పటివరకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్నాయని, తుఫాను వల్ల ధాన్యం సేకరణకు ఇబ్బంది కలిగిందని ,అయినప్పటికీ 40 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సీజన్లో ఒక్కరోజు 36 కోట్లు చెల్లించిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో తుఫాను వల్ల తడిసిన 4600 మె. టన్నుల ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో గోదాం సమస్యను దృష్టిలో ఉంచుకొని పెద్ద వేర్ హౌస్ గోదాం నిర్మాణం అవసరమని, సైలోసిస్టంలో గోదాము ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లర్లు నారాయణ, భద్రం, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ కోట జిల్లాకు ఎక్కువగా ఇప్పించాలని, బకాయి ఉన్న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ బకాయిలను వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ జిల్లాకు బాయిల్డ్ రైస్ కోటా ఎక్కువగా ఇచ్చే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతామని, అదేవిధంగా పత్తి కొనుగోలు విషయమై ఢిల్లీలోని అధికారులతో ఇదివరకే మాట్లాడడం జరిగిందని, బకాయిల విషయంలో ఎఫ్సీఐ అధికారులతో మాట్లాడి ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసిఓ పత్యా నాయక్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బహుజన ఉద్యమాన్నీ బలపరచండి

### జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమంను జయప్రదం చెయ్యండి

### బీ ఎస్ పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ కుమార్




భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :మండల కేంద్రంలో ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమంను త్వరిత్తగతిన పూర్తి చెయ్యాలని అయన మండల నాయకులకు ఆదేశించారు. వేలాది సంవత్సరాలుగా బహుజన సమాజం కనీసం మానవ హక్కులు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెల్లదీస్తున్న ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిబా పూలే నుండి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగాన్ని సాధించుకో గలిగామని ఆయనన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత మైనారిటీలు భారత రాజ్యాంగం వల్ల మాత్రమే లబ్ధి పొందుతున్నారని, నేడు అది ప్రమాదంలో పడిందన్నారు. మనం వెంటనే మేల్కొని మన రాజ్యాంగాన్ని పరి రక్షించు కొన్నట్లయితే ఆ రాజ్యాంగం ద్వారా సాధించుకున్న ప్రజాస్వామ్య హక్కుల్ని కోల్పోయి, మన సమాజం తిరిగి కట్టు బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందని, మన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి, బహుజన సమాజ్ పార్టీ ఒక్కటే ఒంటరి పోరాటం చేస్తూ వస్తుందన్నారు. బహుజనులు అందరూ బిఎస్పీకి సహకరిస్తూ ఈ మహా ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి యూపీ మాజీ ముఖ్యమంత్రి ఇచ్చిన సర్వజన హితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో ముందుకు సాగుతున్న బహుజన సమాజ్ పార్టీ ఉద్యమంలో మనమందరం భాగస్వాములు అవుదామని అన్నారు. దేశవ్యాప్తంగా మాన్యవర్ కాన్సిరాంచే ప్రారంభించబడిన జన కల్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ బ్రహత్తర కార్యక్రమంలో యావత్ ప్రజానీకం భాగస్వాములై ఆర్థిక సహాయాన్ని అందించి బహుజన ఉద్యమాన్ని మరింత బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు, చర్ల మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, కోశాధికారి భాష, కార్యదర్శి పంబి కుమారి, సోషల్ మీడియా ఇంచార్జి చెన్నం పవన్ కుమార్ పాల్గొన్నారు.

## మియాపూర్ చెరువుల పునర్జీవనానికి ఎమ్మెల్యే గాంధీ నేతృత్వంలో మహర్దశ

### -చెరువుల సుందరీకరణ పునరుద్ధరణను ప్రారంభించిన..ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల గుర్నాథమ్ చెరువు సుందరీకరణ, పునరుద్ధరణ పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సంస్థ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పునర్జీవన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభిత వనంలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం, చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి, పరిశ్రమలు, ప్రకృతి, ప్రజలు కలిసి పనిచేస్తే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది అని అన్నారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, మురుగు నీటి కాల్వలు (యుజిడి), చెరువు కట్ట బలోపేతం వంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మియాపూర్ రూపురేఖలు త్వరలోనే మారుతాయి, ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే మా ధ్యేయం అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లేక్‌మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులు జయన్ నాయక్, నిలేష్ సింగ్, ఈసిజి ప్రతినిధులు, ఐటీ సంస్థల సిఎస్ఆర్ సభ్యులు, నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## : సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి....

## సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపు....



/పెద్దపల్లి ,నవంబర్: (లోకల్ గైడ్)కార్మిక, కర్షకుల, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఐ పార్టీ అని, ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. బుధవారం రోజున స్థానిక జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శతాబ్ది ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ భారత గడ్డపై ఏర్పడిందని, భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో బడుగు బలహీన వర్గాల జీవన విధానం మరింత క్లిష్టతరంగా మారిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో మైనార్టీలు, క్రిస్టియన్లకు రక్షణ లేకుండా పోయిందని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడానికి భారతదేశంలో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. కాబట్టి ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలకు పెద్దపెల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగానే కాకుండా 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కల్లపల్లి నవీన్ కుమార్, చంద్రగిరి ఉదయ్, పేర్క సతీష్, మాచర్ల అంజి, తగరం నరేష్, సురేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయికి దూరంగా ఉండాలి డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి

### గంజాయి స్మగ్లర్లు ఉంటే మాకు తెలియజేయండి భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు




భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణ సీఐ నాగరాజు సారధ్యంలో డ్రగ్స్ పై చైతన్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన పోలీసు బృందాల కళా ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఎటువంటి గంజాయి రవాణా జరిగిన పోలీసు వారికి తెలపాలని ఆయన కోరారు. యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని, బ్రతుకుని నరకం చేసుకోవద్దని, ఆయన హితవు పలికారు. యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని, తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్త వహించాలని, వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలన్నారు. విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చని, ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్ఛిన్నం చేసుకున్నారని, మనకు కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని, ఈ కళావేదికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారుల చైతన్య కళా ప్రదర్శనలో పట్టణ పోలీస్ అధికారులు వివిధ కాలనీల మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్, సాక్షి డిజిటల్ న్యూస్, భద్రాచలం రిపోర్టర్ గద్దం సుధాకర్ రావు, ఎమ్మార్పీఎస్ మాజీ సీనియర్ నాయకులు అలవాల రాజా, మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా, శ్రీనివాసరావు, వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లెక్క తేల్చేందుకు గణన ప్రక్రియ చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలోని చిన్ననీటి వనరుల లెక్క తేల్చేందుకు నిర్వహించనున్న గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు దేశవ్యాప్తంగా ఐదేళ్లకోసారి నిర్వహించే 7వ మైనర్ ఇరిగేషన్, రెండవ వాటర్ బాడీస్ సెన్సెస్ జిల్లాలో ఏ విధంగా నిర్వహించాలని అంశంపై జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల గణన ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్లలోపు విస్తీర్ణం ఉన్న జలవనరుల గణన మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని వెల్లడించారు. మొదట ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని గణన పూర్తిచేసిన తర్వాత, తదుపరి గ్రామాల గణనను కొనసాగించా లన్నారు. తహసీల్దార్, ఎంపీడివో, నీటిపారుదల శాఖ ఏఈలు మండల స్థాయిలో పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు ఎన్యూమరేటర్లు గా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలో ఉన్న 202 రెవెన్యూ గ్రామాల్లో చిన్న నీటి వనరుల గణన కోసం అవసరమైతే ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్స్ ను కూడా ఎన్యూమరేటర్లుగా వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు, ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు జిల్లా, మండలాల స్థాయిలో త్వరితగతిన శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. పీపీటి ద్వారా ఎన్యూరేటర్లకు మొబైల్ అప్లికేషన్ గణన ప్రక్రియపై స్పష్టంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. నీటి పారుదల, విద్యుత్, ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను గణన చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా గణన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,సీపీఓ పాపయ్య, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాసులు, భూగర్భ జల వనరుల శాఖ డీడీ మోహన్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ ప్రభాకర్, విద్యుత్ శాఖ డీఈ తిరుపతిరావు, డిప్యూటీ ఎస్ఓ లు హరికృష్ణ, హైమావతి, డిఆర్డిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు.....
### జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్

ఖమ్మం: లోకల్ గైడ్ :12 నవంబర్ 2025 నాటికి 52,260 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు5,134 క్వింటాళ్ల సన్న రకం ధాన్యనాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 2025 సంబంధించి 326 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, నవంబర్ 12 నాటికి 52 వేల 260 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.తల్లాడ, కల్లూరు పరిధిలో 101 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన 5 వేల 134 క్వింటాళ్ల సన్న రకం ధాన్యానికి 500 రూపాయల చొప్పున బోనస్ మొత్తం 25 లక్షల 67 వేలు రైతుల బ్యాంకు ఖాతాలలో మూడు రోజులలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి కావద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను చెల్లిస్తుందని చందన్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మూడో రోజు.. మూడు జిల్లాల అభ్యర్థులకు
### హనుమకొండ జేఎన్ఎస్ లో కొనసాగుతున్న ఆర్మీ రిక్రూట్ మెంట్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో డిడిజి ( స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై,డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో భాగంగా ఆర్మీ పరీక్షలో ఇంతకుముందే ఉత్తీర్ణత సాధించిన మూడు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఆర్మీ అధికారులు ఆర్మీలో ఎంపికకు వివిధ పరీక్షలను బుధవారం నిర్వహించారు.కుమురంభీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు 794 ఆర్మీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులు కాగా జేఎన్ఎస్ లో నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఎంపిక పరీక్షకు 623 హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు జిల్లాలకు చెందిన 623 మంది అభ్యర్థులకు ఆర్మీ అధికారులు రన్నింగ్, ఫిజికల్ ఫిట్ నెస్ పరీక్షలను నిర్వహించి అభ్యర్థుల ఎత్తు, బరువు, ఛాతీ ప్రమాణాలను కొలిచారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో పాల్గొంటున్న అభ్యర్థులు నిర్ణీత సమయంలో పరుగును పూర్తి చేసేందుకు ఉత్సాహంగా పరిగెత్తుతున్నారు. ఆర్మీలో చేరడమే లక్ష్యంగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కాగా మంగళవారం రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులకు బుధవారం మెడికల్ ఎగ్జామ్ నిర్వహించారు.



## ఉదయలక్ష్మి సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయం



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :గుంటూరుకు చెందిన నల్లూరి ఉదయలక్ష్మి సేవలు స్ఫూర్తిదాయకమని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. ఉదయలక్ష్మి భర్త నల్లూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా వారి కుమారులు బాబ్జి, నాగార్జున లు వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడారు. ఉదయలక్ష్మి కుటుంబం మొదటి నుండి సేవాభావం కలిగి ఉండటం హర్షనీయమని పేర్కొన్నారు.1977 లో దివిసీమ ఉప్పెన సందర్భంగా ప్రాణ, ఆస్తినష్టం సంభవించి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్ ఎస్ ఎస్ ద్వారా చర్లలో నల్లూరి సుబ్బారావు - ఉదయలక్ష్మి దంపతులు నిధి సేకరించారని వెల్లడించారు. ఆ నిధి సేకరణలో వచ్చిన నగదుతో దివిసీమలోని దీనదయాలపురం గ్రామంలో ఒక ఇంటిని నిర్మించారని తెలిపారు. ఆ ఇంటిపై చర్ల స్వయం సేవకుల సహకారంతో నిర్మాణం చేపట్టినట్లు పేరు రాసి ఉందని వెల్లడించారు. నాటి విదేశాంగ శాఖ మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఈ నిర్మాణం ప్రారంబోత్సం చేసారన్నారు. ఉదయలక్ష్మి ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అబినందనీయమని అన్నారు. ప్రతి ఏటా కొమరం భీం విద్యార్థి నిలయంకు వితరణ అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారని అన్నారు. నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి తమ పిన్నిగారయిన ఉదయలక్ష్మి ద్వారా వితరణలను అందించడం అబినందనీయని ప్రశంసించారు. విద్యార్థులు ఇటువంటి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగి తమనుతాము తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పట్టుదలతో చదివి జీవితంలో స్థిరపడటం ద్వారా తల్లిదండ్రులతో పాటు గురువుల కలలను సాకారం చేయాలని హితవుపలికారు. కార్యక్రమంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, కొమరం భీం నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, మహిళా ప్రముఖ్ బందా స్వరూప రాణి, కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## గువ్వల. కృష్ణ కి నివాళులు అర్పించిన
### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం:( లోకల్ గైడ్) నవంబర్ 12, ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ 28వ వార్డు కి చెందిన గువ్వల. కృష్ణ (63), అనారోగ్య సమస్యల కారణంగా నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం వరంగల్ క్రాస్ రోడ్ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, హుస్సేన్, రమేష్, స్వామి,రమణ, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ విజయంకోసం కృషి చేసిన
### -కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులకు బండి రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్ పల్లి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించేందుకు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి సమన్వయంగా కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులకు కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నా సూచనల మేరకు వచ్చి పార్టీ విజయంకోసం అహర్నిశలు శ్రమించిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. మీ కష్టానికి, నిబద్ధతకు, పార్టీ పట్ల చూపిన విశ్వాసానికి మన నాయకత్వం గర్వపడుతోంది. కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ లో మీ భాగస్వామ్యం ఎంతో విలువైనది అని పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కేవలం ఒక ప్రాంతానికి సంబంధించినది కాదు, ఇది తెలంగాణ ప్రజాస్వామ్య చైతన్యానికి ప్రతీక, ప్రజల ఆశలు, అభిలాషలను నెరవేర్చే సమర్థ నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే అందించగలదని ఈ ఎన్నికలో మరోసారి రుజువైంది అని బండి రమేష్ అన్నారు. మున్ముందు ఏ ఎన్నికలు వచ్చిన ఇదే ఉత్సాహంతో ఒక కుటుంబంలా కూకట్ పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 16న కమ్మ మహాజన సంఘం వనసమారాధన




ఖమ్మం : లోకల్ గైడ్ : నవంబర్ 12 :ఖమ్మంలో : కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 16న జరగబోయే కార్తీక మాస వనసమారాధన ఈసారి మరింత ఘనంగా, వైభవంగా జరగనుంది. కార్యక్రమం ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. లిచేరుకూరి వారి మామిడి తోటలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము ఈ వివరాలు వెల్లడించారు.వనసమారాధన ప్రధాన లక్ష్యం సమాజంలో బంధుత్వం, ఏకతా భావం, పరస్పర అవగాహన పెంపొందించడంజరుగుతుందన్నారు "ఈ కార్యక్రమం మన సమాజ ఐక్యతకు ప్రతీక. కుటుంబాలు, పిల్లలు, మహిళలు, యువత అంతా కలిసి ఆనందం పంచుకునే వేదికగా వనసమారాధన నిలుస్తోంది," అన్నారు. ఈ ఏడాది వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల కోసం ప్రత్యేక పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలునిర్వహించనున్నారు.అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో పాటు పలు క్రీడా పోటీలు కూడా ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. తెలంగాణ సంస్కృతి, మట్టి వాసన ప్రతిబింబించేలా వేదిక అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించామని వారు తెలిపారు. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, శ్రేయోభిలాషులు, మహిళలు, యువత ఈ వనసమారాధనలో పాల్గొనబోతున్నారని వివరించారు.ఈ మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకుల్ల నీరజ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వంటి పలువురు ప్రజా ప్రతినిధులు, సంఘ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.లి"కమ్మ మహాజన సంఘం కేవలం సామాజిక వేదిక మాత్రమే కాదు, సేవా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను ముందుకు తీసుకెళ్తున్న కుటుంబం. వనసమారాధన మన సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. పిల్లలకు వినోదం, పెద్దలకు ఆధ్యాత్మిక స్ఫూర్తి, మహిళలకు గుర్తింపు కలిగించేలా కార్యక్రమాలు ఉంటాయి," అని కొల్లు రఘు సత్యనారాయణ, చావా రాములు తెలిపారు.మీడియా సహకారం వల్ల సంఘ కార్యకలాపాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయని, ఈ సత్సమాజ కార్యక్రమాన్ని అందరికీ చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో విలువైనదని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సంఘ ప్రతినిధులు తెలిపారు. లినవంబర్ 16న జరగబోయే ఈ వనసమారాధనలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక బంధం ఉట్టిపడేలా కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘ నాయకులు నున్నా మాధవరావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, మందడపు రామకృష్ణ, కొత్తపల్లి నీరజ, వై వి, బత్తిని నాగప్రసాద్, కేతినేని హరీష్, కొల్లి వెంకటేశ్వరరావు, గరికపాటి వెంకట్రావు, రావూరి సైదుబాబు, దిరిశాల వెంకటేశ్వరరావు, నున్నా నవీన్, పోటు శరత్, కమ్మ మహాజన సంఘం సంఘం వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలాకుమారి, కార్యవ ర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి సత్యనారాయణప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్ రావు, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తూ వేరువేరు ప్రదేశాలలో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై కేసులు, రీహాబిలిటేషన్ కు తరలింపు-
### నల్లగొండ డిఎస్పీకే శివరాంరెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్.). తల్లితండ్రుల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లల ప్రవర్తన పట్ల సమాచారం ఇవ్వవచ్చు.నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా ని మాదకద్రవ్య రహిత జిల్లాగాతీర్చి దిద్దాలనే లక్ష్యం తో పని చేయడం జరుగుతుంది.ఈ క్రమంలో నల్గొండ వన్ టౌన్ పరిధిలో గతంలో గంజాయి సేవిస్తున్న వారిని పట్టుబడి చేసి వారి తల్లితండ్రుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగింది. అయినా కూడా తమ దురలవాట్లు మార్చుకోకుండా తల్లితండ్రులను ఇబ్బంది పెట్టేవారి పై డీఎస్పీ శివరాం రెడ్డి ఆదేశానుసారం వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి రెండు బృందాలుగా ఎస్ఐ లు సైదులు, సతీష్ నిఘా పెట్టి వేరు వేరు ప్రదేశాలలో గంజాయి సేవిస్తున్న వారిని పట్టుబడి చేసి కోర్టు కు పంపడం జరిగింది.వారు గౌరవ కోర్టు కు తమను తాము మార్చుకోవడానికి ఒక అవకాశం ఇవ్వాలని కోరుతూ, తల్లితండ్రులు అభ్యర్థించడం తో గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు వారిని డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ కి పంపడం జరిగింది. డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూలి మీ పరిసర ప్రాంతాలలో ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం తెలిసిన, గతంలో గంజాయి కేసుల్లో ఉండి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ కాలనీలో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇస్తే వారిని పట్టుబడి చేసి గంజాయి టెస్ట్ కిట్ ద్వారా పరీక్షలు చేసి, న్యాయ స్థానం ఆదేశాల ప్రకారం వారిని రీహాబిలిటేషన్ సెంటర్ కి పంపడం జరుగుతుంది. తద్వారా వారి లో మార్పు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుంది అని, అలాగే వారు మారడం వలన, వారికి, వారి తల్లి తండ్రులకు, సమాజానికి మంచి జరుగుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బావిలో దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



పెద్దపల్లి నవంబర్ 12 (లోకల్ గైడ్)పెద్దపెల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ వీర్ల స్వరూప సురేందర్ కుమారుడైన విశ్వతేష్ 17 సంవత్సరాలు తల్లిదండ్రులు మందలించారని మన స్థాపనతో పెద్దపెల్లి మున్సిపల్ పరిధిలోని బంధం పల్లి హైవేను అనుకుని ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడు కరీంనగర్ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు మంగళవారం రాత్రి కాలేజీకి వెళ్లనని మొరయించడంతో తల్లిదండ్రులు మందలించారు మనస్థాపానికి గురైన విశ్వతేష్ తల్లిదండ్రులతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు తల్లిదండ్రులు ఎంత వెతికిన కనిపించేసరికి బావి దగ్గర చెప్పులు సెల్ఫోన్ కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు పోలీసులు రిస్క్యూ టీం దాదాపు రెండు గంటలు

## ఉమ్మడి జిల్లాల స్థాయి క్రీడల పోటీల్లో లూర్దు మాత హై స్కూల్ విద్యార్థి అర్హత సాధించాడు నారాయణపురం విద్యార్థి



ఖమ్మం జిల్లా తల్లాడ: లోకల్ గైడ్ : తల్లాడ మండల లూర్దు మాత పాఠశాల విద్యార్థి ఎం చరితేజ్ అండర్ 14 100 మీటర్స్ బాయ్స్ రన్నింగ్ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు అర్హత సాధించారు విద్యార్థి చరితేజ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ప్రసన్న, పి ఈ టి గొల్లమందల చలపతి రావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు లూర్దు మాత హై స్కూల్

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.బిజెపి పార్టీ జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు ఎదిర రాజు.
### ఎదిర గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడ.:విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని బిజెపి పార్టీ జిల్లేడు చౌదరి గూడెం మండల అధ్యక్షుడు ఎదిర రాజు విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మండల పరిధిలోని ఎదిర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గల విద్యార్థులకు వారు పాలమూరు ట్రస్ట్ అదినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఎదిర రాజు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చేందుతున్నదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మారుమూల గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి అందుతున్నాయని తెలిపారు. పాలమూరు ట్రస్టు అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గత పది సంవత్సరాల నుండి మండలంలో ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను చేపడు తున్నారని కొనియాడారు.విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఎదిర రాజు, బిజెపి నాయకులు మురళి, తదితర బిజెపి పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## రావిరాలలో ఘనంగా కార్థిక వన మహెూత్సవ వేడుకలు.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం.:రావిరాల గ్రామంలో కార్తీక పౌర్ణమి వనమహోత్సవాల వేడుకలను గ్రామ మహిళలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు.గ్రామ శివారులో గల ఉసిరి చేట్టుకు పూజలు చేపట్టి అక్కడే కుటుంబ సమేతంగా వంటలు చేసుకుని వనభోజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీకమాసం అత్యంత పవిత్రమైనదని ఈ మాసంలో చేపట్టే కార్యక్రమాలు ఎంతో మేలు చేకురుస్తాయని మహిళల,పెద్ద లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయంకోసం కృషి చేసిన
### -శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన..మిరియాల రాఘవరావు, ప్రీతం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి సమన్వయంగా కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతంలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏంఆర్ఆర్, ఏంపి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నా సూచనల మేరకు వచ్చి పార్టీ విజయంకోసం అహర్నిశలు శ్రమించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. మీ కష్టానికి, నిబద్ధతకు, పార్టీ పట్ల చూపిన విశ్వాసానికి మన నాయకత్వం గర్వపడుతోంది. కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ లో మీ భాగస్వామ్యం ఎంతో విలువైనది అని పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కేవలం ఒక ప్రాంతానికి సంబంధించినది కాదు, ఇది తెలంగాణ ప్రజాస్వామ్య చైతన్యానికి ప్రతీక, ప్రజల ఆశలు, అభిలాషలను నెరవేర్చే సమర్థ నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే అందించగలదని ఈ ఎన్నికలో మరోసారి రుజువైంది అని తెలిపారు. మున్ముందు ఏ ఎన్నికలు వచ్చిన ఇదే ఉత్సాహంతో ఒక కుటుంబంలా శేరిలింగంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంధువులారా కామారెడ్డి కదన రంగానికై కదలి రావాలని బిసి ఆక్రోశ సభకు రావాలని
### జస్టిస్ విశ్వేశ్వరయ్య పిలుపునిచ్చారు



హైదరాబాద్ నవంబర్ 12 : (లోకల్ గైడ్ ప్రతినిధి) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ నేపథ్యంలో బిసిఐఎఫ్ ఏఐబిసిఎఫ్ తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఇతర సంఘాలు కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనకై సాధన సమితి ఈ నెల 13న ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు బిసి రిజర్వేషన్ల చట్టాలకు న్యాయస్థానాల నుంచి రక్షణ కొరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి 9వ షెడ్యూల్ చేర్చాలని ఆయన కోరారు డిక్లేషన్ పేరుతో బీసీ విద్యావంతులు వివిధ బీసీ కుల సంఘాల నాయకులు మేధావులు సంఘీభావంగా ఎస్సీ ఎస్టీ సంఘాలు కూడా రావాలని ఆయన కోరారు రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు మాట్లాడుతూ బీసీల హక్కులను సాధించుకోవాలంటే రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు టిఆర్ఎస్ పార్టీ నలభై శాతం రిజర్వేషన్లు ఎలాంటి వైఖరి ప్రకటించకుండా ముట్టినట్టుగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు మేమెంతో మాకు రిజర్వేషన్ కావాలని ఆయన డిమాండ్ చేశారు వైస్ చైర్మన్ డాక్టర్ విశ్వశారదన్ మహారాజ్ మాట్లాడుతూ బీసీ ఆక్రోశ సభ ఆహ్వాన సంఘం పిలుస్తుందని అన్ని వర్గాల ప్రజలు ఆ క్రోశ సభను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో బాలరాజ్ గౌడ్ హాజరు కాలేకపోయానని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు 130 కులాల బీసీ సమూహం ఒక్కటై రిజర్వేషన్లు అమలు కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు



## కల్వకుర్తిలో అత్య-పత్య క్రీడలు
## ఈనెల 14,15 తేదీలలో క్రీడలు నిర్వహిస్తున్నాం
### అత్య-పత్య రాష్ట్ర కార్యదర్శి ముకేష్



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) కల్వకుర్తిలో అత్య-పత్య క్రీడలను మొట్టమొదటిసారిగా కల్వకుర్తిలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్యదర్శి ముకేష్ తెలిపారు. 9వ అత్య-పత్య ఫెడరేషన్ కప్,రాష్ట్ర అత్య పత్య సంఘం, నాగర్ కర్నూల్ జిల్లా అత్యపత్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ముకేష్ తెలిపారు. కల్వకుర్తిలో మొట్టమొదటిసారిగా గ్రామీణ ప్రాంతాల్లో అత్య-పత్య క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే కల్వకుర్తి ప్రాంతానికి చెందిన అంజయ్య,ప్రసాద్, పరమేష్ ల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14,15 తేదీలలో జరిగే క్రీడలకు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో సూపర్ 8 రాష్ట్రాలు మాత్రమే పాల్గొంటారని అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఉందని తెలిపారు. అత్యపత్య క్రీడలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో బాగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు అంజయ్య ప్రసాద్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
### దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
### కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి), ఆమనగల్లు పట్టణంలోని సింగల్ విండో ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, పిఎసిఎస్ పాలకవర్గంతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రతిరోజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం తూకం వేసిన అనంతరం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు మాటలను రైతులు నమ్మవద్దని ఎమ్మెల్యే సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2369, గా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ రైతుల ఖాతాలో బోనస్ జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకటయ్య, చేగురు వెంకటయ్య, శ్రీ పాల్, సేవ్య నాయక్, ధోల్యా నాయక్, జంగమ్మ ఎనుముల రమేష్, మార్కెట్ కమిటీ సభ్యులు వి శ్రీశైలం, సంపత్ కుమార్, కండె పాండురంగయ్య, అంజయ్య, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్, గుర్రం కేశవులు, కాలే మల్లయ్య, మామయ్య, బాబా, విజయ్, చలి చీమల సతీష్, కిరణ్, అప్పం శ్రీను, రూపం వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ సింగల్ విండో సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజి, పద్మాకర్ రెడ్డి, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోమయ్య మృతదేహానికి నివాళులు
### 25000 ఆర్థిక సహాయం అందజేసిన వెల్దండ సింగల్ విండో ఛైర్మెన్ జూపల్లి భాస్కర్ రావు



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. వెల్దండ సింగల్ విండో ఛైర్మెన్ జూపల్లి భాస్కర్ రావు మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, రంగినేని కమలాకర్ రావు,ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్,చారకొండ మండల్ మాజీ కో ఆప్షన్ షేక్ సలీమ్, గండికోట రాజు, పొతేపల్లి కొండల్ యాదవ్, ప్రసాద్, యూత్ అధ్యక్షుడు జంగిలి యాదవ్, మాజీ ఉప సర్పంచ్ జగపతి, సిరాజ్,ప్రశాంత్ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా సోమయ్య మృతదేహానికి పూలమాలని వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా. 25000. ఆర్థిక సహాయాన్ని సోమయ్య కుటుంబ సభ్యులకి అందజేశారు. సోమయ్య కుటుంబాన్నీ బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జర్నలిస్టును దూషించిన కాంట్రాక్టర్ రామారావుపై చర్యలు తీసుకోవాలని భీమారం జర్నలిస్టులు డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం భీమారం మండలంలోని బూరుగుపల్లి గ్రామం దంపూర్ రోడ్డును పరిశీలించిన జర్నలిస్ట్ లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని, వెంటనే కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని ఎస్ఐ కె శ్వేత కు ఫిర్యాదు చేశారు.పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా మాట్లాడిన ఆయనపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో స్థానిక జర్నలిస్టులు వేముల భగవాన్ దాస్,కలగూర ప్రవీణ్ కుమార్,నరహరి సంపత్ రెడ్డి,మడి పెద్ది సతీష్,తైదల రాజన్న,ఐటి పాముల ప్రవీణ్తదితరులు ఉన్నారు.

## సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించాలి: డీఐఈఓ
### జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లాలోని గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మాడల్ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఆయా కళాశాలల్లో తనిఖీ నిర్వహించి అడ్మీషన్ల ప్రక్రియ, తరగతుల నిర్వహణ, అంతర్గత పరీక్షలు, వార్షిక పరీక్ష ఫీజుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి కేవలం రెండు రోజులే మిగిలి ఉన్నందున 14 వ తేదీ లోగా పరీక్ష ఫీజులు చెల్లించాలని అన్నారు. మధ్యాహ్న వేళలో ఉర్సుగుట్ట బీ.సీ వెల్ఫేర్ జూనియర్ కళాశాల సందర్శించి అధ్యాపకులకు పలు సూచనలు జారీ చేసారు. అడ్మిషన్ పొందిన వారికి ఇంగ్లీష్ ప్రాక్టికల్ అభ్యసన తరగతులు నిర్వహించాలని సూచించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అడ్మీషన్లకు టీ.సీ తప్పనిసరని, నియమ నిబంధనలు పాటించని కళాశాలలపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాలల్లో రోజువారీ హాజరు, అంతర్గత పరీక్షలు, ప్రమాణాల పెంపు తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి కృషి చేయాలని అన్నారు. డీఐఈఓ పర్యటనలో కార్యాలయ సిబ్బంది శేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితుల రిమాండ్.
# వివరాలు వెల్లడించిన ఎస్సై వేణు కుమార్



లోకల్ గైడ్/ తాండూర్: వేర్వేరు సందర్భాల్లో చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను రిమాండ్ తరలించిన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్సై వేణుకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పెద్దేముల్ గ్రామానికి చెందిన గౌడి శివకుమార్ యాదవ్ ( 21), సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన సమకోళ్ల నాగరాజు(21) ఇద్దరు కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవారు. అయితే ఈ ఇద్దరికీ మద్యం, సిగరెట్, గుట్కా తీసుకునే అలవాటు ఉండేది. కూలి డబ్బులు సరిపోకపోగా ఎలాగైనా అక్రమంగా డబ్బు సంపాదించి మద్యం సేవించాలని అనుకొనీ ఈనెల 6వ తేదీన మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో సుమారు ఉదయం 5:30 గంటలకు దొంగతనానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో ఆలయంలో ఉన్న హుండీ నుంచి రూ. 7600 తీసుకొని ఇరువురు పంచుకున్నారు.అదేవిధంగా గత రెండు నెలల క్రితం శివకుమార్ మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో లాప్టాప్ దొంగలించాడు. ఈ రెండు కేసులకు సంబంధించి బాధితులు ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశాం. దర్యాప్తులో భాగంగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో పెద్దేముల్ లోని కనకదుర్గ వైన్స్ సమీపంలో శివకుమార్, నాగరాజు ఇరువురు అనుమానాస్పదంగా తిరుగుతుండగా, వారిని అదుపులోనికి తీసుకొని విచారించాము. విచారణలో భాగంగా... తామే దొంగతనం చేశామని ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు.

### రెండు కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొమ్ము.

బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా నిందితుల నుంచి సుమారు రూ. 8100 లను స్వాధీనం చేసుకొని, కోర్టు ఆదేశానుసారం నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వేణు కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జగన్, భీమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో వరంగల్ విద్యార్థుల హవా



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్, భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ నిర్వహించిన "భారత్ కో జానో" రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలో వరంగల్కు శారద హైస్కూల్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాం ు. భారత్ వికాస్ పరిషత్ (బివిపి) వరంగల్ జనరల్ సెక్రటరీ కె. సత్యనారాయణ, శారద హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ ఒక సంయుక్త ప్రకటనలో స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలో మొదటి బహుమతిని, రాష్ట్ర స్థాయిలో మూడవ బహుమతిని గెలుచుకున్నారని ప్రకటించారు. రాష్ట్ర స్థాయి ఈవెంట్లో మొత్తం 68 మంది విద్యార్థులు పాల్గొనగా జూనియర్ విభాగంలో వరంగల్ శారద హైస్కూల్ విద్యార్థులు ఆర్. మహీంద్రా, ఎం.డి. అయాన్ అలీ అసాధారణంగా రాణించి రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారని తెలిపారు. విజేతలకు బివిపి తెలంగాణ పోషకులు హనుమంతరావు, అశ్విని సుబ్బారావు, ప్రాంతీయ అధికారులు ఇ.డి. నాగరాజు, నాగశేఖర్ గుప్తా, శివరామకృష్ణ, సదాశివ రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. బివిపి వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ బి. వెంకట్ రెడ్డి కన్వీనర్లు వివేకానంద ప్రసాద్, వి.సి. రామారావు, వెంకటరమణ, దామోదర్, సంతోష్ రెడ్డి విద్యార్థులను, వారి గైడ్ను అభినందించారు.

## జర్నలిస్టు భౌతికకాయానికి నివాళులర్పించిన ఎస్సీ ఎస్టీ సభ్యులు గుమ్మ కొండ రాములు



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ జర్నలిస్టు సోమయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ విజిలెన్స్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు గ్రామానికి వెళ్లి బుధవారం సోమయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమయ్యతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని అందరితోపంచుకున్నారు. సోమయ్య తెలివైన వ్యక్తి అని అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, ఆయన మృతి చెందడం ఎంతో బాధాకరమని కన్నీటి పర్యవంతమవుతున్న కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. సోమయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీహరి తదితరులు పల్గొన్నారు.

## కాజిపేట రైల్వే స్టేషన్ లో పోలీసుల విస్తృతంగా తనిఖీలు
### కాజీపేట ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):ఢిల్లీలో సోమవారం జరిగిన బాంబు పేలుళ్లను దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా బుధవారం కాజీపేట ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్పిఎఫ్, జీఆర్పీ సిబ్బంది తో కలిసి కాజీపేట్ రైల్వే స్టేషన్ పరిసరాలను, రైల్వే స్టేషన్ ప్లాట్ఫామ్ లను, ప్రయాణీకులను, అనుమానితుల బ్యాగులను క్షుణ్ణంగా చెక్ చేశారు. తనిఖీల్లో భాగంగా కాజీపేట ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి, ఎస్ఐ నవీన్ కుమార్, ఆర్పిఎఫ్, జీఆర్పీ సిబ్బంది, రైల్వే పోలీస్ డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ లతో చెక్ చేశారు. ఇది ముందస్తు చర్యలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి వివరించారు.

## దుబ్బ మింగలేకపోతున్నాము కరుణించండి
## రోడ్డుపై బైఠాయించిన అశ్వారావుపేట ప్రజలు
### పత్తా లేని ప్రభుత్వ అధికారులు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : పట్టణంలో రెండు సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయక పోవడంతో రోడ్లపై నుంచి లేస్తున్న దుమ్ము ధూళి భరించలేకపోతున్నామంటూ బుధవారం మధ్యాహ్నం అశ్వారావుపేట ప్రజలు రోడ్డుకి అడ్డంగా డ్రమ్ములను పెట్టి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఖమ్మం- రాజమండ్రి ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన దిగిన వారితో మాట్లాడారు. సుమారు రెండు సంవత్సరాలుగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుండడంతో తమ బ్రతుకులు దుమ్ము కొట్టుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఇదిగో అదిగో అంటూ ఏళ్లు గడుపుతున్నారు గానీ పనులు మాత్రం పూర్తి కావడం లేదని స్థానికులు వాపోయారు. తినే అన్నంలో కూడా మట్టి పడుతుందని, రోజు కేజీల కొద్దీ దుమ్ము ఎత్తి బయట పోస్తూ ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల పనులు పూర్తి చేస్తామని సంబంధిత ఉన్నత అధికారులు హామీ ఇస్తేనే కానీ, ఆందోళన విరమించేది లేదంటూ తేల్చి చెప్పారు. దీంతో ఎస్ఐ అఖిల ఆర్ అండ్ బి డీఈఈ తో ఫోన్లో మాట్లాడారు. వారం రోజుల్లో రోడ్లపై తారు వేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాత్కాలికంగా ఆందోళన విరమిస్తున్నామని, హామీ నెరవేర్చని పక్షంలో తిరిగి ఆందోళనకు దిగుతామని స్థానికులు తెలిపారు.



## బీసీ బంధువులారా కామారెడ్డి కదన రంగానికై
### కదలి రావాలని బిసి ఆక్రోశ సభకు రావాలని
## జస్టిస్ విశ్వేశ్వరయ్య పిలుపునిచ్చారు



హైదరాబాద్ నవంబర్ 12 : (లోకల్ గైడ్ ప్రతినిధి) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ నేపథ్యంలో బిసిఐఎఫ్ ఏఐబిసిఎఫ్ తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఇతర సంఘాలు కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనకై సాధన సమితి ఈ నెల 13న బిసి ఆక్రోశ సభ కామారెడ్డి లో నిర్వహిస్తున్నామని చెప్పారు బిసి రిజర్వేషన్ల చట్టాలకు న్యాయస్థానాల నుంచి రక్షణ కొరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి 9వ షెడ్యూల్ చేర్చాలని ఆయన కోరారు డిక్లేషన్ పేరుతో బీసీ



విద్యావంతులు వివిధ బీసీ కుల సంఘాల నాయకులు మేధావులు సంఘీభావంగా ఎస్సీ ఎస్టీ సంఘాలు కూడా రావాలని ఆయన కోరారు రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు మాట్లాడుతూ బీసీల హక్కులను సాధించుకోవాలంటే రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు టిఆర్ఎస్ పార్టీ నలభై శాతం రిజర్వేషన్లు ఎలాంటి వైఖరి ప్రకటించకుండా ముట్టినట్టుగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు మేమెంతో మాకు రిజర్వేషన్ కావాలని ఆయన డిమాండ్ చేశారు వైస్ చైర్మన్ డాక్టర్ విశ్వశారదన్ మహారాజ్ మాట్లాడుతూ బీసీ ఆక్రోశ సభ ఆహ్వాన సంఘం పిలుస్తుందని అన్ని వర్గాల ప్రజలు ఆ క్రోశ సభను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో బాలరాజ్ గౌడ్ హాజరు కాలేకపోయానని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు 130 కులాల బీసీ సమూహం ఒక్కటై రిజర్వేషన్లు అమలు కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు

## డిజిపి చేతుల మీదుగా
## ప్రశంస పత్రాన్ని అందుకున్న పోలీస్ పి. ఆర్. ఓ
### వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ





హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి. ఆర్. ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి. ఆర్. ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐజీ యం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
తెలంగాణ
గురువారం -13- నవంబర్-2025

## పగలు వెలుతురు రాత్రి చీకట్లు అస్తవ్యస్తంగా వీధిదీపాల నిర్వహణ

### -చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి



మల్కాజిగిరి, నవంబర్ 12 లోకల్ గైడ్ :-మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది.సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా వీధి



దీపాలు పగలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. పొద్దుగూకితే వెలగకుండా ఆయా ప్రాంతాలలో కటికచీకటి రాజ్యమేలుతుంది.వీధి దీపాలు మెయింటనెన్స్‌లోపం, అధికారుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా ఇష్టం వచ్చినప్పుడు వెలుగుతుంటాయి... ఆరిపోతుంటాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వీటికి ఓ టైమింగ్ ఉండదు..పాడు ఉండదు...పగలు అయితే వెలుగుతుంటాయి.చీకటి పడగానే టంచన్ గా ఆరిపోతాయి. రాత్రి అయితే వెలగాల్సిన వీధి దీపాలులైట్లు వెలగవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా నేరేడ్ మెట్, సీతారాం నగర్, దేవినగర్, వినాయక్ నగర్ లలో పగలంతా వీధి దీపాలు వెలుగుతున్నాయో. రాత్రి వేళలో వెలగటం లేదని, ఈ సమస్యను పలు మార్లు ఎలక్ట్రిసిటీ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినా ఫలితం లేదని స్థానికులు వాపోయారు. ఇకనైనా ఈ వీధి దీపాల నిర్వహణపై అధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

## మరణించిన వేముల వెంకన్న కుటుంబ సభ్యులను పరమర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.



పాలకుర్తి (లోకల్ గైడ్)పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల వెంకన్న ఇటీవల మృతిచెందిన సందర్భంగా, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె, వెంకన్న పార్టీకి చేసిన సేవలను స్మరించుకుని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం నింపుతూ, పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణి



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండలానికి చెందిన 22 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వారు తెలిపారు. అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహరహితులకు ఇళ్లు నిర్మించే అవకాశం కల్పించబడుతోందని వివరించారు.ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, మరిన్ని అర్హులైన పేద కుటుంబాలను కూడా త్వరలోనే ఈ పథకంలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు స్వంత ఇల్లు కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## సిపిఐ 100 సంవత్సరాల పండుగను కుటుంబ సమేతంగా బహిరంగ సభలో పాల్గొనాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి



తొర్రూర్(లోకల్ గైడ్) తొర్రూర్ మండల కేంద్రం లోని లయన్స్ భవన్ లో సిపిఐ మండల విస్తృత స్థాయి సమావేశానికి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడడానికి వామపక్ష పార్టీలు ఏకమై పోరాటం సాగించాలన్నారు. అడవుల్లో మావోయిస్టులు సాయుధ పోరాట పందాలు సాయుధ పోరాట పందాను వీడి కొత్త పంతాలు వామపక్షాలతో కలిసి పనిచేయాలన్నారు. దేశంలో ఓట్ల చోరీ చేసి మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చింది. కానీ ఓట్ల చోరీ కాకుండా ఎన్నికలు జరిగితే బిజెపి కేవలం 100 సీట్లు వచ్చే ఈ కలిసి పనిచేయాలన్నారు.దేశంలో ఓట్ల చోరీ చేసి మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చింది.కానీ ఓట్ల చోరీ కాకుండా ఎన్నికలు జరిగితే ఈసీ స్పందించకపోవడం దారుణం అన్నారు. దేశం బానిసత్వంలో ఉన్నప్పుడు పీడిత, తాడిత, ప్రజలకు దివిటీగా వారి, జీవితాలను త్యాగం చేసి,ఎన్నో వీరోచిత పోరాటాలు జరిపి వాటికి నాయకత్వం వహించి అమరులైన వీరుల త్యాగాలతో శతవసంతాలు పూర్తి చేసుకుంది ఐదు లక్షల మందితో ఖమ్మంలో జరిగే ఖమ్మంలోసిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మాజీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, ముద్దరబోయిన వెంకన్న, బూరుగు యాదగిరి,కోటగిరి యకాంతం, గూడెల్లి ఎల్లయ్య, ఈశ్వరయ్య, బొల్లు శీను, బొల్లు వెంకన్న, మంగళపల్లి మల్లయ్య, చంద్రయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తాం.. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం జిల్లా పాలేరు: లోకల్ గైడ్:గురుకుల పాఠశాల అభివృద్ధికి 3 కోట్ల 80 లక్షలు మంజూరుదానవాయిగూడెం పాఠశాల, కళాశాల భవన మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటిదానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) భవన మరమ్మతు పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ పాఠశాలలోని విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడిపారని, అప్పుడు



పిల్లలకు ఇచ్చిన మాట మేరకు 3 కోట్ల 80 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు.లో లెవల్ పాఠశాలకు ఎర్త్ ఫిల్లింగ్ చేయడం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్ పూర్తి చేయడం, వెయిటింగ్ హాల్, జనరేటర్ ఏర్పాటుకు 3 కోట్ల 80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. కాంపౌండ్ లోపల లో లెవెల్ ఉన్న భూమి అయితే ఫిల్లింగ్ పనులు సమాంతరంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇటీవలే మహిళా క్రికెట్ టీమ్ ప్రపంచ చాంపియన్ గా నిలిచిందని, బాలికలు క్రీడలలో రాణించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దానికి అనుగుణంగా ఇక్కడ అవసరమైన క్రీడా ఇన్ ఫ్రా ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని మంత్రి అన్నారు. బాలికలు కోరితే ఇక్కడ స్థానికంగా క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రతి ఒక్క రూపాయి బాలికలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు డిజైన్ చేసుకోవాలని అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ నుంచి పాఠశాలకు గతంలో అవసరమైన ఫర్నిచర్ పంపిణీ చేశామని అన్నారు. దానవాయి గూడెం గురుకుల పాఠశాలను ఆదర్శవంతంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.పిల్లలు, తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి జీవితంలో ఎదగాలని అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి బాలిక జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చొరవతో బాలికల గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వినియోగించు కుంటూ ఆదర్శంగా గురుకులం తీర్చిదిద్దాలని అన్నారు. గురుకులంలో చేపట్టే పనులు పూర్తి స్థాయి నాణ్యతతో ఉండాలని, ప్రిన్సిపల్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. బాలికల క్రీడలను ప్రోత్సహిస్తూ అవసరమైన వాలీ బాల్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేయాలని అన్నారు. ల్యాబ్ పరికరాలు అవసరమైనవి చేపట్టాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలను ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ దుర్గ, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో హెచ్ ఆర్, జె ఆర్, ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం వేలాదిమందికి ఉచిత కంటి సేవలు.



పాలకుర్తి (లోకల్ గైడ్)ప్రజా సేవలో నిరంతరం ముందుండే హనుమండ్ల రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ (హెచ్ ఆర్, జె ఆర్) మరోసారి మానవతా ధర్మానికి నిదర్శనంగా నిలిచింది. ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతిపెద్ద ఉచిత కంటి వైద్య శిబిరం పాలకుర్తి మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమం శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మరియు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది.మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వృద్ధులు, మహిళలు, యువకులు సహా వేలాది మంది ప్రజలు తరలివచ్చి తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచిత కంటి పరీక్ష, అవసరమైన మందులు, కంటి గ్లాసులు మరియు మరింత చికిత్స అవసరమున్న వారికి ఉచిత శస్త్రచికిత్సకు రిఫరల్ అవకాశాలు కల్పించడం జరిగింది.వృద్ధులు, రైతులు, కూలీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది గొప్ప అవకాశంగా మారింది. శిబిరానికి ప్రజలు విశేషంగా హాజరై ట్రస్ట్ నిర్వాహకుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిబ్బన్ కట్ చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవే నిజమైన ఆనందం మా కుటుంబం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల పట్ల అంకితభావంతో ఉంటుంది. ఆరోగ్య సేవలు అందించడంలో హెచ్ ఆర్ జె ఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందంజలో ఉంది. పాలకుర్తి ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తాం. ప్రజల ఆశీర్వాదం మాకు ప్రేరణ, అని అన్నారు. కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, తాము ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి (హెచ్ ఆర్ జె ఆర్ ట్రస్ట్ చైర్మన్) మాట్లాడుతూ మా హనుమండ్ల కుటుంబం గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తోంది. మేము రాజకీయంగా ఉన్నా, మా సేవా మనసు మాత్రం ప్రజలతో ముడిపడి ఉంటుంది. ప్రతి కుటుంబంలో వెలుగు నింపడం మా లక్ష్యం. కంటి వెలుగు అంటే జీవన వెలుగు, అది అందరికీ అందాలని మా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోంది, అని అన్నారు.అలాగే ఆమె ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు నిర్వహించిన రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, అనాథాశ్రమాలకు సహాయాలు, వైద్య సహాయాలు మొదలైన సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు.పాలకుర్తి ప్రజల ప్రేమ, విశ్వాసమే తమకు శక్తి అని అన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ముఖ్యంగా వృద్ధులు మాట్లాడుతూ మా దగ్గరకి ఇంత పెద్ద ఆసుపత్రి సేవలు రావడం మా అదృష్టం. ఉచితంగా కంటి పరీక్ష, మందులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో తరచుగా జరగాలని కోరుకుంటున్నాం. పాలకుర్తి ప్రాంత ప్రజల ఆరోగ్యం పట్ల పట్టుదలగా పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యులు అందరికీ అభినందనలు, అని పేర్కొన్నారు.సమాజంలో మానవతా విలువలను నిలబెట్టే దిశగా పనిచేస్తున్న హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్, ప్రతి ఏడాది పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.వైద్య శిబిరాలు, విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమాలు, పేద కుటుంబాల వివాహ సహాయాలు, పేద రోగులకు ఆర్థిక సాయం వంటి అనేక సేవా కార్యక్రమాలతో ఈ ట్రస్ట్ ప్రజల్లో విశేష స్థానం సంపాదించింది..పాలకుర్తి ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల శ్రద్ధతో ముందుకు సాగుతున్న హెచ్ ఆర్ జె ఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఈ కంటి వైద్య శిబిరంతో మరోసారి మానవతా సేవలో తన అంకితభావాన్ని చాటింది."సేవే మతం సేవే సంతోషం" అనే నినాదంతో ఈ ట్రస్ట్ భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టనుంది.



## మెడికల్ కళాశాలలో వైట్ కోట్ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

### వినయంతో, కరుణతో వైద్య సేవలు అందించాలి....ఎంపీ వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):వైద్య వృత్తి కేవలం విజ్ఞానమే కాదు, మానవతా విలువల సమ్మేళనమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో బుధవారం నిర్వహించిన వైట్ కోట్ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కావ్య మాట్లాడుతూ, వైట్ కోట్ కేవలం దుస్తులు కాదు, అది బాధ్యతకు ప్రతీక అన్నారు. భూపాలపల్లికి మెడికల్ కాలేజ్ ఒక మనిహారం అన్నారు. అన్ని రకాలుగా అనువైన భూపాలపల్లి వంటి ప్రాంతంలో విద్యార్థులు సీటు వస్తే సంతోషించాలన్నారు. తెలంగాణలో వైద్య విద్య విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. రోగి శరీరాన్ని మాత్రమే కాదు, మనసును కూడా నయం చేయడం వైద్యుడి కర్తవ్యం అన్నారు. సాంకేతికత ఎంత ఎదిగినా, రోగి మాట విని అతని బాధను అర్థం చేసుకునే సహనం కోల్పోవద్దు అని సూచించారు. తాను వైద్యురాలిగా ప్రారంభించి ప్రజా సేవా మార్గంలో అడుగుపెట్టిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. దయ, వినయం, కరుణ వైద్య వృత్తి పునాది కావాలన్నారు.అనంతరం ఎంపీ డా.కడియం కావ్య విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, కె టి పి పి ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ రాజేష్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ 59 డివిజన్ లో బుధవారం కనకదుర్గ కాలనీ పార్క్ నందు సుందరీకరణలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి పర్యవేక్షించారు. అలాగే పార్కును అభివృద్ధి చేయడానికి కావలసిన నిధుల గురించి చీఫ్ ఆర్టికల్చర్ ఆఫీసర్ రమేష్ ని పార్క్ ను సందర్శించమని కోరి వారి పర్యవేక్షణలో జరగవలసిన అభివృద్ధి పనులను, పార్కులో నీరు నిల్వకుండా తీసుకోవలసిన చర్యల గురించి అధికారులతో మాట్లాడి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్, హార్టికల్చర్ సిబ్బంది, కాలనీ జనరల్ సెక్రెటరీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.మున్సిపల్ కార్మిక సిబ్బందికి స్వెటర్స్ పంపిణీ59వ డివిజన్లోని ఎక్సైజ్ కాలనీ కి చెందిన డాక్టర్ నరేష్-లక్ష్మీ దంపతుల దాతృత్వంతో మున్సిపల్ కార్మిక సిబ్బంది కి చలికాలంలో పనిచేయడానికి ఇబ్బందికరంగా ఉంటుందని, వారికి స్వెటర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 25 మంది మున్సిపల్ కార్మిక సిబ్బంది, కాలనీ కమిటీ సభ్యులు నారాయణ, రాము, భాను ప్రసాద్, జవాన్ సతీష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంతో ఉండాలన్న ఆశయం తో స్వెటర్స్ పంపిణీ చేసిన దాతలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు డాక్టర్ నరేష్ కి కృతజ్ఞతలు తెలిపారు



# దిగుబడుల్లో అంతరాలెందుకు





వరి, గోధుమ, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, పండ్లు తదితర పంటల దిగుబడి, ఉత్పత్తి వ్యయంలో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య ఎన్నో వ్యత్యాసాలు ఉన్నాయి. 1960 నుంచి 2023 మధ్యకాలంలో సాగు భూముల విస్తీర్ణం, భూసారం తగ్గిపోవటం, ఎరువుల వాడకం, పంట దిగుబడుల్లో వివిధ దేశాల మధ్య ఎన్నెన్నో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. అందుకు గల కారణాలేమిటి? వ్యవసాయం, ఆహార భద్రతల విషయంలో భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? అధిక జనాభా భారంతో ఉండే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయంలో ఇప్పటికీ దిగుబడులు పెంచుకోవటానికి గల అవకాశాలు, మార్గాలేమిటి? ఐక్యరాజ్య సమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ.) తాజాగా ప్రకటించిన గణాంకాలతో ప్రత్యేక కథనం. 12,000 సంవత్సరాల క్రితం వ్యవసాయం ప్రారంభమైంది. అప్పటి నుండి నాగరికతలను నిలబెట్టడంలో భూమి కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం, ప్రపంచ ఆహార సరఫరాలో 95 శాతానికి పైగా భూమి ఆధారంగా జరిగే వ్యవసాయం ద్వారానే వస్తోంది. 2022లో వ్యవసాయ రంగం ప్రపంచవ్యాప్తంగా 89.2 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తోంది (మొత్తం ఉపాధిలో 26.2 శాతం). ?లాల బయట ఆహార రవాణా, నిల్వ, పంపిణీ (ఆహార వ్యవస్థల)కి సంబంధించిన పనులు, ఉద్యోగాలలో ప్రపంచ శ్రామిక శక్తిలో అదనంగా 13 శాతం మంది నిమగ్నమై ఉన్నారు. చిన్న, సన్నకారు రైతులే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. భూమి విస్తీర్ణం, పశువుల సంఖ్య, ఆదాయాల పంపిణీని బట్టి చిన్న, సన్నకారు రైతులను గుర్తించే ప్రమాణాలు దేశాన్ని బట్టి మారుతుంటాయి. ఒక దేశంలో 2 హెక్టార్ల భూమి ఉన్న రైతులు చిన్న, సన్నకారు రైతులైతే.. మరొక దేశంలో 50 హెక్టార్లున్న వారు చిన్న రైతులు. ఒక దేశంలో వార్షికాదాయం 1,500 డాలర్ల ఆదాయం ఉండే వారు చిన్న, సన్నకారు రైతులైతే.. మరొక దేశంలో 2,50,000 డాలర్లు వార్షిక ఆదాయం వున్న వారు కావచ్చు.

### 2 శాతం తగ్గిన వ్యవసాయ భూమి

ఐక్యరాజ్య సమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ.) ఇటీవలే ప్రకటించిన 2023 నాటి గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా మొత్తం భూభాగంలో వ్యవసాయ భూమి (అంటే.. స్వల్పకాలిక పంటలు పండించే వ్యవసాయ యోగ్యమైన భూమి, శాశ్వత / దీర్ఘకాలిక తోటలు సాగు చేసే భూమి కలిపి) విస్తీర్ణం 12 శాతం మాత్రమే. శాశ్వత పచ్చిక భూములు, పచ్చిక బయళ్ళ మొత్తం భూమిలో నాలుగింట ఒక వంతు ఆక్రమించగా, అడవులు మూడింట ఒక వంతు ఆక్రమించాయి. 2001 - 2023 మధ్య, ప్రపంచ వ్యవసాయ భూమి విస్తీర్ణం నికరంగా 7.5 కోట్ల హెక్టార్ల (2 శాతం) తగ్గింది. 1961 -2020 మధ్య ప్రపంచ వ్యవసాయ భూమిలో కేవలం 8 శాతం విస్తరణతో వ్యవసాయ ఉత్పత్తిలో నాలుగు రెట్ల పెరిగింది. పంటల ఉత్పాదకతలో గణనీయమైన మెరుగుదలను ఇది సూచిస్తోంది. దాంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార లభ్యతకు ఢోకా లేదు. నేడు కొరత సమస్య కాదు. ఆహారాన్ని పొందగలిగే స్థోమత లేకపోటం, అశాంతి, యుద్ధాలతో ఆహార పంపిణీ సమస్యలు ఎదురవుతున్నాయి. వ్యవసాయ ఉత్పాదకత పెరుగుదలలో చారిత్రకంగా నమోదైన పురోగతితో ఆహార భద్రత, పేదరికం తగ్గింపు, ఆర్థిక అభివృద్ధికి ప్రాథమికంగా కనిపించింది. అయినప్పటికీ కొన్ని ?ంతాల్లో స్థానిక పరిస్థితులు గణనీయంగా భిన్నంగా మారుతూ ఉంటాయి.

### తీవ్రంగా పెరిగిన ఉత్పాదకాల వాడకం

ఒకే రకం పంట దిగుబడుల విషయంలో వివిధ దేశాల్లో చాలా ఎక్కువ స్థాయిలో తారతమ్యాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. వ్యవసాయంలో ఉత్పాదకత ధోరణులను విశ్లేషించేటప్పుడు నికర వ్యవసాయ ?ంతం, దిగుబడులను పరిగణనలోకి తీసుకుంటారు. కానీ అధిక దిగుబడులు ఉత్పాదకాల వాడకం తీరుపై ఆధారపడి ఉంటాయి. స్థానిక వ్యవసాయ వాతావరణ పరిస్థితులు, విత్తనం, ఎరువులు, పురుగుమందులు, నీటి?రుదల సదు?యాలు వంటి జీవభౌతిక ఉత్పాదకాలతోపాటు శ్రమ, పెట్టుబడులను బట్టి పంటల ఉత్పాదకతను, ఉత్పాదక సామర్థ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యవసాయంలో భూమి పాత్రను అర్థం చేసుకోవడానికి వీటన్నిటినీ అర్థం చేసుకోవటం అవసరం. ఉత్పాదకాల వినియోగించే తీవ్రత స్థాయి, సాంకేతిక ఆవిష్కరణలు, మెరుగైన నిర్వహణను బట్టి దిగుబడుల్లో తారతమ్యాలు వస్తాయి. అందువల్ల, ఎరువులు, యంత్రాలు లేదా మానవ శ్రమ మరింత ఎక్కువ స్థాయిలో వెచ్చించటం వల్లనే దిగుబడి పెరుగుదల నమోదైందని గుర్తించాల్సి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహారోత్పత్తి వృద్ధిలో సాగు భూమి విస్తీర్ణం పెరుగుదల చాలా తక్కువ పాత్ర పోషించిందని, అయితే, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పంట భూముల విస్తరణే ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉందని ఎఫ్ఏఓ చెబుతోంది.

### దిగుబడుల్లో అంతరాలు

దిగుబడి పెరుగుదలలో విజయం సాధించినప్పటికీ.. సాధిస్తున్న దిగుబడిలో దేశాల మధ్య అంతరాలు కొనసాగుతున్నాయి. దిగుబడి అంతరం అంటే? ఒక నిర్దిష్ట వాతావరణంలో ఒక పంటకు గరిష్టంగా సాధించగల దిగుబడికి, అక్కడి రైతులు ప్రస్తుతం సాధిస్తున్న వాస్తవ దిగుబడికి మధ్య వ్యత్యాసాన్నే దిగుబడి అంతరం అంటారు. దిగుబడి పెరుగుదలలో గతంలో విజయాలు సాధించినప్పటికీ, అనేక దేశాలు, అనేక పంటలలో గణనీయమైన దిగుబడి అంతరాలు ఉన్నాయి.

### ఉత్పాదకతలో ఆస్ట్రేలియా రారాజు

ఉదాహరణకు.. వరిలో (హెక్టారుకు టన్నుల్లో) 2023లో ఆస్ట్రేలియా 9.52 టన్నుల దిగుబడి సాధిస్తే, భారత్ 4.32, అమెరికా 8.57, చైనా 7.14, బ్రెజిల్ 6.94 టన్నుల దిగుబడి సాధించింది. ఈ అంతరాలు గత 63 ఏళ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. 1961లో వరి దిగుబడిలో అత్యధికంగా ఆస్ట్రేలియా 5.9 టన్నులతో నంబర్ వన్‌గా నిలిచింది. 9.52 టన్నులతో ఇప్పటికీ ఆ స్థానాన్ని నిలబెట్టుకుంటోంది. భారత్ 1.54 టన్నుల నుంచి 4.32 టన్నులకు పెంచుకోగలిగింది. చైనా వరి దిగుబడులు మన కన్నా ఎక్కువ శాతం పెరిగాయి. 1961లో 2.04 టన్నులున్న చైనా వరి ధాన్యం దిగుబడి 2023 నాటికి 7.14 టన్నులకు పెరిగింది. అమెరికా 3.82 టన్నుల నుంచి 8.57 టన్నులకు పెంచుకోగలిగింది. వ్యవసాయ భూమి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో సమర్థవంతంగా ఉపయోగించుకోవటంలో కొన్ని దేశాలు వెనుకబడటం కూడా ఈ స్థాయిలో దిగుబడి అంతరాలు ఏర్పడటానికి కారణమని ఎఫ్.ఏ.ఓ. చెబుతోంది. ముఖ్యంగా, ఈ అంతరాలకు జీవ భౌతిక కారణాలు మాత్రమే కాకుండా సామాజిక, ఆర్థిక, సంస్థాగత పరిమితులు కూడా కారణమవుతున్నాయి. పెరిగిన ఎరువుల ధరలు, గిట్టుబాటుకాని పంటల ధరలు, రుణం లేదా బీమా సదు?యాలు అంతగా అందకపోవటం, కౌలుదారుల్లో అభద్రత.. వేర్వేరు దేశాల్లో దిగుబడుల అంతరాలు కారణమవుతున్నాయని ఎఫ్.ఏ.ఓ. తెలిపింది.

### భూసార క్షీణతతో 170 కోట్ల మందికి ముప్పు

మనుషుల పనుల కారణంగా భూసారం నష్టపోతోంది. ఈ కారణంగా పంట దిగుబడులు తగ్గుతున్నాయి. సుమారు 170 కోట్ల మంది నివసిస్తున్న భారత్ తదితర ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఈ ముప్పు ఏర్పడిందని ఎఫ్.ఎ.ఓ. నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న అధిక జనాభా గల దేశాలకు ఈ ముప్పు ఉంది. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యానికి, వ్యవసాయ ఉత్పాదకతకు ఈ నిశ్శబ్ద సంక్షోభం గొడ్డలి పెట్టుగా మారిందని ఎఫ్.ఏ.ఓ. హెచ్చరిస్తోంది. ధాన్యపు పంటలు: ప్రపంచ దేశాల్లో 1961–2023 మధ్యకాలంలో గోధుమ, వరి, మొక్కజొన్న, చిరుధాన్యాలు తదితర ధాన్యపు పంటలకు సంబంధించి హెక్టారుకు పెరిగిన ఉత్పాదకత వివరాలు టన్నుల్లో. భారత్: 0.95(1961)–3.63(2023). ఆస్ట్రేలియా:1.08–3.23, చైనా:1.19–6.42. బ్రెజిల్: 1.35–5.34. అమెరికా: 2.52–8.33.

వరి: ప్రపంచ దేశాల్లో 1961–2023 మధ్యకాలంలో వరి పంటకు సంబంధించి హెక్టారుకు పెరిగిన ఉత్పాదకత వివరాలు టన్నుల్లో. భారత్: 1.54(1961)–4.32(2023). ఆస్ట్రేలియా:5.9–9.52, చైనా:2.04–7.14. బ్రెజిల్: 1.7–6.94. అమెరికా: 3.82–.57.

ఈల్డ్ గ్యాప్ ఒక దేశంలో ఒక పంటకు గరిష్టంగా ఎంత దిగుబడి సాధించే అవకాశం ఉంది? రైతులు ప్రస్తుతం ఎంత తీస్తున్నారు? ఈ రెండిటి మధ్య వ్యత్యాసాన్నే దిగుబడి అంతరం(ఈల్డ్ గ్యాప్) అంటారు. హెక్టారులో వరి దిగుబడిని భారత్ 0.4, చైనా 0.61, రష్యా 3.61, అల్జీరియా 7.57 టన్నుల వరకు పెంచుకునే అవకాశం ఉంది. అమెరికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా ఇప్పటికే పూర్తిస్థాయి ఉత్పాదకత సాధించాయి. అందుకే ఈ దేశాల ఈల్డ్ గ్యాప్ సున్నాగా ఉంది.

**2023లో పత్తి దిగుబడి (హెక్టారుకు టన్నుల్లో)..**

భారత్: 1.27, ప్రపంచం:2.3, చైనా:6.64, మెక్సికో:4.52, బ్రెజిల్:4.39, ఆస్ట్రేలియా:3.79, పెరు:2.86, అమెరికా:2.84.

**2023లో మొక్కజొన్న దిగుబడి (హెక్టారుకు టన్నుల్లో)..**

భారత్: 3.54, ప్రపంచం:5.96, అమెరికా:11.25, ఇండోనేషియా:8.07, ఈజిప్టు:7.51, రష్యా:6.92, చైనా:6.53.

**2023లో పప్పుధాన్యాల దిగుబడి (హెక్టారుకు టన్నుల్లో)..**

భారత్: 0.74, ప్రపంచం:0.98, ఈజిప్టు:4.24, ఆస్ట్రేలియా:2.07, అమెరికా:1.97, రష్యా:1.95, చైనా:1.86.

**2023లో కూరగాయల దిగుబడి (హెక్టారుకు టన్నుల్లో)..**

భారత్: 15.81, ప్రపంచం:20.07, అమెరికా:36.64, ఇరాన్:29.59, రష్యా:29.36, జపాన్:27.6, చైనా:26.14, బ్రెజిల్:25.79.

**2023లో పండ్ల దిగుబడి (హెక్టారుకు టన్నుల్లో)..**

భారత్:15.11, ఇండోనేషియా:27.06, దక్షిణాఫ్రికా:24.55, ఈజిప్టు: 20.94, అమెరికా:20.91, కజకిస్తాన్:19.54, బ్రెజిల్: 18.39.

**2023లో వరి దిగుబడి (హెక్టారుకు టన్నుల్లో)..**

భారత్: 4.32, ఆస్ట్రేలియా: 9.52, ఈజిప్టు: 8.72, అమెరికా: 8.57, పెరు:8.07, చైనా: 7.14, బ్రెజిల్: 6.94.

**2023లో గోధుమ దిగుబడి (హెక్టారుకు టన్నుల్లో)..**

భారత్: 3.52, ఈజిప్టు: 7.19, మెక్సికో: 6.2, చైనా: 5.78, జపాన్: 4.72.

# సాయిల్ హెల్త్‌కు ఓ చట్టం..!



మట్టి అతి వేగంగా అంతరిస్తోంది. మట్టిని బతికించండి.. అని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్)' అబుదాబిలో జరిగిన ద్వైవార్షిక అంతర్జాతీయ మహాసభ ఇటీవల పిలుపునిచ్చింది. అంతర్జాతీయంగా ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలన్నీ కట్టుబడి అమలు చేసేలా 'సాయిల్ సెక్యూరిటీ లా' చెయ్యాల్సిన అవసరం ఉందని ఐయూసీఎన్ మహాసభ తీర్మానం చేసింది. 'మిషన్ 007 – సాయిల్ సెక్యూరిటీ లా' పేరిట చరిత్రలో మొట్టమొదటి సారి ఈ తీర్మానం ఆమోదం పొందింది. నేల ఆరోగ్యమే మన ఆరోగ్యం, ఆహార భద్రతలకు మూలాధారం. భూగోళంపై జీవం మనుగడకు ముఖ్యమైన 8 అంశాల్లో మట్టి ఆరోగ్యం కూడా ఉంది. సాగు భూములు / నేలలు ప్రపంచవ్యాప్తంగా అతి వేగంగా క్షీణతకు గురవుతున్నాయి. 2050 నాటికి 1.6 కోట్ల చదరపు కిలోమీటర్ల నేల నిస్సారమవుతుందని, ఏటా 87,800 కోట్ల డాలర్ల మేరకు ఆర్థిక నష్టం చేకూరుతుందని ఐరాసకు చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) తాజాగా అంచనా వేసింది. ఈ అత్యవసర పరిస్థితిని ప్రతిఫలించేలా ఐయూసీఎన్ తీర్మానం చేసింది. అన్నీ సజావుగా జరిగితే త్వరలోనే చట్టబద్ధమైన ఒడంబడిక రూపుదిద్దుకునే క్రమంలో ఇది కీలక ముందడుగు. మరికొన్ని దశలు దాటి చట్టం జరిగితే, మరింత ఫోకస్‌తో సాగు భూముల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు నడుము బిగించేందుకు దోహదం చేస్తుంది. మట్టిని బతికించుకోవటానికి అంతర్జాతీయ సమాజం ఒక అడుగు ముందుకు వేసింది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే, అయినా సందేశం స్పష్టంగా ఉంది. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) ఐక్యరాజ్య సమితికి అనుబంధ సంస్థ. భూగోళంపై పర్యావరణం, జీవజాతుల పరిరక్షణ స్థితిగతులపై ఐయూసీఎన్ దృష్టిని కేంద్రీకరిస్తుంది. ప్రతి రెండేళ్లకోసారి వరల్డ్ కన్జర్వేషన్ కాంగ్రెస్‌ను నిర్వహిస్తూ జాతీయ, రాష్ట్రీయ ప్రభుత్వాలకు సూచనలు అందిస్తుంటుంది. గత నెలలో అబుదాబిలో జరిగిన ఐయూసీఎన్ వరల్డ్ కన్జర్వేషన్ కాంగ్రెస్‌లో 'మోషన్ 007: సాయిల్ సెక్యూరిటీ లా'పై అధికారిక తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. నేలల భద్రతకు అవసరమైన తక్షణ కార్యాచరణ ప్రణాళికకు చట్టపరమైన గుర్తింపును అందించడమే ఈ తీర్మానం లక్ష్యం. నేలల భద్రతపై ప్రపంచవ్యాప్తంగా అనుసరించదగిన చట్టాన్ని రూపొందించడానికి భావనలను, విధివిధానాలను అభివృద్ధి చేయాలని ఈ మహాసభ పిలుపునిచ్చింది. నేల భద్రతపై అంతర్జాతీయ చట్ట ప్రకారం సభ్య దేశాలన్నీ విధిగా కట్టుబడి ఉండేలా లేదా అనుసరించమని సూచించేలా సాయిల్ సెక్యూరిటీ చట్టం చేసే విషయాన్ని ఆలోచించమని వరల్డ్ కమిషన్ ఆన్ ఎన్విరాన్ మెంటల్ లాకు ఐసీయూన్ 'మోషన్ 007' తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది.

### 90 దేశాల్లో నేలల పరిరక్షణకు చుక్కాని

ప్రకృతిలో జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు మార్గనిర్దేశనం చేసే ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) కృషితో ప్రపంచంలోనే మొట్టమొదటగా నేలల పరిరక్షణకు అంతర్జాతీయ చట్టబద్ధ వ్యవస్థను ఏర్పాటు చెయ్యడానికి తొలి అడుగుపడింది. 'మోషన్ 007–సాయిల్ సెక్యూరిటీ లా' తీర్మానం ఈ దిశగా అత్యంత కీలకమైన, శుభప్రదమైన చర్య. ఇది 90 దేశాల్లో, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, అల్పాదాయ దేశాల్లో, సాగు భూముల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక పథకాల ప్రారంభానికి దోహదం చేసే జాతీయ చట్టాల రూపుకల్పనకు భూమిక కానుంది. ప్రకృతి, సేంద్రియ పద్ధతుల ప్రోత్సాహానికి, ప్రభుత్వాల జవాబుదారీతనానికి ఇది దన్నుగా నిలుస్తుంది. అబుదబిలో గత నెలలో జరిగిన ఐయూసిఎన్ ద్వైవార్షిక మహాసభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి తెరవెనుక జరిగిన కృషిలో భారతీయ స్వచ్ఛంద సంస్థ సేవ్ సాయిల్ (ఈషా అవుట్‌రీచ్), ఆస్ట్రేలియా సంస్థ ఆరోరా, అమెరికాకు చెందిన పేస్ యూనివర్సిటీలోని గ్లోబల్ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ లీగల్ స్టడీస్ కీలకపాత్ర పోషించాయి. సేవ్ సాయిల్ చీఫ్ సైంటిస్ట్, టెక్నికల్ ఆఫీసర్ ప్రవీణ శ్రీధర్ హర్షం వ్యక్తం చేస్తూ.. 'ఆహారం, నీరు, జీవవైవిధ్యం, క్లైమెట్ రిసైలియన్స్‌లకు నేల ఆరోగ్యమే పునాది అని ఒక అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ మొట్టమొదటిగా మోహన్ 007 తీర్మానం ద్వారా గుర్తించటం హర్షదాయకం. ఇది నేలమ్మకు దక్కిన గౌరవం. ఈ విజయం వెనుక ప్రపంచవ్యాప్తంగా ఎందరెందరో చెమటోడ్చి సుదీర్ఘకాలంగా చేస్తున్న కృషి దాగి ఉంది..' అని వ్యాఖ్యానించారు. తీర్మానం నేపథ్యంలో ఐయూసీఎన్ ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనుంది. నేలల పరిరక్షణకు కుదరబోయే అంతర్జాతీయ ఒడంబడిక లేదా ఏర్పాటు కాబోయే ప్రపంచ చట్టబద్ధ సంస్థకు సంబంధించిన భావనలను, విధివిధానాలను ఈ వర్కింగ్ గ్రూప్ రూపొంస్తుంది.

### 8 అస్తిత్వ సమస్యల్లో ఇదొకటి..

భూగోళంపై పర్యావరణ సమతుల్యత కొనసాగింపునకు కీలకమైన విధులను నిర్వర్తిస్తూ, అవసరమైన పర్యావరణ సేవలను, జీవభౌతిక సేవలను అందించడంతోపాటు.. భూమిపై జీవులను ముప్పుల నుంచి రక్షించటానికి మానవాళి నేలలను బాధ్యతాయుతమైన రీతిలో సంరక్షించుకోవటం అవసరమని ఐసీయూఎన్ మహాసభ పిలుపునిచ్చింది. విధానాల రూపుకల్పన, కార్యాచరణ ప్రణాళికల్లో నేలల భద్రత అంశాన్ని ప్రాధాన్యంతో అంతర్భాగం చేయడానికి అంతర్జాతీయ ఒడంబడికను రూపొందించే దిశగా ముందడుగు పడింది. భూగోళంపై మానవ మనుగడ ప్రమాదంలో ఉంది. భూగోళం ఎదుర్కొంటున్న 8 అస్తిత్వ సమస్యలలో నేలల క్షీణత సమస్య కూడా ఒకటని ఐయూసీఎన్ మహాసభ నొక్కి చెప్పింది. వాతావరణ మార్పు, ఆహారం, నీటి కొరత, జీవవైవిధ్య పరిరక్షణ, విద్యుత్తు సుస్థిరత, పర్యావరణ నిర్వహణ, మానవ శ్రేయస్సు తోపాటు నేల ఎనిమిదో అస్తిత్వ సమస్యగా పేర్కొంది.

### చర్చలతో కాలక్షేపం ఇంకెన్నాళ్లు?

వాతావరణం, జీవవైవిధ్యం, నీరు, ఎడారీకరణపై ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ ఒడంబడికలు లేదా చట్టబద్ధంగా కట్టుబడి ఉండే ఒప్పందాలు అంతర్జాతీయ మహాసభల్లో ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఏకాభిప్రాయానికి రావటానికి సాధారణంగా చాలా సంవత్సరాలు పడుతుంది. ఇంకా చెప్పాలంటే, ఈ సంక్లిష్టమైన చర్చల ప్రక్రియ ఒక కొలిక్కి రావటానికి దశాబ్దాల కాలం పడుతుంటుంది. ఈ అనుభవం దృష్ట్యా.. నేలల క్షీతను ఆపేందుకు అంతర్జాతీయ ఒడంబడక లేదా చట్టపరమైన సంస్థ సృష్టిపై చర్చల ప్రక్రియను వేగవంతం చేయడమే ఐయూసీఎన్ లక్ష్యంగా పెట్టుకుంది. నేలలకు భద్రత కల్పించే బాధ్యతను ప్రత్యేక ఒడంబడికగా కాకుండా ఇప్పటికే అమల్లో ఉన్న వాతావరణ మార్పు, జీవవైవిధ్యం లేదా ఎడారీకరణపై ఒడంబడికలలో దేనికైనా అనుబంధంగా మార్చితే చర్చలతో కాలం వెల్లబుచ్చకుండా వెంటనే పని ప్రారంభం కావటానికి ఉపయోగపడుతుందని చాలామంది నిపుణులు సూచిస్తున్నారు. అయితే, నేలల భద్రతపై ఇప్పుడు ఐయూసీఎన్ ద్వైవార్షిక మహాసభలో ఆమోదం మోషన్ 007 అధికారిక తీర్మానం చెయ్యటం కూడా అంత చిన్న విషయమేమీ కాదు. ఇది నిస్సందేహంగా ఒక ముఖ్యమైన మైలురాయి. మృత్తికా శాస్త్రవేత్త డా. క్వెంటిన్ స్టైక్ అభివర్ణించినట్లుగా 'ఇది మానవత్వం చేపట్టగల ఒక శక్తివంతమైన ఐక్యతా చర్య'గా గుర్తించటం అవసరమని డౌన్‌టుఎర్త్‌కు చెందిన ప్రసిద్ధ పర్యావరణ పాత్రికేయుడు రిచర్డ్ మహాపాత్ర చక్కగా వ్యాఖ్యానించారు.

### వార్షిక నష్టం 87,800 కోట్ల డాలర్లు

నేలలకు జరుగుతున్న నష్టాన్ని నిలువరించడానికి దేశాలు తక్షణ ఉపశమన చర్యలు తీసుకోకపోతే 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా 1.6 కోట్ల చదరపు కిలోమీటర్ల భూమి జీవాన్ని కోల్పోయి సాగుయోగ్యం కాకుండా పోతుందని ఎడారీకరణపై పోరుకు సంబంధించిన అంతర్జాతీయ ఒడంబడిక హెచ్చరిస్తోంది. దీని ఆర్థిక నష్టం అపారమైనది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు వార్షికంగా 87,800 కోట్ల డాలర్ల నష్టం. నేలల వినియోగానికి సంబంధించి పర్యావరణపరమైన పరిమితులను ఇప్పటికే దాటేశాం. నేలల క్షీణత ఎంత ఎక్కువైందంటే.. అది భూగ్రహానికి ఉండే మానవాళిని నిలబెట్టే సామర్థ్యాన్ని దెబ్బతీయడం ప్రారంభించిందని ఐయూసీఎన్ మహాసభ పేర్కొంది. అడవులు, నీరు, వాతావరణ పరిరక్షణ వంటి అంశాలపై ఐయూసీఎన్ మహాసభలు గతంలో చర్చించి అంతర్జాతీయ ఒడంబడికలను కుదిర్చింది. కానీ నేలల పరిరక్షణపై గతంలో ఎప్పుడూ ఇలాంటి శ్రద్ధ చూపలేదు.

### జీవితానికి పునాది

'నేల.. జీవితానికి నిశ్శబ్ద పునాది. ఆహార ఉత్పత్తికి కీలకం. నీటిని నియంత్రిస్తుంది. కార్బన్‌ను నిల్వ చేస్తుంది. జీవవైవిధ్యాన్ని నిలబెట్టుకుంటుంది. అయినప్పటికీ ప్రకృతిలో దీనికి రక్షణ తక్కువగా ఉంద'ని ఆస్ట్రేలియాకు చెందిన అరౌరా అనే సంస్థకు చెందిన డా. జూలియో పచాన్ మాల్డోనాడో చెప్పారు. నేలల పరిరక్షణను ప్రపంచ ధాన్యతగా మార్చడానికి ఈ సంస్థ ప్రచారోద్యమం నిర్వహిస్తుంటుంది. 'ప్రతి భూసంబంధమైన ప్రతి పర్యావరణ వ్యవస్థకు నేల పునాది. నేలలు సురక్షితంగా లేకపోతే.. ఆహారం లేదు, నీటి భద్రత లేదు, భవిష్యత్తు లేదు' అని సిడ్నీ(ఆస్ట్రేలియా) విశ్వవిద్యాలయంలోని నేల శాస్త్రవేత్త డా. జూలియా ఫీత్ అంటున్నారు. నేల సంక్షోభాన్ని పరిష్కరించకుండా మనం వాతావరణం లేదా జీవవైవిధ్య సంక్షోభాలను పరిష్కరించలేం అని ఆమె స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితి నిర్దేశిత 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో కనీసం 12 లక్ష్యాలు నెరవేరడానికి నేల ఆరోగ్యం కూడా అవసరం. ఈ లక్ష్యాలను 2030 నాటికి సాధించాలి. ముఖ్యంగా, ఆకలిని నిర్మూలించడం అనే లక్ష్య సాధనకు నేల ఆరోగ్యం కీలకం.

# అపోహ నుంచి ఆరోగ్యం దాకా

- అమెరికాలో చిన్నారుల్లో పల్లీలు తింటే అలర్జీ అని గతంలో అపోహ
- 2015లో ఓ పరిశోధన తర్వాత మారిన అభిప్రాయాలు
- అప్పటి నుంచి పిల్లలకు పల్లీల ఆహారం ఇవ్వాలని ప్రభుత్వం సూచన
- తాజా అధ్యయనంలో పల్లీలు తినటం మంచివేనని వెల్లడి
- 4-6 నెలల నుంచే పల్లీల ఆహారం ఇవ్వొచ్చని వైద్యుల సూచన..
- మనదేశంలో శిశువులకు అలర్జీలు తక్కువేనంటున్న వైద్యులు

సాగుబడి: ఆహార పదార్థాలన్నీ అందరికీ సరిపడాలన్న నియమం ఏమీ లేదు. అలర్జీకి కారణమయ్యే అవకాశం ఉన్న వేరుశనగల్లాంటి ఆహార పదార్థాలను పసిపిల్లలకు ఎంత వయసులో అలవాటు చెయ్యటం ప్రారంభించాలి? ఈ ప్రశ్నకు సమాధానం దేశాన్ని బట్టి మారిపోతుందంటున్నారు వైద్య నిపుణులు. విదేశాల్లోని పిల్లలతో పోల్చితే మన పిల్లలకు ఇమ్యునిటీ ఎక్కువేనని, వారికి వచ్చిన అలర్జీలన్నీ మనకు రావాలనేమీ లేదని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో 3.3 కోట్ల మందికి ఆహార సంబంధమైన అలర్జీలున్నాయని అంచనా. అక్కడి పిల్లలకు వేరుశనగలు (పల్లీలు), గుడ్లు, సోయాచిక్కుళ్లు తింటే అలర్జీ వస్తాయనే అభిప్రాయం ఉండేది. అందుకే మూడేళ్లు నిండే వరకు పిల్లలకు పల్లీలు పెట్టొద్దని అమెరికా ప్రభుత్వం గతంలో అనేక దశాబ్దాల పాటు అక్కడి తల్లిదండ్రులు, వైద్యులకు చెప్పింది. అయితే, ఆ తర్వాత కాలంలో జరిగిన వైద్య పరిశోధనల ఫలితాలను బట్టి 4–6 నెలల వయసులోనే శిశువులకు వేరుశనగలు తినిపించటం మొదలు పెట్టాలని సూచించింది. దీని వల్ల అలర్జీ బెడద చాలా వరకు తగ్గిందని తాజా అధ్యయనం చెబుతోంది.



### మన పరిస్థితి ఏమిటి?

మన దేశంలో 6 నెలలు నిండిన పసి పిల్లలకు ధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, గుడ్లు, పాల ఉత్పత్తులు, కూరగాయలు, పండ్లు కొద్ది మోతాదులో తినిపించవచ్చని భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్)కు చెందిన జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ఆహార మార్గదర్శకాల్లో సూచించింది.

### లండన్ అధ్యయనంతో మార్పు

2015లో లండన్‌లోని కింగ్స్ కాలేజీకి చెందిన డాక్టర్ జిడియోన్ లాక్ జరిపిన లెర్నింగ్ ఎర్లీ అబౌట్ పీనట్ ఎలర్జీ (ఎల్ఈఏపీ) అధ్యయనం వేరుశనగల అలర్జీపై అమెరికాకున్న పూర్వపు అవగాహనను పూర్తిగా మార్చేసింది. పుట్టిన కొద్ది నెలలకే శిశువులకు వేరుశనగలను తినిపించటం అలవాటు చేస్తే మున్ముందు జీవితంలో ఫుడ్ అలర్జీల ముప్పు 80% వరకు తగ్గిపోయిందని ఈ అధ్యయనం తేల్చింది. ఈ పిల్లలు కౌమార దశ వరకూ 70% మందికి ఫుడ్ అలర్జీల బెడద లేదని కూడా తేలింది. ఈ అధ్యయనంలో వెల్లడైన ఫలితాల ఆధారంగా 2015లో అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్‌ఫెక్షస్ డిసీజెస్ సరికొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. 4–6 నెలల మధ్య వయసులో శిశువులకు వేరుశనగ గింజలను తినిపించటం అలవాటు చెయ్యవచ్చని స్పష్టం చేసింది.

### నాలుగు నెలల నుంచే పెట్టొచ్చు..

గత దశాబ్ద కాలంగా 4–6 నెలల శిశువులకు వేరుశనగలు అలవాటు చెయ్యటం వల్ల మంచి ఫలితాలే వస్తున్నాయని తాజా అధ్యయనం తేల్చింది. ఫిలడెల్ఫియా పిల్లల ఆస్పత్రిలో అలర్జీ నిపుణుడు, పరిశోధకుడు డాక్టర్ డేవిడ్ హిల్ ఆధ్వర్యంలో జరిగిన అధ్యయన వివరాలు ఇటీవల మెడికల్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. 2015లో సవరించిన మార్గదర్శకాల వల్ల సుమారు 60 వేల మంది పిల్లలు వేరుశనగల అలర్జీ నుంచి తప్పించుకున్నారని వెల్లడైంది. ఇది చాలా గొప్ప సంగతి కదూ అన్నారు డా. డేవిడ్ హిల్. డజన్ల కొద్దీ పిల్లల వైద్యుల వద్ద నుంచి 2015కు ముందు, ఆ తర్వాత పిల్లలకు అందించిన అలర్జీ చికిత్సల వివరాలను సేకరించి ఆయన విశ్లేంచారు. మూడేళ్ల లోపు పిల్లల్లో వేరుశనగల అలర్జీ కేసులు 2015 తర్వాత 27%, 2017 తర్వాత 40% తగ్గిపోయాయని నిర్ధారించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్‌ఫెక్షస్ డిసీజెస్ 2021లో మార్గదర్శకాలను మరోసారి సవరించి ఎటువంటి ముందస్తు పరీక్షలు చెయ్యకుండానే 4 నుంచి 6 నెలల శిశువులకు వేరుశనగ గింజలు, గుడ్లు, సోయాచిక్కుళ్లు వంటి అలర్జీ వచ్చే అవకాశం ఉన్న ఆహారాలను అలవాటు చెయ్యమని సూచించింది. అయితే, ఏడు నెలలకన్నా ముందు శిశువులకు వేరుశనగలు తినిపిస్తున్న తల్లిదండ్రులు ఇప్పటికీ కేవలం 17% మాత్రమేనని ఒక సర్వే చెబుతోంది.

### వేరుశనగతో అలర్జీ ఎందుకొస్తుంది?

వేరుశనగ గింజల్లోని ప్రొటీన్లు హాని చేస్తాయేమోనని పిల్లల శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ తప్పుగా అర్థంచేసుకొని రక్షణాత్మకంగా ప్రత్యేక రసాయనాలను విడుదల చేయటం ద్వారా ఈ గింజలు తినగానే అలర్జీ రియాక్షన్ వస్తోందని పరిశోధకులు గుర్తించారు. శరీరంపై దద్దుర్లు రావటం, శ్వాసకోశ సంబంధమైన ఇబ్బందులు రావచ్చు. కొన్ని సందర్భాల్లో ఈ ఫుడ్ అలర్జీ అతి తీవ్ర రూపం దాల్చి ప్రాణాంతకంగానూ పరిణమించవచ్చు.

### మన పిల్లల్లో ఇమ్యునిటీ ఎక్కువ

వాతావరణం, జీవనశైలిలో అమెరికాకు మనకు వ్యత్యాసం ఉంది. వారితో పోల్చితే మన పిల్లలకు రోగనిరోధక శక్తి ఎక్కువ. కాబట్టి వారికి వచ్చే కొన్ని అలర్జీలు మన పిల్లలకు అంతగా రావు. శిశువుకు 6 నెలల వరకు విధిగా తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాతే ధాన్యాలు, పప్పులు వంటి ఆహార పదార్థాలను మెత్తగా వండి కొద్దికొద్దిగా తినిపించటం ప్రారంభించాలని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) సూచిస్తోంది. సాధారణంగా మన దగ్గర మరీ చిన్న పిల్లలకు వేరుశనగలు పెట్టరు. బిడ్డకు సంవత్సరం నిండే వరకు తల్లి పాలు ఇవ్వటం కొనసాగిస్తూనే అనుబంధ ఆహారం అలవాటు చెయ్యటం మంచిది. పసిపిల్లలకు జలుబుల్లాంటివి వచ్చినా యాంటీబయాటిక్స్ వాడకుండా ఉంటే వాటికవే తగ్గుతాయి. ఇమ్యునిటీ కూడా పెరుగుతుంది.

# 2-3 రోజుల్లో నిర్ణయం..! లోకల్ బాడీ ఎలక్షన్స్‌పై టీపీసీసీ అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు..



**హైదరాబాద్, :** రిగ్గింగు సాధ్యం అయ్యే పనే కాదు.. ఓటమి భయంతో చేసే ఆరోపణే రిగ్గింగ్ అని జూబ్లీహిల్స్ ఎన్నికలను ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఓడిపోయే వాళ్ళు సహజంగా నిందలు వేస్తారని.. ఎగ్జిట్ పోల్స్ కంటే మా కార్యకర్తల సమాచారమే మాకు కీలకమన్నారు. తాజాగా మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన ముచ్చటించారు. మంచి మెజారిటీ తో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం, మంత్రులు, కార్యకర్తలు బాగా పని చేశారని వారందరికీ అభినందనలు తెలిపారు. వచ్చే ప్రభుత్వం తమదే అని జోష్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు పాజిటివ్ ఇండికేషన్ ఇచ్చాయన్నారు. కేబినెట్ విస్తరణ తన పరిధిలో లేని అంశమని తెలిపారు. అనంతరం.. లోకల్ బాడీ ఎన్నికలపై మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలు కచ్చితంగా జరుగుతాయి. హైకోర్టు ఆదేశాలు చూస్తాం. అధిష్టానంతో మాట్లాడి ఎన్నికల పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో సీఎం, మంత్రులతో మాట్లాడి.. స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీ బీసీల రిజర్వేషన్ అడ్డుకుంటుందని ఆరోపించారు. కిషన్ రెడ్డి, సంజయ్ కనీసం కేంద్రం మీద ఒత్తిడి చేయడం లేదన్నారు. తాను టీపీసీసీ అధ్యక్షుడిగా సంతృప్తిగా ఉన్నానని మహేశ్‌కుమార్ తెలిపారు. "టీపీసీసీ అధ్యక్షుడి పదవికే నేను మొగ్గు చూపుతా.. మంత్రి పదవి విషయంలో ఏఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటా.. బీసీ ముఖ్యమంత్రి నినాదం నా కోసం చేసింది కాదు.. కేబినెట్ లోకి వెళ్ళాలి అనే ఆశ నాకు లేదు.. సీఎం రేవంత్ తో నేను సఖ్యతతోనే పని చేస్తున్న.. ఏఐసీసీ కార్యదర్శి పదవి వచ్చినందుకు కుసుమ కుమార్ కి అభినందనలు." అని ఆయన స్పష్టం చేశారు.

# గోడి మీడియాను నమ్మొద్దు.. సర్వేలపై తేజస్వి యాదవ్ ధ్వజం



**న్యూఢిల్లీ,:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మండిపడ్డారు. 'గోడి మీడియా' చేస్తున్న తప్పుడు సర్వేలు అని ధ్వజమెత్తారు. బుధవారం తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడారు. మంగళవారం సాయంత్రం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఒత్తిడితో ఈ సర్వేలు వచ్చాయన్నారు. 'ఎస్ఐఆర్' సమయంలో గోడి మీడియా బీహార్‌లోకి ప్రవేశించి చేసిన సర్వేగా పేర్కొన్నారు. నవంబర్ 14న ఫలితాలు మహాఘట్‌బంధన్‌కు అనుకూలంగా ఫలితాలు వస్తాయని.. నవంబర్ 18న ప్రమాణస్వీకారం ఉంటుందని తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. రాత్రి 7 గంటలకు పోలింగ్ ముగిస్తే.. అంతక ముందే ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయని.. ఓటింగ్ ముగియకుండానే సర్వేలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మాకు అందుతున్న సమాచారం మేరకు ఫలితాలు మహాఘట్‌బంధన్‌కు సానుకూలంగా ఉన్నాయని చెప్పారు. 1995 ఎన్నికల కంటే మెరుగ్గా ఫలితాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీహారీయులంతా అధికార కూటమిపై విసుగుపోయారని.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. కచ్చితంగా రాష్ట్రంలో మార్పు రాబోతోందని.. దీంట్లో ఎలాంటి అనుమానాలు లేవని తేజస్వి యాదవ్ స్పష్టం చేశారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. తొలి విడత నవంబర్ 6న జరగగా.. రెండో విడత నవంబర్ 11న జరిగింది. ఎన్నికల ఫలితాలు శుక్రవారం (14-11-2025) విడుదల కానున్నాయి. ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రతిపక్ష కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్ ఉండగా.. ఎన్డీఏ కూటమి మాత్రం ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే రంగంలోకి దిగింది. ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఎన్డీఏకు అనుకూలంగా ఉండడంతో ఆ పార్టీ నేతలు జోష్‌లో ఉన్నారు.

## భూటాన్‌లో 'కాలచక్ర అభిషేక'ను ప్రారంభించిన మోడీ



**న్యూఢిల్లీ,:** భూటాన్‌లో ప్రధాని మోడీ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ప్రపంచ శాంతి ప్రార్థన ఉత్సవంలో మోడీ పాల్గొన్నారు. థింపులో భూటాన్ మాజీ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్‌తో కలిసి 'కాలచక్ర అభిషేక'ను ప్రధాని మోడీ ప్రారంభించారు. చాంగ్లిమితాంగ్ స్టేడియంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ స్టేడియంలో కలియ తిరిగి అందరికీ నమస్కరించారు. అనంతరం మోడీ మాట్లాడుతూ.. భారతదేశం-భూటాన్ మధ్య శతాబ్దాలుగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక బంధం కొనసాగుతుందని పేర్కొన్నారు. భూటాన్ ప్రజాస్వామ్య వ్యవస్థలను స్థాపించడంలో.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పడంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని మోడీ కొనియాడారు. రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడటంపై దృష్టి పెడతామని చెప్పారు. అంతకముందు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై కూడా చర్చ జరిగింది. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్‌కు బయల్దేరి వెళ్లారు. బుధవారం తిరిగి భారత్‌కు రానున్నారు. అనంతరం మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఢిల్లీ బ్లాస్ట్‌పై స్పందిస్తూ.. తన మనసు కలిసి వేసిందని.. చాలా భారంతో భూటాన్ వచ్చినట్లుగా పేర్కొన్నారు.

## ఢిల్లీలో క్షీణించిన గాలి నాణ్యతలు..



న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఎక్యూఐ స్థాయిలు 400 మార్క్‌ను దాటాయి. ఈరోజు ఉదయం 9 గంటలకు ఎక్యూఐ 414గా నమోదైంది. తీవ్ర ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ అంతటా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్)-3 అమల్లోకి వచ్చింది. నిన్నటి నుంచే గ్రాప్ -3 నిబంధనలు అమల్లోకి వచ్చినప్పటికీ గాలి నాణ్యతల్లో మార్పు లేదు. కాగా, ఢిల్లీలోని వజీర్పూర్‌లో రికార్డు స్థాయిలో ఎక్యూఐ 459 నమోదైంది. గాలి నాణ్యతలు క్షీణించడంతో ప్రజలు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.

# 'మంచి' వాతావరణమేది?




తతకర్బన ఉద్గారాల తగ్గింపు కోసం పదేళ్ల క్రితం ప్యారిస్ వేదికగా కుదిరిన చరిత్రాత్మక ఒడంబడికను దాదాపు అన్ని దేశాలూ పోటీలు పడి మరీ ఉల్లంఘిస్తున్న తరుణంలో బ్రెజిల్ లోని బెలేమ్ నగరంలో కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్-30) సదస్సు సోమవారం ప్రారంభమైంది. ప్యారిస్ ఒడంబడికలో దేశాల వాగ్దానమేమిటో, నెరవేర్చింది ఏ మేర కో చూసి లక్ష్య నిర్దేశం చేయటం కోసం ఏటా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈ సదస్సు 10 రోజుల పాటు జరుగుతుంది. కానీ విషాదమేమంటే... పెద్దగా ఫలితం లేకుండానే అవి ముగిసిపోతున్నాయి. తీసుకున్న అరకొర నిర్ణయాలైనా అమలుపరిచే నాథుడు కనబడడు. అందువల్లే నిరుడు అజర్‌బైజాన్‌లోని బాకూలో కాప్-29 తరువాత పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఈసారి సదస్సుకు అనేక విధాల ప్రాముఖ్యం ఉంది. ఇంతవరకూ ఎక్కువగా యూరప్ లేదా పశ్చిమాసియా ప్రాంత దేశాల్లో ఈ సదస్సులు నిర్వహించటం రివాజు. అందుకు భిన్నంగా దక్షిణ అమెరికా ప్రాంత దేశాన్ని ఎంపిక చేసుకోవటం ఈసారి ప్రత్యేకత. అది కూడా భూగోళానికి శ్వాసకోశాలుగా పరిగణించే అమెజాన్ అడవుల ముంగిట కొలువుదీరిన నౌకాశ్రయ నగరం బెలేమ్ కావటం గమనించదగ్గది. వాతావరణ మార్పులపై చర్చించటానికి అదైతేనే ప్రతీకాత్మక వేదికవుతుందని నిర్వాహకులు అభిప్రాయపడి ఉండొచ్చు. అత్యంత దారిద్ర్యం, వనరుల దుర్వినియోగం కొట్టొచ్చినట్టు కనబడే బెలేమ్‌ను దేశదేశాల నుంచీ వచ్చే ప్రతినిధులు ప్రత్యక్షంగా వీక్షిస్తే సుస్థిరాభివృద్ధికి మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకతను అంతర్జాతీయ సమాజం గుర్తిస్తుందని కూడా వారు భావించి ఉండొచ్చు. ప్రపంచం ఇప్పుడు ప్రమాదకర వాతావరణంలోకి ప్రవేశించింది. పారిశ్రామికీకరణకు ముందున్న ఉష్ణోగ్రతలతో పోలిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ 2 డిగ్రీల సెల్సియస్ లోపే పెరుగుదల ఉండేలా... వీలైతే అది 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితమయ్యేలా ప్రయత్నించాలన్నది ప్యారిస్ ఒడంబడిక కృతనిశ్చయం. కానీ 2024కే ఆ 1.5 డిగ్రీల పరిమితి దాటిపోయామని గణాంకాలు చెబుతున్నాయి. పది రోజులపాటు కొనసాగే ఈ సదస్సులో ఏదో అనుకోని అద్భుతం జరిగితే తప్ప ముంచుకురానున్న విపత్తును ఆపటం దుర్లభం. కానీ పరిస్థితి ఆశాజనకంగా లేదు. మాట తప్పడం, సాకులు చెప్పడం అన్ని దేశాలకూ అలవాటైంది. గత ఏలుబడిలో ప్యారిస్ ఒడంబడిక నుంచి బయటికొచ్చినట్టే ఇప్పుడు కూడా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తప్పుకున్నారు. ఇది ఒకరకంగా మేలేనని వివిధ దేశాలు భావిస్తున్నాయి గానీ, ట్రంప్ తన 'బెదిరింపు దౌత్యం'తో ముమ్మందు అందరినీ తన దారికితెచ్చే ప్రయత్నం చేస్తారు. గత నెలలో జరిగిన పరిణామమే ఇందుకు తార్కాణం. రవాణా నౌకల కాలుష్యాన్ని సంపూర్ణంగా అరికట్టేందుకు 100 దేశాల మధ్య అవగాహన కుదిరి, ఒడంబడికపై సంతకాలు కాబోతుండగా ట్రంప్ టీమ్ సైంధవ పాత్ర పోషించింది. సంతకాలు చేసే దేశాల నావికుల్ని అమెరికా తీరంలో అడుగు పెట్టనీయబోమని విదేశాంగ మంత్రి మార్కో రూబియో వివిధ దేశాలకు స్వయంగా ఫోన్లు చేసి బెదిరించారని 'న్యూయార్క్ టైమ్స్' కథనం. ఇక సుంకాలు, ఆర్థిక ఆంక్షలు, వీసా బెదిరింపులు షరా మామూలే. దాంతో అది కాస్తా నిలిచిపోయింది. ఇప్పుడు కాప్-30కి ఆ బెడద తప్పదు. ట్రంప్ వచ్చాక అమెరికాలో హరిత ఇంధన ప్రాజెక్టులు అటకెక్కాయి. వాతావరణ మార్పు పెద్ద బోగస్ అంటూ శిలాజ ఇంధన ఆధారిత ప్రాజెక్టులకు అనుమతులిస్తున్నారు. వాతావరణ మార్పులపై గతంలో పెద్ద మాటలు మాట్లాడిన బిల్ గేట్స్ ప్లేటు ఫిరాయించారు. 'మరీ అంత ప్రమాదమేమీ లేద'ంటూ నసుగుతున్నారు. యూరొప్ యూనియన్ డిటో. అక్కడ అందరిదీ తలో దోవ అవుతోంది. కర్బన ఉద్గారాల తగ్గింపులో మన దేశం రికార్డు కూడా ఏమంత మెరుగ్గా లేదు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా తీరాల సమీపంలోని వేడి నీటి పగడపు దిబ్బలు కనుమరుగు కావటం ప్రమాద సంకేతమని ఇటీవలే బ్రిటన్‌లోని ఎక్సెటర్ విశ్వవిద్యాలయం చెప్పిన నేపథ్యంలో కాప్-30 చిత్తశుద్ధితో, దృఢంగా వ్యవహరించి నిర్ణయాలు తీసుకుంటేనే భూగోళం పది కాలాలు పచ్చగా ఉండగలదు. లేనట్టయితే ఇక సరిదిద్దుకోవటం సాధ్యపడని ప్రమాదకర స్థితికి చేరుకోవటం ఖాయం.

# మళ్లీ ఉగ్రవాద పంజా!



సరిగ్గా పదమూడేళ్ల తర్వాత దేశ రాజధాని నగరంపై ఉగ్రవాదం పంజా విసిరిన ఆనవాళ్లు కనబడుతున్నాయి. చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన సోమవారం నాటి ఘటనపై అధికారిక ప్రకటన వెలువడాల్సే ఉన్నా, దాని తీరుతెన్నులు గమనిస్తే అది ఆత్మాహుతి దాడే కావొచ్చనిపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ సైతం దీని వెనక కుట్ర ఉండొచ్చని చెప్పడం గమనించదగ్గది. గత పక్షం రోజులుగా జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లలో పోలీసులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది ఉగ్రవాదుల్ని అరెస్టు చేసి, 2,913 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకోవటం... ఆ సంగతిని ప్రకటించిన కొన్ని గంటలకే ఢిల్లీ పేలుడు ఘటన సంభవించటం గమనిస్తే వీటిమధ్య పరస్పర సంబంధం ఉండొచ్చన్న అనుమానాలు బలపడుతున్నాయి. అరెస్టయిన ఉగ్రవాదుల్లో తమ సహచర వైద్యులు ముగ్గురున్న సంగతి తెలిశాక పోలీసుల చక్రబంధం నుంచి తప్పించుకుని పరారవుతూ కావాలని ఆత్మాహుతి దాడికి దిగారా, లేక మరో లక్ష్యాన్ని చేరుకోవటం కోసం వెళ్తుండగా అనుకోకుండా పేలుడు సంభవించిందా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 13కి చేరటం, గాయపడినవారిలో పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉండటం పేలుడు తీవ్రతను చాటుతోంది. తమ చర్యల ద్వారా సమాజంలో భయోత్పాతాన్ని సృష్టించటం, అందుకోసం జన సమ్మర్దం గల ప్రాంతాలను ఎంచుకోవటం ఉగ్రవాదుల అలవాటు. తమ మతిమాలిన చర్య వల్ల ఏ వర్గాలవారు బలవుతారు, ఎన్ని కుటుంబాలను విషాదంలో ముంచెత్తుతామన్న విచక్షణ ఉగ్రవాదుల కుండదు. వీరి ఉన్మాదానికి తోపుడు బళ్లు నడిపేవారు, ఆటో డ్రైవర్లు, పగలంతా రెక్కలు ముక్కలు చేసుకుని సొంతగూటికి చేరటం కోసం వెళ్తున్న సామాన్య పౌరులు, దగ్గర్లోని దుకాణదారులు బలయిపోయారు. పేలుడు తర్వాత ఎటుచూసినా చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలూ, తెగిపడిన కాళ్లూ చేతులూ కనబడ్డాయి. కొన్ని సెకన్ల క్రితం జీవంతో తొణికిసలాడిన మనుషులు ఛిద్రమైన శరీరాలతో ఆర్తనాదాలు చేస్తూ శోకించటం... కొందరు భయంతో పరుగులు పెట్టడం, అయినవారి జాడ కోసం మరికొందరు వెదుకులాడటం తలుచుకుంటేనే గగుర్పాటు కలిగించే భీతావహ దృశ్యం. ఏదైనా ఘటన జరిగినప్పుడు అది తమ పనేనని చెప్పుకోవటం అలవాటున్న ఉగ్రవాదులు 24 గంటలు గడిచినా కిమ్మనకపోవటం అయోమయాన్ని సృష్టించటానికే కావొచ్చనిపిస్తోంది. సాధారణంగా పేలుడు జరిగిన మూడు నాలుగు గంటల్లో ఘటన స్థలిలో లభ్యమయ్యేవాటి ఆధారంగా కారకుల విషయంలో దర్యాప్తు అధికారులు ప్రాథమిక నిర్ధారణకొస్తారు. కానీ ప్రస్తుత ఘటనలో కొంత సమయం తీసుకోకతప్పదని ఎన్ఐఏ భావించి ఉండొచ్చు. వాస్తవానికి మొదట్లో వాహనంలోని సీఎన్‌జీ ట్యాంక్ పేలివుండొచ్చనుకున్నా, ఆ వాహనం యజమాని పుల్వామా వాసిగా అర్ధరాత్రికి ధ్రువపడటం, క్రయవిక్రయాల సమయంలో తప్పుడు పత్రాలు దాఖలు చేశాడని తేలడం ఉగ్రవాద ప్రమేయాన్ని సూచిస్తోంది. కేంద్రం తీసుకున్న అనేక చర్యల పర్యవసానంగా ఉగ్రదాడులు దేశంలో గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా ఢిల్లీలో 2012లో ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం దగ్గర జరిగిన పేలుడు ఘటన తర్వాత మరేదీ చోటుచేసుకోలేదు. 2008 నాటి ముంబై పేలుళ్ల ఘటన తర్వాత ఎన్ఐఏను ఏర్పర్చటం, నిఘా వ్యవస్థను పటిష్ఠపరచటం, అందుకోసం ప్రత్యేకంగా జాతీయ నిఘా గ్రిడ్(నేట్‌గ్రిడ్) రూపకల్పన, అక్రమ ద్రవ్య చలామణీ నిరోధక చట్టాన్నీ, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టాన్నీ మరింత కఠినతరం చేస్తూ సవరణలు తీసుకురావటం ఉగ్రవాదం నియంత్రణకు గణనీయంగా తోడ్పడ్డాయి. అయితే ఎక్కడో ఒకచోట ఏర్పడే చిన్నపాటి ఉదాసీనత అయినా భారీ మూల్యం చెల్లించక తప్పదని తాజా ఉదంతం రుజువు చేస్తోంది. అరెస్టయిన ఉగ్రవాదుల్ని ప్రశ్నించాక పాకిస్తాన్ ప్రమేయం కనబడటాన్ని బట్టి 'ఆపరేషన్ సిందూర్' తర్వాత కూడా అది తన వెనకటి గుణాన్ని విడనాడలేదని అర్థమవుతోంది. అన్ని స్థాయుల్లోనూ మరింత అప్రమత్తత అవసరమని ఢిల్లీ పేలుడు ఘటనైనా, ఉగ్రవాదుల అరెస్టులైనా వెల్లడిస్తున్నాయి.

# నినాదాలు.. విధానాలు..




రాజకీయమంటే రాద్ధాంతం కాదు.. సిద్ధాంతమన్నారు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్. కానీ ఇప్పుడు దేశంలో ఎటుచూసినా, ఏ ఎన్నికను పరిశీలించినా సిద్ధాంతాలు పక్కకు.. రాద్ధాంతాలు ముందుకు అన్నట్టుగా ఉంది. ప్రజలు కేంద్ర బిందువుగా సాగాల్సిన రాజకీయాలు, ఎన్నికలు అందుకు భిన్నంగా వ్యక్తుల చుట్టూ తిరగటం శోచనీయం. నేతల ప్రసంగాల్లో ప్రజాస్వామ్యం, ప్రజాసంక్షేమం అనేది మచ్చుకైనా కానరావటం లేదు. విధానాల ప్రాతిపదికన జరగాల్సిన క్యాంపెయిన్లు, చర్చలు..నినాదాల హోరులో కొట్టుకుపోతున్నాయి. అందుకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కూడా మినహాయింపేమీ కాదు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో సంభవించిన ఈ ఉప ఎన్నిక ప్రచార సరళి అనేకానేక ప్రశ్నలను లేవనెత్తుతున్నది. దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార, ప్రధాన ప్రతిపక్షాలు అదే స్థాయిలో ప్రచారాన్ని 'కొత్త పుంతలు' తొక్కించటం 'ఎలాగైనా' గెలిచి తీరాలన్న ఆ పార్టీల తహతహకు నిదర్శనం. 'మీరు మాపార్టీకి ఓటేయకపోతే, మాపార్టీ ఓడిపోతే.. మీకిస్తున్న సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయి' అంటూ ప్రభుత్వాధినేత ఓటర్లను భయపెట్ట జూడటం పలు విమర్శలకు తావిచ్చింది. ప్రతిగా 'అభివృద్ధిపై చర్చకు ఎక్కడికైనా వస్తా.. అసెంబ్లీ అయినా ఓకే, గాంధీభవన్ అయినా ఓకే' అంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు సినిమా డైలాగులు కొట్టటం కూడా పరిణితి చెందిన రాజకీయం అనిపించుకోదు. ప్రచారంలో నేతలందరూ తమ ప్రభుత్వ హయాంలోని జీడీపీ, జీఎస్‌డీపీ గురించి బాకా ఊదుకుంటు న్నారు. కానీ వారు గుర్తించాల్సింది, చర్చించాల్సింది వృద్ధి రేటు, ఆర్థికవృద్ధి గురించి కాదు.. ప్రజల ఆర్థికాభివృద్ధి ఎలా ఉంది? గతంతో పోలిస్తే వారి జీవన ప్రమాణాలు ఏమైనా మెరుగుపడ్డాయా? అందుకోసం తాము ఎలాంటి చర్యలు చేపట్టామనేది. కానీ లీడర్ల ప్రచారంలో ఈ అంశం మచ్చుకైనా కానరాదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని సినీ కార్మికులు, వారి బతుకుల గురించి ఇప్పటి వరకూ పట్టించుకోని పాలకులు.. ఇప్పుడు 'నేతి బీరకాయ' మాటలు చెబుతుం డటం విచిత్రం. హైదరాబాద్‌లో 'వరల్డ్ క్లాస్ ఫిల్మ్ సిటీ'ని ఏర్పాటు చేస్తామని చెబుతున్నారేగానీ.. వేలాది మంది సినీ కార్మికుల జీవితాల మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పకపోవటం ప్రధాన పార్టీల లోప భూయిష్ట విధానాలకు ప్రత్యక్ష ఉదాహరణ. ఇవన్నీ ఒక ఎత్తయితే దొరికిన ప్రతీ వేదికనూ ఉపయోగించుకుని ప్రస్తుతం దేశంలోని విపత్కర పరిస్థితులను, పెచ్చరిల్లుతున్న మతోన్మాదాన్ని, రాజ్యాంగ విలువల హననాన్ని ఆ రెండు పార్టీలూ ఖండించకపోవటం అత్యంత బాధ్యత రాహిత్యం. వీటిని మరిచి వ్యక్తిగత దూషణ భాషణలు, భావోద్వేగాలను రెచ్చగొట్టే అంశాలకే నేతలు పరిమితం కావటం అవకాశవాదం కాకపోతే మరేమిటి? ఇలాంటి అవకాశవాద రాజకీయాలకు ఎలాంటి తావు లేకుండా కేరళ రాష్ట్రం, అక్కడి వామపక్ష ప్రభుత్వం ఇటీవల ప్రపంచం మొత్తం తనవైపు చూసేలా ఒక కొత్త ప్రకటన చేసింది. అదే అత్యంత పేదరికం నుంచి కేరళ రాష్ట్ర విముక్తి. దీన్ని సాధించేందుకు పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అనుసరించిన పద్ధతులు యావత్ దేశానికి ఆదర్శం. అలాంటి విధానాల స్ఫూర్తితో మన పాలకులు సైతం ముందుకు సాగాలి. ఎన్నికలు, ఉప ఎన్నికలతో నిమిత్తం లేకుండా ప్రజానుకూల విధానాలకు పెద్ద పీట వేయాలి. 'నేతా నహీ.. నీతి బదల్నా చాహియే' అన్నారు కమ్యూనిస్టు అగ్రనేత సీతారాం ఏచూరి. అంటే నేతలు మారినంత మాత్రాన సరిపోదు.. వారి విధానాలు మారాలని అర్థం. ఒక ఆటలో ఆటగాళ్లను మార్చినంత మాత్రాన ఉపయోగం లేదు.. ఆట ఆడే విధానంలో కూడా మార్పు రావాలి. దేశంలో సరళీకృత, నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత వామపక్షాలు తప్ప మిగతా పార్టీలన్నీ అనుసరిస్తున్నది, అమలు పరస్తున్నది ఆ విధానాలనే. కేంద్రంలోని బీజేపీ మరింత దూకుడుగా వాటిని రాకెట్ వేగంతో అమలు చేస్తోంది. పెట్టుబడిదారుల లాభాపేక్షకు మతోన్మాదాన్ని జోడించి, గొలుసుకట్టుగా జోడించి, దేశాన్ని, వనరులను కొల్లగొడుతోంది. అందువల్ల పార్టీలు, నేతల నినాదాలను కాకుండా విధానాలను అర్థం చేసుకోవాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\